# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 79 | బుధవారం 19-03-2025 | పేజీలు : 12 | వెల-6






# పీఠం వెనుక మోసం

- శారదా పీఠంలో భారీ ఆక్రమణలు
- జగన్ హయాంలో 270 కోట్ల విలువైన భూముల కేటాయింపు
- అక్కడ వాణిజ్య అవసరాలకూ అనుమతి
- అయినా, తీరని పీఠం భూదాహం
- చుట్టూ ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమణ
- రోడ్డు భూమినీ వదలకుండా నిర్మాణాలు
- అప్పట్లోనే సర్వేకు రెవెన్యూ ప్రయత్నాలు
- అడ్డుకున్న నాటి సీఎంవో, పెద్దలు
- కూటమి ప్రభుత్వంలోనూ 'పీఠం' దౌర్జన్యం
- అధికారులు లోపలికి వెళ్లకుండా అడ్డగింత
- సాంకేతికత ఆధారంగా రెవెన్యూ శాఖ సర్వే
- బయటపడ్డ రూ.కోట్ల ఆక్రమణలు.. సర్కారుకు నివేదిక

వివరాలు 2లో

కులవృత్తిదారులకు పరికరాలు

90శాతం సబ్సిడీతో యూనిట్లు అందజేయనున్న ప్రభుత్వం



# తెరపైకి మళ్లీ ఆదరణ

కూటమి ప్రభుత్వం ఆదరణ పథ కాన్ని మళ్లీ తెరపైకి తెచ్చింది. కుల వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి అవసర మైన వస్తువులను 90శాతం సబ్సిడీపై అందజేయనుంది. రాష్ట్రంలో టీడీపీ ప్రభు త్వం అధికారంలో ఉన్న 1997–99 సంవత్సరంలో ఆదరణ–1, 2018–19లో ఆదరణ–2 ను అమలు చేసింది. 335 రకాల వృత్తిదారులకు వారికి అవసరమైన పరికరాలు అందజేసింది. గత వైసీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని పూర్తిగా అటకెక్కించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్లకు సంబంధించిన అన్ని పథకాలను నిలిపేసింది. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ బీసీలకు మంచిరోజులు వచ్చాయి. ఆదరణ–3 పేరుతో కులవృత్తులతో జీవిస్తున్న వేలాది మంది బీసీలకు అవసరమైన వస్తువులను కొద్దిరోజుల్లోనే అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.

# గేట్స్‌తో బాబు భేటీ నేడు

- ఇరువురి సమక్షంలో పలు ఒప్పందాలు
- ఉదయం పార్లమెంటులో ప్రధానితో సీఎం సమావేశం?
- కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో కూడా
- బనకచర్ల డీపీఆర్ అందించే అవకాశం
- ఉదయం మోదీతో బాబు భేటీ?




సీఎం చంద్రబాబు బుధవారం ఢిల్లీలో గేట్స్ ఫౌండేషన్‌తో కీలక ఒప్పందాలు కుదుర్చుకోనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు ఒబెరాయ్ హోటల్‌లో గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌ను ఆయన కలుస్తారు. వారిద్దరి సమక్షంలో ఆరోగ్య సంరక్షణ, విద్య, పరిపాలన, వ్యవసాయం,

# విజయసాయి రెడ్డికి మళ్లీ సీఐడీ పిలుపు!

వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సీఐడీ మరోసారి నోటీసులు ఇవ్వనుంది. కాకినాడ పోర్టు వ్యవహారంలో విచారణకు రావాలని త్వరలో నోటీసులు

వివరాలు 2లో



## ఢిల్లీ లో సీఎం చంద్రబాబు తో సమావేశమైన టీడీపీ ఎంపీలు, పాల్గొన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



ఢిల్లీ ప్రతినిధి :–మార్చి 18 పల్లె వెలుగు

ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో సమావేశం అయ్యేందుకు మంగళవారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్లమెంట్ ఆవరణలోని టీడీపీ పార్లమెంట్ కార్యాలయంలో టీడీపీ ఎంపీ లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ లో రాష్ట్ర సమస్యలు లేవనెత్తి రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు రాబట్టేలా ఎంపీలు సమన్వయంతో పనిచేయాలని సీఎం ఎంపీలను ఆదేశించారు. ఎంపీలకు కేటాయించిన కేంద్ర ప్రభుత్వ శాఖలపై నిరంతర పర్యవేక్షణ, ఎక్కువ నిధులు త్వరగా రాష్ట్రానికి విడుదల అయ్యేలా పనిచేయాలని ఎంపీ లను ఆదేశిస్తూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి సలహాలు, సూచనలు అందజేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.




# బెట్టింగ్ యాప్‌లపై ఫైటింగ్!

- సోషల్ మీడియాలో భారీ స్పందన
- ఇన్‌ఫ్లుయెన్సర్లూ జాగ్రత్త
- కాసులకు కక్కుర్తిపడి మోసపూరిత యాప్‌లకు ప్రచారం చేస్తే కటకటాలే
- ఒకే రోజు 11 మందిపై కేసులు.. నోటీసులు
- మంచు లక్ష్మిపైనా కేసుకు రంగం సిద్ధం?

బెట్టింగ్ యాప్‌లకు వ్యతిరేకంగా సీనియర్ ఐపీఎస్, టీజీఎసఆర్టీసీ ఎండీ సజ్జనార్ ప్రారంభించిన ఉద్యమం ఉధృతరూపం దాల్చింది. మోసపూరిత యాప్‌ల తరఫున ప్రచారం చేస్తున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లపై కేసులు నమోదవుతున్నాయి. "భారత ఆర్థిక వ్యవస్థను, యువత భవిష్యత్తును ధ్వంసం చేస్తున్న బెట్టింగ్ యాప్‌లకు దూరంగా ఉండండి. కాసులకు కక్కుర్తిపడి బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న ఇన్‌ఫ్లూయెన్సర్లపై పోలీసులకు ఫిర్యాదు చేయండి" అని సజ్జనార్ ఇచ్చిన పిలుపునకు ఫలితం వస్తోంది. 'సే నో టూ బెట్టింగ్ యాప్స్' హ్యాష్ ట్యాగ్‌తో బెట్టింగ్ నివారణ ఉద్యమాన్ని కొనసాగిద్దామంటూ పిలుపునిచ్చారు.

వివరాలు 2లో



# 600 ఎకరాలు.. 400 కోట్లు

- పీలేరులో వైసీపీ భూఅక్రమాల చిట్టా..
- సీఎంవో ఆదేశాలతో 'ప్రత్యేక' విచారణ
- కలెక్టర్‌కు ప్రాథమిక నివేదిక.. నెలాఖరులో సీఎంకు పూర్తిస్థాయి రిపోర్టు!
- ఆక్రమణదారులు, అధికారుల గుండెల్లో గుబులు.. 2021లోనే ఈ కబ్జాలు, దోపిడీపై విచారణ..
- ఎక్కడెక్కడ జరిగాయో నాటి సబ్‌కలెక్టర్ నివేదిక
- పట్టా, ప్రభుత్వ, చుక్కల భూముల్లో అనధికార లేఔట్లు
- ప్లాట్లు వేసి అమ్మి వైసీపీ నేతల దోపిడీ.. అయినా చర్యలు అంతంత మాత్రమే
- ప్రభుత్వం మారాక పెద్దఎత్తున ఫిర్యాదులు..
- స్వయంగా రంగంలోకి సీఎంవో

వివరాలు 2లో

## ఢిల్లీ చేరుకున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్...

- ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ఏపీ ప్రభుత్వ పెద్దలు
- అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభానికి
- మోదీని ఆహ్వానించనున్న చంద్రబాబు
- గేట్స్ ఫౌండేషన్ తో ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం





## అప్పుడు జగన్ చేసిన తప్పే ఇప్పుడు చంద్రబాబు చేస్తున్నారు: షర్మిల

- ఇటీవల వైఎస్సార్ జిల్లా పేరును తిరిగి వైఎస్సార్ కడప జిల్లాగా మార్పు
- తాడిగడప మున్సిపాలిటీకి వైఎస్సార్ పేరు తొలగింపు
- తీవ్రస్థాయిలో స్పందించిన షర్మిల



# పీఠం వెన్నెక మోసం

విశాఖ శారదా పీఠం అక్రమాలు తవ్వేకొద్దీ బయట పడుతున్నాయి. జగన్ హయాంలో ఈ పీఠానికి భీమిలిలో 270 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కట్టబెట్టారు. ఆ భూములను వాణిజ్య అవసరాలకు కూడా వాడుకుంటామంటే... సరే అని జగన్ అనుమతులు ఇచ్చారు. అయితే... ఇటు భీమిలిలో, అటు పెందుర్తి మండలం చినముషిడివాడలో పీఠానికి ఎన్ని భూములు ఉన్నాయి? ఆ చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూమి ఎంత? ప్రభుత్వం నుంచి తీసుకున్న భూమిలో భారీ నిర్మాణాలు ఎందుకు చేయాలనుకుంటోందన్న అనుమానాలపై 2024లో ఎన్నికలకు ముందే అధికారులు విచారణ చేశారు. అప్పట్లో పెందుర్తిలో ఉన్న పీఠం ప్రధాన భూములను సర్వేచేయాలని రెవెన్యూ అధికారులు ప్రయత్నించగా వైసీపీ పెద్దలు అడ్డుకున్నారు. నేరుగా నాటి సీఎం కార్యాలయం నుంచి రెవెన్యూ అధికారులకు ఫోన్‌లు వెళ్లాయి. తమాషాలు చేస్తున్నారా... పీఠం భూముల గురించి మీకెందుకు...అంటూ హెచ్చరించారు. దీంతో అధికారులు మౌనంగా ఉండిపోయారు.

**ప్రభుత్వం మారాక...**

2024 జూన్‌లో కూటమి ప్రభుత్వం వచ్చాక రెవెన్యూ అధికారులు మరోసారి పాత ఫైళ్లను తిరగేశారు. భీమిలిలో ఇచ్చిన విలువైన భూములను వాణిజ్య అవసరాలకు వాడుకోవద్దని రెవెన్యూశాఖ అభ్యంతరం పెట్టింది. తర్వాత ఆ భూ కేటాయింపులనే రద్దుచేసింది. అనంతరం పెందుర్తి మండలం చినముసిడివాడలో శారదాపీఠం చుట్టు ఉన్న ప్రభుత్వ భూములపై సర్వే నిర్వహించారు. సర్వే నంబర్ 87/1, 90, 91/1, 91/3, 91/9లోని భూముల్లో శారదా పీఠం ఉంది. ఇదే సర్వేనంబర్ల పరిధిలో ప్రభుత్వ భూములున్నాయి. ప్రభుత్వ భూముల లెక్క తేల్చడానికి గత ఏడాది నవంబరులో రెవెన్యూ అధికారులు ప్రయత్నించగా పీఠం పెద్దలు అడ్డుకున్నారు. రెవెన్యూ ఉన్నతాధికారులను పీఠానికి సంబంధించిన మనుషులు నిరోధించారు. దీంతో రెవెన్యూ అధికారులు ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి సర్వే నిర్వహించారు. గూగుల్ చిత్రాలు, ఎఫ్ఎంబీ (ఫీల్డ్ మెజర్‌మెంట్ బుక్స్)ను ఉపయోగించి ఆక్రమణల గుట్టు తేల్చారు. ఆ తర్వాత తమ వద్ద ఉన్న ఫెయిర్ అడంగల్‌లోని రికార్డులను పరిశీలించి ప్రభుత్వ భూములకు మార్కింగ్ చేయగా, భారీగా ప్రభుత్వ భూమిని అక్రమించుకున్నట్లుగా తేలింది. క్షేత్రస్థాయిలో సర్వే చేస్తే... ఆక్రమణల గుట్టు మరింత రట్టు అయ్యే అవకాశముంది. ప్రాథమిక పరిశీలన ప్రకారం.. సర్వే నంబర్ 87/1లో ఇనాం భూమి ఉంది. విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ ఆమోదించిన లేవుట్ ప్లాన్‌లో 30 అడుగుల రోడ్డు (ఎల్‌పీ నం. 11/86) ఉంది. ఈ సర్వే నంబర్‌లో 35 సెంట్ల భూమిని పీఠం ఆక్రమించుకున్నట్లుగా తేల్చారు. ఇందులో పీఠం కార్యాలయం, అతిథిగృహం, స్వామీజీ పీఠం ఏర్పాటుచేశారు. బీటీరోడ్డు, ప్రధాన గేటును ఏర్పాటు చేశారు. సర్వే నంబర్ 90లో 22 సెంట్ల భూమిని పీఠం తన అధీనంలోకి తీసుకుంది. రెవెన్యూ రికార్డుల ప్రకారం ఈ భూమి రహదారి. దీన్ని పీఠం ఆక్రమించుకొని ఆలయం నిర్మించింది. పెద్ద బీటీ రోడ్డు వేసింది. పీఠం నిర్మించిన కమ్యూనిటీ హాల్ సగం ఈ భూమిలోనే ఉన్నదని గుర్తించారు సర్వే నంబర్ 91/2లో సర్కారు పుంజగా (ప్రభుత్వ భూమి) రికార్డులో గల 2.96 ఎకరాల భూమి ఉంది. 91/3 సర్వే నంబర్‌లో 1.30 ఎకరాల భూమి ఉంది. 1.38 ఎకరాల భూమిని పీఠం హస్తగతం చేసుకున్నట్లు గుర్తించారు. ఈ భూమిలో వేదపాఠశాల, విద్యార్థులు, ఉపాధ్యాయుల వసతిగృహాలు నిర్మించినట్లు నిర్ధారించారు. సర్వే నంబర్ 91/9లో 4.15 ఎకరాల భూమి ఉంది. ఇందులో మూడు ఆలయాలు నిర్మించారు. పీఠం నిర్మించిన కమ్యూనిటీ హాల్ సగం ఇందులోనే ఉంది. కొంత భూమిని ఓపెన్ స్థలంగా వాడుకుంటున్నారు. 1.50 ఎకరాల భూమిని పీఠం కబ్జా చేసినట్లు గుర్తించారు. మరో గెడ్డ కూడా పీఠంలో కలిసిందని అధికారులు చెబుతున్నారు. ఈ రెండింటిని కలిపితే రెండున్నర ఎకరాల భూమి ఆక్రమణకు గురైనట్లుగా భావించాల్సి ఉంటుందని రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి.

**పీఠంలోకి అడుగుపెట్టగలరా?** జగన్ ప్రభుత్వంలో పీఠం పరిసరాల్లోకి వెళ్లేందుకు రెవెన్యూ అధికారులు ప్రయత్నించగా నాటి ప్రభుత్వ పెద్దలు అడ్డుకున్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఉంది. గత నవంబరులో భూముల సర్వేకు అధికారులు వెళ్లగా పీఠం ప్రతినిధులు అడ్డుకున్నారు. దీంతో గూగుల్ మ్యాప్స్, ఇతర శాటిలైట్ ఇమేజెస్, రెవెన్యూ రికార్డుల ఆధారంగా సాంకేతిక టెక్నాలజీ ఉపయోగించి పీఠం ఆక్రమణలపై ప్రా?థమిక నిర్ధారణకు వచ్చారు. అయితే, పీఠం లోపలకు వెళ్లి సర్వే చేయగలిగితే మరిన్ని అక్రమాలు బయటపడే అవకాశం ఉంది. ఆక్రమించిన భూముల పరిమాణం కూడా పెరిగే వీలుంది. కానీ, ఇది అయ్యేపనేనా? ప్రభుత్వం తన అధికారాన్ని ఉపయోగించి పీఠంలోకి వెళ్లి సర్వే చేయడానికి సిద్ధమవుతుందా అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి

# బెట్టింగ్ యాప్‌లపై ఫైటింగ్!

"ఎంతో మంది అమాయకుల ప్రాణాలు తీస్తున్న బెట్టింగ్ మహమ్మారిని అరికట్టడానికి ఎవరి అనుమతీ అక్కర్లేదు.

సమాజంలో మార్పు తీసుకురావాలనుకుంటే ఇలానే ముందుకు సాగండి. మనమంతా కలిసి సోషల్ మీడియాలో బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి వ్యతిరేకంగా పోరాడదాం. అనేక మంది ప్రాణాలను కాపాడదాం. ఈ సందేశాన్ని విస్తృతంగా చేరవేయండి" అనేసజ్జనార్ మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో బాగా ప్రచారంలోకి వచ్చాయి. ఫలితంగా మోసపూరిత యాప్‌లకు ప్రచారం చేస్తున్న 11 మంది ఇన్‌ఫ్లూయెన్సర్లపై ఒకేరోజు పోలీసులు కేసులు నమోదు చేశారు. సజ్జనార్ తాజా ఉద్యమంతో ఇన్‌ఫ్లూయెన్సర్లు దిగొచ్చారు. ఇకపై బెట్టింగ్ యాప్‌ల ప్రచారం చేయబోమని ప్రకటిస్తున్నారు.

**ప్రమోషన్లతో సంపాదన ఇలా..**

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్‌ల ప్రమోటర్లపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నా రు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్‌తో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు వస్తున్నాయి. దీంతో కొం దరు డబ్బు సంపాదనకు దీన్ని సులువైన మార్గంగా ఎంచుకుంటున్నారు. అదేసమయంలో వారి ప్రచా రం చూసి.. బెట్టింగ్ యాప్‌ల్లో డబ్బులు పెట్టి సర్వం కోల్పోతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంటోంది. తర్వాత రుణ భారం ఎక్కువ కావడంతో తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న ఘటనలు ఉన్నాయి. ఈ యాప్‌ల్లో ఓ వ్యక్తి చేసిన డిపాజిట్‌పై పర్సంటేజీలు, కమీషన్లను ప్రమోటర్లకు ఇస్తున్నారు. ఈ ప్రచారం ద్వారా కొందరు రోజుకు రూ.లక్షల్లో సంపాదిస్తున్నారు. బెట్టింగ్ యాప్‌ల ప్రచారం ద్వారా ఎంత ఎక్కువ మందితో డిపాజిట్ చేయిస్తే అంత ఎక్కువ కమీషన్ వస్తుంది. దీంతో ఎక్కువమంది ఈ యాప్‌లకు ప్రచారం చేస్తున్నారు. ఇన్‌ఫ్లూయెన్సర్లు చాలామంది టెలిగ్రామ్‌లో గ్రూపులు సృష్టిస్తున్నారు. తర్వాత ఆ గ్రూపులో బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నారు. మొదట యాప్‌లో జాయిన్ అయితే బోనస్ వస్తుందంటూ బెట్టింగ్ యాప్‌లో రిజిస్ట్రేషన్ అయ్యేలా ఆకర్షిస్తుంటారు.

**నటి మంచు లక్ష్మి ప్రమోషన్** కొందరు సినీ నటులు కూడా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నారు. తాజాగా నటి మంచు లక్ష్మి యోలో24/7 యాప్‌ను ప్రమోట్ చేసినట్లు వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఆమెపై కేసు నమోదు చేసేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు.

# 600 ఎకరాలు.. 400 కోట్లు

పీలేరు నియోజకవర్గంలో భూఆక్రమణల భాగోతం మళ్లీ తెరపైకి వచ్చింది. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక పీలేరు మండలంలోని పీలేరు, దొడ్డిపల్లె, ఎర్రగుంటపల్లె, ముదుపులవేముల, గూ డరేవుపల్లె, బోడుమల్లువారిపల్లె గ్రామ పంచాయతీల్లో పెద్దఎత్తున ప్రభుత్వ, డీకే టీ భూములు ఆక్రమణకు గురయ్యాయి. రియల్టర్ల అవతారమెత్తిన అనేక మంది వైసీపీ నాయకులు సుమారు 600 ఎకరాలను ఆక్రమించి.. వాటిలో ప్లాట్లు వేసి.. అమ్ముకుని రూ.400 కోట్లు దోచుకున్నా రు. ఈ విషయాన్ని 'ఆంధ్రజ్యోతి' 2021లోనే వెలుగులోకి తెచ్చింది. అప్పట్లో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి హోదాలో నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి కూడా ఈ అక్రమాలపై పూర్తి సాంకేతిక ఆధారాలతో జిల్లా ఉన్నతాధికారులకు, హైకోర్టు, లోకాయుక్తలకు ఫిర్యా దు చేశారు. లోకాయుక్త విచారణకు ఆదేశించింది. అప్పటి ఉమ్మడి చిత్తూరు జిల్లా కలెక్టర్ హరినారాయణ ఆదేశాల మేరకు నాటి మదనపల్లె సబ్‌కలెక్టర్ జాహ్నవి నేతృత్వంలో సుమారు 80 మంది అధికారులు 10 బృందాలుగా విడిపోయి దాదాపు నెల రో జులపాటు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక అందించారు.

సదరు గ్రామ పంచాయతీల పరిధిలో సుమా రు రూ.400 కోట్లు విలువజేసే 600 ఎకరాల భూమి లో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు పేర్కొన్నారు. పీలేరులో 100.74 ఎకరాలు, గూడరేవుపల్లెలో 165.60, దొడ్డిపల్లెలో 203.92, బోడుమల్లువారిపల్లెలో 102.99, ఎర్రగుంటపల్లెలో 1.21, ముదుపులవేముల పంచాయతీలో 26.91 ఎకరాలు.. మొత్తం 601.37 ఎకరాల్లో అవకతవకలు జరిగినట్లు సబ్‌కలెక్టర్ నివేదికలో పేర్కొన్నారు. వాటిలో 209.79 ఎకరాల పట్టా భూముల్లో అనధికార లేఔట్లు, 158.19 ఎకరాల చుక్కల భూముల్లో, 129.40 ఎకరాల ప్రభుత్వ భూ మిలో అనధికార లేఔట్లు వేసి అక్రమాలకు పాల్పడ్డారని.. 103.99 ఎకరాల డీకేటీ భూములు అక్రమం గా చేతులు మారాయని స్పష్టం చేశారు. 2021 నవంబరులో ఇచ్చిన ఈ నివేదికలో.. ఎకరా రూ.40 లక్షల నుంచి రూ.కోటి దాకా పలుకుతోందని, సగటున ఎకరా రూ.70 లక్షలు వేసుకున్నా అన్యాక్రాంతమైన 129.40 ఎకరాల ప్రభుత్వ భూమి విలువ రూ.90.58 కోట్లు ఉంటుందని తెలిపారు.

**నామమాత్రపు చర్యలతో సరి..** సబ్‌కలెక్టర్ నివేదిక ఆధారంగా 2022లో రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమిషనర్ పీలేరు మండలంలో పనిచేసిన 12 మంది రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకున్నారు. వారందరినీ సస్పెండ్ చేయడమే కాకుండా క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. అయితే అప్పటి అధికార పార్టీ నేతల అండదండలతో వారందరినీ బదిలీలతో సరిపెట్టారు.

**తాజాగా విచారణ** పీలేరు మండలంలో అక్రమాలు, ఆక్రమణలపై పెద్దఎత్తున ఫిర్యాదులు రావడంతో ముఖ్యమంత్రి కార్యాలయం వీటిపై విచారణ జరపాలని కలెక్టర్ శ్రీధర్‌ను ఆదేశించింది. దీంతో ఆయన గత నెల 13న ఆక్రమణలను స్వయంగా దగ్గరుండి కూల్చివేయించారు. ఆ సమయంలో అధికారులపై కొందరు తీవ్ర స్థాయిలో ఒత్తిళ్లు తెచ్చారు. వీటిని స్వయంగా గమనించిన కలెక్టర్ ఆగ్రహించి గతంలో జరిగిన అక్రమాల పని పట్టాలనుకున్నారు. గత సబ్‌కలెక్టర్ ఇచ్చిన నివేదికను బయటకు తీశారు. 84 మంది సిబ్బందితో కూడిన ఆరు బృందాలు 10 రోజులపా టు క్షేత్రస్థాయిలో పర్యటించి అన్యాక్రాంతమైన ప్రభుత్వ, డీకేటీ భూములను పరిశీలించాయి. అక్రమాలను నిగ్గుతేల్చి కలెక్టర్‌కు ప్రాథమిక నివేదిక ఇచ్చాయి. ఆయన మరిన్ని వివరాలతో తుదిమెరుగులు దిద్ది ఈ నెలాఖరులో జరిగే కలెక్టర్ల, ఎస్పీల సమావేశంలో ముఖ్యమంత్రికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పూర్తిస్థాయి నివేదిక అందజేయనున్నట్లు తెలుస్తోంది.

# అర్హత ఉండి పేదవారైన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు.



## వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

**ములుగు జిల్లా బ్యూరో: మార్చి 18పల్లె వెలుగు**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను అర్హత ఉండి పేదవారైన అందరికీ మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్ అన్నారు. మండలంలోని ముళ్ళకట్ట గ్రామంలో లబ్ధిదారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక స్థోమత లేని నిరుపేదలకు ఐదు లక్షల రూపాయలతో ఇండ్ల నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వం మొదటి విడత ఆరులకు నిధులను కేటాయించిందని, 5 లక్షల లోపు ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేయడానికి నమూనా ఇంటిని ప్రతి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్మించామని అన్నారు. మొదటి విడత పనులు చేపట్టిన లబ్ధిదారులకు పునాది పనులు పూర్తయిన అనంతరం లక్ష రూపాయలను తమ బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, పిల్లర్లు వేసి స్లాబ్ వేసిన అనంతరం మూడు లక్షల రూపాయలను లబ్ధిదారుల ఖాతాకు జమ చేయడం జరుగుతుందని అన్ని పనులు పూర్తయిన అనంతరం మరో లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గతంలో నిర్వహించిన సర్వే సందరరేగా పేదలకు ఉన్న ఇండ్ల స్థలాల వివరాలను సేకరించడం జరిగిందని, ఇంటి స్థలం లేని లబ్ధిదారులకు మొదటి విడతలో ఇవ్వడం కుదరదని స్పష్టం చేశారు. ఇంటి స్థలం ఉండి ఇండ్లు మంజూరు కానీ లబ్ధిదారులు మండల




కేంద్రాల్లోని ఎంపీడీవో ను కలిసి వివరించాలని, ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి ఇండ్లు మంజూరు కాని వారికి మొదటి విడతలో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు సకాలంలో ఇండ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాంపతి, ఐటిఐ ప్రిన్సిపల్ ఎస్. జగన్ మోహన్ రెడ్డి, అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ మోవీన్ కుమార్, సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో, కార్యదర్శి, గ్రామ ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో రాష్ట్రీయ బాల సంస్థ అద్దాలు పంపిణీ

**ములుగు జిల్లా బ్యూరో : (మార్చి 18 పల్లె వెలుగు**

ములుగు మండలంలోని రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల జగ్గన్నగూడెం ట్రైబల్ వెలేర్ ఆశ్రమ పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా అద్దాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు తనిఖీ చేశారు. ఎండాకాలంలో ఎక్కువ ఉష్ో?గ్రతలతో ఎండ తీవ్రత ఉంటుందని ,మధ్యాహ్నం 11 గంటల తర్వాత ఎండ ప్రాంతానికి పోకూడదని, పాఠశాలలో ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచుతున్నామని ఒకవేళ వడదెబ్బ తగిలితే ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలని ఎక్కువ కాలము నీడ ప్రాంతాన్ని ఉండాలని విద్యార్థులకు వడదెబ్బపై అవగాహన కల్పిస్తూ , మానసిక ధైర్యాన్ని పెంపొందించుకోవాలని పరీక్షలకు భయపడకూడదని తెలుపుతూ, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు వివరించారు. అటు తరువాత ఆర్బిఐ ఎస్కె టీం డాక్టర్. శ్రీలత, డాక్టర్. మల్లికార్జున్ తో కలిసి కంటి అద్దాలను పాఠశాల విద్యార్థులకు అందజేశారు. అటు తరువాత పత్తిపెల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్ ను సందర్శించి సిబ్బంది, హాజరు పట్టికను పరిశీలించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లోని సిబ్బంది తో మాట్లాడుతూ, గ్రామాలలో పనిచేస్తున్న ఉపాధి హామీ పథకాల ప్రాంతాలను గుర్తించి, వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని, ఉదయం కాలంలోనే అనగా పదకొండు గంటల సమయంలోపలనే, వ్యవసాయ పనులకు పోవాలని, ఇంటి వద్ద నుండే త్రాగునీటిని వెంట తీసుకొని పోవాలని,



తలభాగము ఎండ తీవ్రతకు గురికాకుండా గొడుగు, రూమాలు, లాంటి వడదెబ్బకు గురికాకుండా తీసుకునే చర్యలపై ,ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఎస్కె ప్రోగ్రాం డాక్టర్స్. శ్రీలత డాక్టర్. మల్లికార్జున్ ఆరోగ్య కార్యకర్త ఉపేంద్ర,తిరుపతమ్మ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెరపైకి మళ్లీ ఆదరణ

**కులవృత్తిదారులకు భారీగా లబ్ధి** జిల్లాలో 15 వేల నుంచి 20వేల మంది వరకూ ఆదరణ పథకం కింద లబ్ధి చేకూరనుంది. వృత్తిదారుల అవసరాలను తెలుసుకుని వారికి ఉపయోగపడే పరికరాలను ఆదరణ-3 పథకం కింద అందజేయనున్నారు. ఇందులోభాగంగా సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశం హాలులో బీసీ కార్పొరేషన్ అధికారులు వివిధ కుల వృత్తిసంఘాల నాయకులు, బ్యాంకు అధికారులతో సమావేశమయ్యారు. వారికి అవసరమైన వృత్తి పరికరాల గురించి ఈడీ వెంకటేశ్వరరావు తెలుసుకున్నారు. జిల్లాలోని అన్ని ముఖ్య ప్రాంతాల్లో కులవృత్తిదారులతో బీసీ కార్పొరేషన్ అధికారులు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నారు. త్వరలో వృత్తి పరికరాలను అందజేయనున్నారు. ఈ ప్రక్రియ అంతా నెల రోజుల్లోనే పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు

# గేట్స్‌తో బాబు భేటీ నేడు

ఉపాధి రంగాల్లో అవగాహన పత్రంపై సంతకాలు జరుగుతాయని అధికార వర్గా లు తెలిపాయి. అంతకుముందు ఉదయం ఆయన పార్లమెంటులో ప్రధాని మోదీని కలుసుకునే అవకాశాలు ఉన్నాయి. రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రారంభించేందుకు ఆయన్ను ఆహ్వానించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. అలాగే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో కూడా సమావేశమవుతారని.. పోలవరం-బనకచర్ల అనుసంధాన పథకం తాలూకు డీపీఆర్‌ను అందిస్తారని తెలుస్తోం ది. కాగా.. గేట్స్ ఫౌండేషన్‌తో ఆరోగ్య డేటా వ్యవస్థలు, టెలిమెడిసిన్, తక్కువ ఖర్చుతో వైద్య పరీక్షలు, వైద్య ఉపకరణాలు.. డిజిటల్ విద్య, జాతీయ విద్య సదస్సు, విద్యా రంగంలో సాంకేతిక పరిజ్ఞాన పరికరాలు, ప్రజాసేవలు, వ్యవసాయంలో ఉపగ్రహ డేటా ద్వారా పారదర్శకంగా సబ్సిడీ పంపిణీ, ఉత్పాదకత, వివిధ రంగాల్లో ఉపాధి కల్పనపైనా ఒప్పందాలు కుదరనున్నాయి. ఈ రంగాలన్నిటిలో ప్రధానంగా ఏఐను అన్వయించడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది.

**దీరదృష్టి ఉన్న నేత: రాందేవ్** కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కుమారుల వివాహ రిసెప్షన్‌కు టీడీపీ ఎంపీలతో కలిసి చంద్రబాబు హాజరయ్యారు. అక్కడ ఎదురైన బాబా రాందేవ్ ఆయన్ను ఆప్యాయంగా పలుకరించారు. ఆరోగ్యంగా కనిపిస్తున్నారని ప్రశంసించారు. ఈ దేశంలో అభివృద్ధి పట్ల దీరదృష్టి ఉన్న నాయకుడంటూ ఆయన్ను అక్కడు న్న ఇతర సాధువులకు పరిచయం చేశారు. కాగా.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా ఈ రిసెప్షన్‌కు హాజరయ్యారు.

**రాజధాని పనులపై చంద్రబాబు సమీక్ష** రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభంపై ప్రధాని నరేంద్ర మోదీ ముందు ఉంచాల్సిన ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి చంద్రబాబు, మున్సిపల్ మంత్రి నారాయణ కలసి ఉన్నతాధికారులతో చర్చించారు.

# విజయసాయి రెడ్డికి మళ్లీ సీఐడీ పిలుపు!

వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సీఐడీ మరోసారి నోటీసులు ఇవ్వనుంది. కాకినాడ సెజ్, పోర్టు యజమాని కేవీ రావును బెదిరించి వాటాలను బదిలీ చేయించుకున్న వ్యవహారంలో విచారణ కోసం మళ్లీ రావాలని త్వరలో శ్రీముఖం పంపనుంది. తనను బెదిరించి కాకినాడ పోర్టులో, సెజ్‌లో వాటాలు రాయించుకున్నారంటూ కేవీ రావు.. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సీఐడీకి ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు సంస్థ పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసింది. దర్యాప్తులో భాగంగా ఈ నెల 12న విజయవాడలో సీఐడీ అధికారులు పిలిచి విచారించగా మొత్తం విక్రాంత్ రెడ్డే చేశారని విజయసాయిరెడ్డి కుండబద్దలు కొట్టారు. ఇంకోవైపు.. తనపై సీఐడీ జారీ చేసిన లుకవుట్ సర్క్యులర్‌ను రద్దు చేయాలని ఆయన ఇటీవల ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై కోర్టు నోటీసులు జారీ చేయగా.. సీఐడీ కౌంటర్ దాఖలు చేసింది. కేసులో దర్యాప్తు కొనసాగుతోందని, విజయసాయిరెడ్డిని మరోమారు ప్రశ్నించాల్సి ఉందని అందులో పేర్కొంది

## ఢిల్లీ చేరుకున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్...

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఢిల్లీ చేరుకున్నారు. ఎయిర్ పోర్టులో చంద్రబాబుకు టీడీపీ ఎంపీలు స్వాగతం పలకగా... పవన్ కు జనసేన ఎంపీలు స్వాగతం పలికారు. కాగా, సీఎం చంద్రబాబు రేపు ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ, మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ లతో సమావేశం కానున్నారు. పలువురు కేంద్రమంత్రులతోనూ భేటీ కానున్నారు. ఏపీ రాజధాని అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి రావాలంటూ ప్రధాని మోదీని రాష్ట్రానికి ఆహ్వానించనున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆయా పథకాల కింద ఏపీకి రావాల్సిన పెండింగ్ నిధుల జాబితాను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు అందజేయనున్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఇంట శుభకార్యానికి కూడా హాజరుకానున్నారు. ముఖ్యంగా, బిల్ గేట్స్ తో చంద్రబాబు సమావేశంపై అందరి దృష్టి నెలకొంది. విద్య, వ్యవసాయం, ఆరోగ్యం వంటి కీలక రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ సహకారంపై ఒప్పందాలు జరిగే అవకాశం ఉంది.

## ప్రతిభ కనబరిస్తే అన్ని రంగాలలో రాణించవచ్చు.

### పలు అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి.


**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 18 పల్లె వెలుగు** యువతి యువకులు విద్యారంగంలో తమ ప్రతిభను కనబరిస్తే అన్ని రంగాల్లో రాణించవచ్చని, వచ్చిన అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. మండల కేంద్రంలోని ఐటిఐ కళాశాలలో అగ్నిపత్ 2025- 26 సంవత్సరంలో భారత సైన్యంలో చేయడానికి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే విధానంపై అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ



యువత తమలోని ప్రతిభ కనపరిస్తే మన దేశం లోనే కాకుండా ఇతర దేశాలలో సైతం ఉద్యోగాలు పొందే అవకాశాలు వస్తాయని, యువత ఏదో ఒక రంగంలో విద్యను అభ్యసించడానికి చొరవ చూపాలని సూచించారు. భారత సైన్యంలో చేరడానికి ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సైతం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు కష్టపడితేనే అన్ని ఫలాలను పొందుతారని అన్నారు. భారత సైన్యంలో చేరడానికి అవిహహాత యువతకు ముందుకు రావడం శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు.

## నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాస పథకం పోర్టల్ ( టీజీ. ఓ బి ఎం ఎం ఎస్ )

**ములుగు జిల్లా బ్యూరో (మార్చి 18:పల్లె వెలుగు** ములుగు జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు తద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన "రాజీవ్ యువ వికాసం పథకం"




ప్రకటించింది. ఈ పథకం క్రింద బి.సి. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాది పథకాలు అందించడానికి ప్రణాళికను ఆమోదించినది. కావున అర్హత మరియు ఆసక్తి కలవారు ఆన్ లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చును. అర్హతా ప్రమాణాలు, పథకాలు మరియు ఇతర వివరములు వెబ్ సైట్ నందు పొందుపరచబడినవి. ఈ నమోదు ప్రక్రియ తేది: 17.03.2025 నుండి 05.04.2025 వరకు అందుబాటులో ఉంటుంది. మరిన్ని వివరముల కొరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, ములుగు జిల్లా వారి కార్యాలయము, మెదటి అంతస్తు, సంక్షేమ భవనము నందు సంప్రందించగలరని శ్రీ రవీందర్ రెడ్డి , జిల్లా వె.త అభివృద్ధి అధికారి యువకులను కోరడమైనది

# ఈపంట సవరణకు చివరి అవకాశం




## సుస్థిర వ్యవసాయంతో రైతులకు లబ్ధి. ఏడి . ఏవో..

**పల్లె వెలుగు వెలుగోడు:** మండలం అబ్దుల్లాపురం గుంతకందాల గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమనికి నంద్యాల జిల్లా డిఆర్సి ఏడి చెన్నయ్య ఉద్యాన అధికారి చందన పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ... రవిలో పంట నమోదు చేసుకున్న రైతుల వివరాలు ముసాయిదా జాబితాలో సరిచూసుకోని తప్పులు ఉంటే అర్జీ ద్వారా సవరణ చేసుకోవాలని తెలిపారు. రైతులు ఏకపంట కాకుండా బహుపంటలు వేసుకొని సుస్థిర వ్యవసాయంతో ఆర్థిక లబ్ధి పొందాలని, వ్యవసాయ భూమి కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం జొన్నలు మార్కెట్ ధర తక్కువ ఉండడంతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరారు. ఏవో పవన్ మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంట చిరుపొట్ట దశలో ఉన్నందున ఎకరాకు ఒక బస్తా పొటాష్ వేసుకోవాలని, జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఉన్నత అధికారులను కోరారని, వ్యవసాయ పనిముట్ల కొరకు రైతు సేవ కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఉద్యాన శాఖ అధికారి చందన మాట్లాడుతూ ఆయిల్ పంట సమగ్ర పోషక యాజమాన్యం మరియు చీడపీడల యాజమాన్యంపై అవగాహన కలిగి




ఉండాలని రైతులకు తెలియజేశారు.ఆయిల్ పామ్ పంట సాగుపై రైతు అవగాహన సదస్సు పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో గుంత కందాలలో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో వారితోపాటు ఏఈఓ సుధారాణి అంజిత్ కుమార్ రెడ్డి, గ్రామ సర్పంచులు అల్లం రామక ృషా?రెడ్డి, శివయ్య పతంజలి కంపినీ మేనేజర్ మహాదేవయ్య, రమణరెడ్డి ఫీల్డ్ ఆఫీసర్ మౌనిక, రవళి, రైతు సేవ కేంద్రం సిబ్బంది రామలక్ష్మి అప్సర్, రైతులు పాల్గొన్నారు.

# పన్నులు చెల్లించకపోతే ‘దుకాణాలు సీజ్’




**గృహాలకు తాగునీటి కొళాయి కనెక్షన్లు కట్**
**వంద శాతం పన్నులు వసూలుకు యాక్షన్ ప్లాన్**
**నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృషా? వెల్లడి**
**శ్రీచక్ర హాస్పిటల్లో బ్యానర్లు, ప్లకార్డులతో నిరసన**

**కర్నూలు పల్లె వెలుగు..** నగరపాలక సంస్థకు సంబంధించి ఆస్తి పన్ను, కొళాయి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ రుసుములను త్వరితగతిన చెల్లించకపోతే వాణిజ్య సముదాయాల దుకాణాలను సీజ్ చేస్తామని, గ ృహాలకు తాగునీటి కొళాయి కనెక్షన్లను కట్ చేస్తామని, నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, గ ృహా, వాణిజ్య దుకాణాల యజమానులను హెచ్చరించారు. చెన్నమ్మ సర్కిల్ సమీపంలోని శ్రీ చక్ర హాస్పిటల్, నగరపాలకకు రూ.6.58 లక్షలు ఆస్తి పన్ను బకాయిలు చెల్లించేందుకు జాప్యం చేస్తుండటంతో, మంగళవారం అదనపు కమిషనర్ అధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది ఆసుపత్రిలో బ్యానర్లు ప్లకార్డులతో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ఆస్తి, వ్యాపార వాణిజ్య దుకాణాలు, సముదాయాలు కలిగిన ప్రతి పౌరుడు నగరపాలకకు సకాలంలో బాధ్యతాయుతంగా పన్నులు చెల్లించాలని, ఇందులో నిర్లక్ష్యం ప్రదర్శించడం తగదన్నారు. స్థానిక ప్రభుత్వం నగరపాలకకు పన్నుల రూపంలో వచ్చిన నిధులతోనే నగరంలో మౌలిక వసతులను కల్పించడం సాధ్యం అవుతుందన్నారు. బకాయిదారులు పన్నులు త్వరితగతిన చెల్లించకపోతే, ఏ నోటీసు జారీ చేయకుండా దుకాణాలను సీజ్ చేస్తామని, గ ృహాలకు మంచినీటి కుళాయి కనెక్షన్లను తొలగిస్తామని స్పష్టం చేశారు. ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీల బకాయిదారులు, వాణిజ్య సముదాయ దుకాణ యజమానులు ట్రేడ్ లైసెన్స్ రుసుమును వెంటనే చెల్లించవలసిందిగా సూచించారు. మొండి బకాయిలపై కఠినంగా వ్యవహరిస్తున్నామని, పన్నులను వంద శాతం వసూలుకు యాక్షన్ ప్లాన్ రూపొందించామన్నారు. నగర ప్రజలు పన్నులను జాప్యం చేయకుండా, సత్వరమే పన్నులను చెల్లించి నగరాభివ ృద్ధికి తోడ్పాటు అందించాలని అదనపు కమిషనర్ కోరారు.కార్యక్రమంలో ఆర్ఓ జునైద్, రెవెన్యూ ఇంస్పెక్టర్లు జి.ఎం. శ్రీకాంత్, సచివాలయ అడ్మిన్లు, పాల్గొన్నారు.

## గడివేముల మూల పెద్దమ్మ అమ్మవారికి వెండి త్రిశూలం బహూకరణ..



**గడివేముల పల్లె వెలుగు** మండల కేంద్రమైన గడివేములలో వెలసిన శ్రీ మూల పెద్దమ్మ అమ్మవారికి రూ 70,000 విలువ చేసే వెండి త్రిశూలాన్ని గడివేముల కు చెందిన బండల దుకాణం యజమాని దేవమాడ ఎల్లనాగన్న,భూలక్ష్మీ దంపతులు బహుకరించినట్లు ఆలయ ఈవో రామలింగారెడ్డి తెలిపారు. మిడుతూరు మండలం పీరు సాహెబ్ పేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కీర్తిశేషులు దేవమడ లక్ష్మన్న కుమారుడైన ఎల్ల నాగన్న,భూలక్ష్మి దంపతులు అమ్మవారి కి రూ 70 వేల విలువచేసే వెండి త్రిశూలం బహుకరించి మొక్కు తీర్చుకున్న అనంతరం ఆలయ నూతన కమిటీ చైర్మన్ దేశం రమణారెడ్డి,నరేంద్ర రెడ్డిలు మరియు ఆలయ కార్యనిర్వాహాధికారి రామలింగారెడ్డి ఆలయ సిబ్బంది రామ సుబ్బయ్యలు అమ్మవారికి వెండి త్రిశూలానికి బహుకరించిన బండల డిపో నాగన్న దంపతులకు శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో శ్రీ మూల పెద్దమ్మ ఆలయ కమిటీ చైర్మన్ దేశం రమణారెడ్డి,దేశం నరేంద్ర రెడ్డి,మిడుతూరు మండల మాజీ జడ్పిటిసి సభ్యులు దేవమడ జయమ్మ,టిడిపి బీసీ సంఘం నాయకులు దేవామడ జయరాముడు,పెద్ద నాగస్వామి మరియు కుటుంబ సభ్యుల తోపాటు ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## అసంబ్లీ లో అరకు కాఫీ ని ఆస్వాదించిన ఉమ్మడి (అనంత, సత్య సాయి) జిల్లా ల ఎమ్మెల్యేలు



దక్షిణ భారత దేశంలో ఎంతో పేరు పొందిన అరకు కాఫీ ను అసెంబ్లీ లాబీలో సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ స్టాల్ ను జిల్లా ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, పరిటాల సునీత,బండారు శ్రావణి శ్రీ, ఎమ్మెస్ రాజు, గుమ్మనూరు జయరాం సహచర ఎమ్మెల్యేలతో కలిసి కాఫీ స్టాల్ ను సందర్శించారు. అక్కడి కాఫీ ప్రత్యేకతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సహచర ఎమ్మెల్యేలతో కలిసి అరకు కాఫీ ఆనందంగా ఆస్వాదించారు

**మహా కుంభమేళాపై మోదీ మాటలకు నేను మద్దతిస్తాను...**

మహా కుంభమేళా భారత సంస్క ృతి, సంప్రదాయాలు, చరిత్రలను ప్రతిబింబించిందంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలకు తాను మద్దతు తెలుపుతున్నానని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకులో తీసుకున్న లోన్లు చెల్లించండి



**పల్లె వెలుగు గడివేముల** గడివేముల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో తీసుకున్న రైతులు తమ పంట రుణాలు మరియు రైతు నేస్తం మరియు రైతు మిత్ర లోన్లు సంబంధించిన వడ్డీ మొత్తం లను మార్చి నెల 25వ తేదీ లోపల చెల్లించి తీసుకున్న రుణములను రెన్యువల్ చేసుకొనుదరని సంఘ సీఈఓ అయిన సి ఆదినారాయణ తెలియజేయడమైనది

## రామక ృష్ణ డిగ్రీ కళాశాల లో కామెరూన్ -2కే25





**నంద్యాల ప్రతినిధి. మార్చి 18 .పల్లె వెలుగు ):**నంద్యాల పట్టణ రామక ృష? డిగ్రీ కళాశాల నందు మంగళవారం నాడు డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ ఆధ్వర్యంలో కామెరూన్ -2 కే25 “ అని పేరుతో ఒక జాతీయస్థాయి ఐటీ మీట్ ను ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఎంతో ఘనంగా” నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూలు జిల్లా రాయలసీమ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ వి. వెంకట బసవరావు, రామక ృష? విద్యా సంస్థల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామక ృషా?రెడ్డి , సెక్రెటరీ విజయ కుమారి , ప్రిన్సిపల్ కేబీవీ సుబ్బయ్య , డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి , డీన్ ఆఫ్ అకడమిక్స్ ప్రగతి రెడ్డి , హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్స్ డాక్టర్ యు వి ఎస్ కుమార్ , కన్వీనర్స్ %ూ%.వెంకట్రావు దివ్య లతా , ఇతర ఉపాధ్యాయులు మరియు బిసిఏ విద్యార్థులు అలాగే ఇతర కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ముందుగా స్వాగత న ృత్యం మరియు ప్రార్థన గీతంతో మొదలుపెట్టారు. అనంతరం ముఖ్యఅతిథి ప్రొఫెసర్ వి. వెంకట బసవ రావు మరియు కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి .రామక ృషా?రెడ్డి, కళాశాల సెక్రటరీ విజయ కుమారి , ప్రిన్సిపల్ కే బి వి సుబ్బయ్య , కళాశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి మరియు డీన్ ఆఫ్ అకడమిక్స్ ప్రగతి రెడ్డి, కుమార్ , వెంకట్రావు, దివ్య లతా మరియు విద్యార్థులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమమును ప్రారంభించారు. విద్యా సంస్థల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామక ృషా?రెడ్డి మాట్లాడుతూ ముందుగా ఈరోజు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాయలసీమ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ వి. వెంకట బసవరావు కి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను, మీరు ఎంతో బిజీ గా ఉన్నప్పటికీ ఇక్కడికి రావడం మాకు చాలా ఆనందంగా ఉంది అలాగే మీరు వైస్ ఛాన్సర్ గా ఎన్నికవ్వడం మాకు చాలా ఆనందంగా ఉంది. మీ నాయకత్వంలో మన యూనివర్సిటీ, అలాగే కళాశాలలు ఇంకా అభివ ృద్ధి కావాలని కోరుకుంటున్నాను. విద్యార్థులందరికీ మీ ప్రతిభను కనబరుచుకోవడానికి ఇది ఒక మంచి అవకాశం, మీరు అభివ ృద్ధి చెందుతున్న టెక్నాలజీని మరియు మీ ఆలోచనలను చూపించండి మీరు ఇక్కడికి వచ్చినందుకు ఎన్నో విషయాలు తెలుసుకుంటారు అని తెలిపారు.కళాశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు నా ఆల్ ది బెస్ట్ , మీరు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారు.

## ఈవియం గోడౌన్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి. మార్చి 18 .పల్లె వెలుగు :**భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పర్యవేక్షించారు. మంగళవారం టేక్కె మార్కెట్ యార్డ్ లోని ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు.ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్లకు వేసిన సీళ్లను, ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిష్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈవీఎంల గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు. డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, నంద్యాల తాసీల్దార్ ప్రియదర్శిని, ఎన్నికల విభాగపు తాసిల్దార్ జయప్రసాద్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులైన కాంగ్రెస్ తరపున సయ్యద్ రియాజ్ బాషా, వైయస్సార్సీపి తరపున సాయిరాం రెడ్డి, టిడిపి తరపున శివరామిరెడ్డి, బిజెపి తరపున కసెట్టి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



## విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా.

**విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు కర్నూల్ జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశించారు.**



**కర్నూలు పల్లె వెలుగు.** జిల్లా ఎస్పీ ఆదేశాలతో కర్నూల్ పోలీసులు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీసు అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు అనుమానితులను విచారించారు వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన చేశారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు .కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు.పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు.రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.

## ఆహార నాణ్యత ప్రమాణాలపై కమిషనర్ ఆరా



**కర్నూలు పల్లె వెలుగు** నగరంలోని అన్న క్యాంటీన్లలో ఆహార నాణ్యత ప్రమాణాలపై నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు ప్రజలను ఆరా తీశారు. మంగళవారం కలెక్టరేట్, పాతబస్తీలోని అన్న క్యాంటీన్లను కమిషనర్ అకస్మిక తనిఖీ చేశారు. అల్పాహారం చేయడానికి వచ్చిన ప్రజలను కమిషనర్ అప్యాయంగా పలకరించి, అల్పాహార రుచిని అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ల వద్ద భోజన సమయం కన్నా ముందే స్వఛతే పనులు చేపట్టాలని, ఆహార నాణ్యత విషయంలో రాజీ పడొద్దని కమిషనర్ నిర్వాహకులకు సూచించారు. తప్పనిసరిగా మెనూ పాటించాలని, సమయం ముగిసేవరకు కారం అందించాలని పేర్కొన్నారు.

## పి యం జె జె బి వై ఇన్సూరెన్స్ చెక్కు ను పంపిణి చేసిన వెలుగోడు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్.ఎస్.అబ్దుల్ కరీం...



**పల్లె వెలుగు వెలుగోడు :** ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ అబ్దుల్ కరీం మాట్లాడుతూ వెలుగోడు మండలం తిమ్మనపల్లె గ్రామానికి చెందిన జింకల.వెంకటేశ్వర్లు చనిపోవడం జరిగింది.ఆయనకు పి యం జె జె బి వై ఇన్స్యూరెన్స్ 436/- ప్రీమియం కట్టినందువలన ఆయనకు నామిని అయిన ఆయన భార్య రమాదేవి అకౌంట్ కు 2 లక్షల ఇన్స్యూరెన్స్ అమౌంట్ జమ కావడం జరిగింది ఈ అమౌంట్ ను వారు కుటుంబ అభివ ృద్ధికి ఉపయోగించుకోవాలని చెప్పడం జరిగింది.అర్హత గల వారు అందరూ పి యం జె జె బి వై, పి యం యస్ బి వై ఇన్స్యూరెన్స్ చేయించు కోవాలి అని తెలియజేయడం జరిగింది. ఈ ఇన్స్యూరెన్స్ అమౌంట్ ను నా కూతురు,కొడుకు చదువుల కొరకు ఉపయోగించుకుంటానని,రమాదేవి చెప్పడం జరిగింది.ఇన్స్యూరెన్స్ అమౌంట్ తెప్పించిన బ్యాంక్ మేనేజర్ అబ్దుల్ కరీం గారికి ఆమె క ృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.అలాగే మా గ్రామంలో మీటింగ్ ఏర్పాటు చేసి ఈ భీమా అమౌంట్ గురించి మాకు తెలియజేసి, అమౌంట్ రావడానికి సహకరించిన ఎస్.ఎస్.టి,సి ఎఫ్ ఎల్ ప్రాజెక్టు డైరెక్టర్ వి.ఆంజనేయులు గారికి,ప్రాజెక్టు మేనేజర్ వి.అశోక్ కుమార్ గారికి కౌన్సిలర్లు ఓ. శంకరయ్య, బి.విజయరాజు కు క ృతజ్ఞతలు తెలిపారు. వి. ఓ.ఎ నవనీతమ్మ కు క ృతజ్ఞతలు తెలిపారు.

## హంద్రీ నీవా కాలువ విస్తరణ పై జల సాధన సమితి నిరసన



**అనంతపురం అర్బన్ మార్చ్ 18 పల్లె వెలుగు** అనంతపురం పట్టణం లో పప్పరు రామాచార్యుల విగ్రహం వద్ద మంగళవారం జలసాదన సమితి ఆధ్వర్యంలో కరపత్రం విధులైంది. సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ రామ్ మాట్లాడుతూ, హంద్రీనీవా కాలువ మల్యాల నుండి జీడిపల్లి 3850 సామర్థ్యంతో విస్తరించాలన్నారు. జీడిపల్లి నుంచి 400 కిలోమీటర్ల వరకు లైనింగ్ కొరకు ఎన్డీఏ ప్రభుత్వం విడుదల చేసిన జీవోలు 404,405(03.12.2024)ప్రాజెక్ట్ కు విఘతం కల్గిస్తాయి అని అన్నారు.

## చెరువు దురాక్రమణ పై సర్వే



**చిత్తూరు జిల్లా, బ్యూరో కుప్పం, పల్లె వెలుగు మార్చి 18 :** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేట రాజీవ్ కాలనీ సమీపంలోని వెంకటరామయ్య చెరువు దురాక్రమణ పై అధికారులు సర్వే చేపట్టారు. వెంకట్రామయ్య చెరువు దురాక్రమణ పై ఇదివరకే పలుమార్లు అధికారులు సర్వేలు చేపట్టారు. ఆయన కూడా చర్యలు చేపట్టలేదు. ఈ నేపథ్యంలో ఇరిగేషన్ మున్సిపల్ అధికారుల సమక్షంలో రెవెన్యూ అధికారులు చెరువు సర్వే చేపట్టారు.

# మామిడి రైతులకు అధిక దిగుబడులకు యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం







**రుద్రవరం ప్రతినిధి మార్చి 18 .పల్లె వెలుగు**

రుద్రవరం మండల కేంద్రంలోని బెస్త కాలనీలో మంగళవారం నాడు మామిడి రైతులకు నాణ్యమైన అధిక దిగుబడులు సాధించే యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహానంది ఉద్యానవన పరిశోధన శాస్త్రవేత్త దీప్తి మాట్లాడుతూ మామిడి పండ్ల ఉత్పత్తిలో మన రాష్ట్రం దేశంలోనే రెండో స్థానంలో ఉందని, పండ్ల తోటలలో సుమారు 68 శాతం విస్తీర?ం మామిడి తోటలే సాగు చేస్తున్నారని, కాయల పెరుగుదల దశలో వచ్చే అకాల వర్షాల వలన చీడపీడల ఉధృతి ఎక్కువ కాయలు వాణిజ్యపరంగా నాణ్యత విలువలను కోల్పోతున్నాయని తెలిపారు. మామిడి సాగులో దిగుబడి క్షీణచడానికి మామిడి చెట్లు పెద్దవిగా ఉండి ప్రతి సంవత్సరం కొమ్మలు కత్తిరింపు చేయకపోవడం, చెట్లు వయసు పైబడి క్షణ దశలో ఉండడం, సరైన పోషకాలు తగు పాళ్లలో చెట్లకు అందించకపోవడం, కేవలం రసాయనిక ఎరువులను వాడడం, సూక్ష్మ పోషకాలు లోపించడం, సరైన నీటి యాజమాన్య పద్ధతులు పాటించకపోవడం, మందులను సకాలంలో వినియోగించకపోవడం లాంటి కారణాలవల్ల చీడపీడల ఉధృతి ఎక్కువై పంట నష్టం జరగడమే కాకుండా కాయ నాణ్యత క్షీనిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ తాలూకా హార్టికల్చర్ ఆఫీసర్ ఎం. శ్రీధర్, హార్టికల్చర్ అసిస్టెంట్ ఫణీంద్ర, ఉపాధి హామీ ఈసి సుబ్బన్న, మామిడి సాగు చేసిన రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వడ దెబ్బ నివారణ గురించి అవగాహన కార్యక్రమం



**కర్నూలు .పల్లె వెలుగు..** వద్దేగేరి పరిధిలోని కడక్ పుర నందు వడ దెబ్బ నివారణ గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ సందరరేగా డెమో శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలు ఉదయం 11 గంటలలోపు తమ పనులు ముగించుకొని నీడగల ప్రదేశాలలో ఉండాలని , తప్పని సరిగా బయట ఎండలో వెళ్ళివలసినచో గొడుగు, టోపీ, లేదా తలపై టవల్ పెట్టుకుని మరియు కాళ్ళకు చెప్పులు ధరించి వెళ్లాలని, వెంట నీళ్ల బాటిల్ తీసుకుని గంట గంటకు నీళ్లు త్రాగాలని లేనిచో శరీరం లోని నీరు మరియు లవణాలు చెమట రూపంలో ఆవిరి అయిపోయి శరీరం నీరసం తో వడబ్బకు గురవుతారని తెలిపారు. వడదెబ్బకు గురియైన వ్యక్తిని త్వరగా నీడగల ప్రదేశానికి మార్చాలని మరియు చల్లని గాలి తగిలేటట్లు చూడలని ,దుస్తులు వదులు చేసి , చల్లని నీటిలో ముంచిన బట్టతో తరచుగా శరీరం తుడవాలని , ఓ.ఆర్.యస్ ద్రావణం లేదా చిటికెడు ఉప్పు ,చక్కర కలిపిన నీటిని / మజ్జిగ త్రాగించాలని , వీలైనంత త్వరగా వడదెబ్బకు గురియైన వ్యక్తిని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లి వైద్య సహాయం అందించే ఏర్పాటు చేయాలని తెలిపారు. ఓ.ఆర్.యస్ పాకెట్లు అన్ని సచివాలయాలు , హెల్త్ అండ్ వేల్నేస్స్ సెంటర్స్ , ప్రాథమిక మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉండునని వారు తెలిపారు. అంతేకాకుండా బయట అమ్మే కూల్ డ్రింక్స్ మరియు జంక్ ఫుడ్స్ తినరాదని .ముఖ్యంగా చిన్నారులు , గర్భిణీ స్త్రీలు , భాలింతలు మరియు వృద్ధులు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్త వహించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం నందు డిప్యూటీ డెమో చంద్రసేకర రెడ్డి , ఆరోగ్య కార్యకర్త పద్మావతి, ఆశా కార్యకర్తలు ఆషియా , సైనాజ్ పాల్గొన్నారు.



# అన్న క్యాంటీన్ లో మెనూ ప్రకారం ఆహార పదార్థాలను ఇవ్వాలి

## -కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల . మార్చి 18 ..పల్లె వెలుగు:**నిరుపేదల ఆకలి తీర్చి పేద ప్రజలకు అండగా వుండే అన్నా క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాల సముదాయంలో నున్న అన్నా క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఆహార పదార్థాలు ఇస్తున్నారా లేదా, ఉదయం అల్పాహారానికి ఎంత మంది వస్తున్నారు, మధ్యాహ్న, రాత్రి భోజనాలకు ఎంతమంది పేదలు వస్తున్నారన్న విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నా క్యాంటీన్లలో రోజువారీగా నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహార పదార్థాలను ఇవ్వాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. అన్నా క్యాంటీన్ పరిసర ప్రాంతాలను కలెక్టర్ పరిశీలిస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఒక్కొక్కరి నుంచి పూటకు ఐదు రూపాయలు చొప్పున నామమాత్రపు ధరను వసూలు చేసి ఆహార పదార్థాలను ఇస్తున్నామని సిబ్బంది కలెక్టర్ కు నివేదించారు.



# పొలం పిలుస్తోంది కార్యక్రమం



**గడివేముల .పల్లె వెలుగు** గడివేముల మండల పరిధిలోని కొరటమద్ది, మరియు దుర్వేసి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఇందులో భాగంగా రైతు గుర్తింపు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమం పై రైతులకు అవగాహన మరియు యాంత్రికరణ పైన మండలానికి 9 లక్షల సబ్సిడీతో తైవాన్ స్ప్రేయర్లు, ట్రాక్టర్ పనిముట్లు ,బ్యాటరీ స్ప్రేయర్లు రావడం జరిగింది కావలసిన రైతులందరూ గడివేముల మండలం వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించి, లేదా మీ గ్రామంలో ఉన్న రైతు సేవ కేంద్రాల ద్వారా నమోదు చేసుకున్నటకు అవకాశం ఉన్నదని రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి హేమ సుందర్ రెడ్డి రైతులకు తెలియజేయడం జరిగింది.

# తెలుగును ద్వితీయ భాషగా తప్పనిసరి చేయాలి



**నంద్యాల వ్యవసాయం . మార్చి 18 . .పల్లె వెలుగు** :నంద్యాలలోని ఇంటర్మీడియట్ స్పాట్ క్యాంప్ కార్యాలయంలో క్యాంపు అధికారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఇంటర్మీడియట్ విద్య సంస్కరణలో భాగంగా తప్పనిసరిగా చదవాల్సిన ద్వితీయ భాష తెలుగును ఐచ్చిక సబ్జెక్టుగా మార్చేందుకు చేస్తున్న సంస్కరణల వలన భవిష్యత్తులో తెలుగు భాష మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతుంది. భాష సాహిత్యం, జాతి వ్యక్తిత్వాన్ని పెంపొందిస్తాయి, సమాజాన్ని సంస్కరిస్తాయి, విచక్షణా జ్ఞానాన్ని పెంపొందిస్తాయి, మెరుగైన సమాజం నిర్మించాలంటే మాతృభాషనే తోడ్పుతుంది. అలాంటి ఉన్నత విలువలు గల మాతృభాష నేడు బోధనా భాష నుంచి వైదొలిగే ప్రమాదం ఉన్నది. ఉన్నత విద్యలో భాషల అధ్యయనం కనుమరుగు అయినా మనం ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. కావున విజ్ఞులు సాహిత్య అభిమానులు ,కళాకారులు, తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు అందరూ తెలుగు భాష సంరక్షణకు నేడు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. మనము చూపే చిన్న నిర్లక్ష్యమే మన మాతృభాష మన కళ్ళముందే కనుమరుగు కావడం ఖాయం. కాబట్టి ఇంటర్మీడియట్ బోర్డు వారు తెలుగు భాషను ఐచ్చికం చేయడం అంటే తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని దెబ్బ కొట్టడమే. తెలుగు భాషను కాపాడవలసినదిగా సవినయంగా తెలుగు అధ్యాపకులు అందరూ కోరుకుంటున్నారు.



# పన్నుల వసూళ్లకు అదనపు కౌంటర్



**కర్నూలు .పల్లె వెలుగు..** నగరపాలక కార్యాలయంలో ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ రుసుముల చెల్లింపునకు, పన్ను వసూళ్ల కేంద్రం వద్ద జన తాకిడి రోజురోజుకు పెరుగుతూ వస్తుండడంతో, అదనపు కౌంటర్ ఏర్పాటు చేసినట్లు నగరపాలక కార్యాలయ మేనేజర్ యన్.చిన్నరాముడు తెలిపారు. ఈ మేరకు మంగళవారం అదనపు కౌంటర్‌ను మేనేజర్ పరిశీలించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. పన్ను చెల్లింపుదారులు నిరీక్షించకుండా, త్వరగా పన్నులు చెల్లించేందుకు వీలుగా అదనపు కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నగర ప్రజలు నగరపాలక కార్యాలయంలోనే కాకుండా, సంబంధిత సచివాలయంలో, ఆన్‌లైన్‌లో సైతం ఆస్తి పన్ను, తాగునీటి చార్జీలను చెల్లించవచ్చున్నారు. కార్యక్రమంలో ఆర్ఐ భార్గవ్, సిబ్బంది వినోద్, తారక్ పాల్గొన్నారు.

# రైతులు ప్రకృతి వ్యవసాయంపై మోగ్గు చూపాలి



**రుద్రవరం ప్రతినిధి మార్చి 18.పల్లె వెలుగు** మంగళవారం మండలంలోని తిమ్మనపల్లె మరియు హరినగరం గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ మురళీకృష? ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వినియోగం రోజురోజుకు ఎక్కువ అవుతున్నందువలన ఎరువుల వినియోగాన్ని తగ్గించే దిశగా రైతులు వివిధ కార్యక్రమాలలో పాల్గొని వ్యవసాయ అధికారులు చెప్పే సూచనలు పాటిస్తూ రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలని సూచించారు. అదేవిధంగా సొంత భూమి కలిగిన ప్రతి ఒక రైతు రైతు విశిష్ట గుర్తింపు నెంబర్ కొరకు రైతు సేవ కేంద్రాలకు వెళ్లి నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి శ్రీ నరేంద్రా రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయంలో సుస్థిర దిగుబడులు సాధించుటకు గాను ప్రకృతి వ్యవసాయమే మార్గం అని సూచించారు. నేల ఆరోగ్యంతో పాటు పంటల ఆరోగ్యం అలాగే ప్రజల ఆరోగ్యం కాపాడుకునేందుకు ప్రకృతి వ్యవసాయం చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి రైతు తనకున్న పొలంలో కొంత భాగమైన ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు పండించుటకు ముందుకు రావాలని కోరారు. ఉత్సాహవంతమైన వారికి తగిన శిక్షణ కూడా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రామ్మోహన్ రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామంలోని చాలామంది రైతులు విత్తనోత్పత్తి కొరకు పంటలు పండించటము అన్నది చాలా సంతోషదాయకమని ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేసి మిగిలిన గ్రామ రైతులందరికీ ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం మండల వ్యవసాయ అధికారి సుమతి, విస్తరణ అధికారులు రాజు, ఫహీమా తబస్సుమ్, రైతు సేవ కేంద్రాల సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



# జగన్ దోపిడీ వల్లనే రాష్టలో ఆర్థిక కష్టాలు

## జగన్, కేసీఆర్ లు ఆర్థిక నేరగాళ్లు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేసిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి



**నందికొట్కూరు. మార్చి 18 . .పల్లె వెలుగు :**జగన్ దోపిడీ వల్లనే ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి కుంటుపడుతోందని, సీఎం చంద్రబాబు చాక చక్యంతో, ఆయన అనుభవంతో ఆర్థిక కష్టాల నుంచి అతి కష్టంగా బయటపడుతున్నాడని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు.మంగళవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి నివాసంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ద్వారా మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను భాధితులు కొత్తపల్లి మండలం గువ్వలకుంట్ల గ్రామానికి చెందిన గంధం మహేశ్వరీ కి రూ. 1,06,874 లక్షలు, బండి ఆత్మకూరు మండలం ఏ. కోడూరు గ్రామానికి చెందిన దూదేకుల రఫీక్ కు రూ. 1,24,076 లక్షల చెక్కులను బాధితులకు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పంపిణి చేశారు.ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా, బహిరంగంగా తెలంగాణ ఆర్థిక కష్టాలకు 10 ఏళ్ల కేసీఆర్ పాలనలోని దోపిడే కారణం అని ప్రకటించారని, ఇది ముమ్మాటికీ నిజం అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కూడా జగన్ పాలనలో పంచభూతాలను వదలకుండా దోపిడీ చేశారని, ఆయన చేసిన అప్పులు, వాటికీ వడ్డీ చెల్లించలేక, అభివృద్ధి, సంక్షేమ పథకాలు ముందుకు తీసుకెళ్లలేక సీఎం చంద్రబాబు అనేక ఇబ్బందులు పడుతున్నారని బైరెడ్డి వివరించారు. జగన్, కేసీఆర్ లు తోడు దొంగలు, ఆర్థిక నేరగాళ్లు అని, రెండు తెలుగు రాష్ట్రాల ఆర్థిక సంక్షోబానికి వీరిద్దరు కారణం అని బైరెడ్డి సంభోదించారు.

# జిల్లా జైలు మరియు మహిళా జైలు తనిఖీ “



**కర్నూలు .పల్లె వెలుగు**....మంగళవారం గౌరవ జిల్లాప్రధాన న్యాయ మూర్తి/జిల్లా న్యాయ సేవాది కార సంస్థ అధ్యక్షులు జి. కబర్ది మరియు కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి కర్నూల్ పురుషుల కేంద్ర కారాగారము మరియు మహిళ కారాగారామును తనిఖీ చేయడం జరిగినది. ఈ సందరరేగా జిల్లా జడ్జి జైలు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను తనిఖీ చేసి “జైలు ఖైదీలకు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్స్” గురించి వివరించారు. ఇందులో ఒక అడ్వకేట్, ఒక ప్యారా లీగల్ వాలంటీర్ ఉంటారని, వారు ఖైదీలకు న్యాయ సహాయాలు అందిస్తారని తెలిపారు. ఈ సందరరేగా జైలు లలో ఉన్న ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తి చేయాలని కోరారు.ఖైధి లకు ఎవరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. ఖైధి లకు అందించే ఆహారాన్ని,రేషన్ ను వారి ఆరోగ్యం గురించి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఖైధి లను కోర్ట్ వాయిదా లకు కచ్చితంగా హాజరు చెయ్యాలని ఆదేశించారు.ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారిని సంప్రదించవచ్చును అన్నారు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది.కొందరు ఖైదిలు బెయిల్ మంజురైనా జామిను దారులు లేక జైలు లో ఉన్నామని జిల్లా జడ్జి గారికి తెలుపగ వారి కేసులను విచారించి బెయిల్ మంజురుకొరకు తగిన చర్యలు తీసుకొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, లాయర్ శివరాం మరియు ఖైదీలు పాల్గొన్నారు.



# పోలీస్ అభ్యర్థులకు మెయిన్స్ ఎగ్జామ్ నిర్వహించాలి -డివైఎఫ్ఐ








**నంద్యాల ప్రతినిధి. మార్చి 18 . పల్లె వెలుగు :**కోర్టులో ఉన్న హియరింగ్ కేసుని వేగంగా పరిష్కరించి కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్ ఎగ్జామ్ నిర్వహించాలని భారత ప్రజాతంత్ర యువజన సమైఖ్య(డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు శాంతియుతంగా పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులతో మంగళవారం నాడు డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. రామన్న పాల్గొన్నారు. ఈ సందరరేగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి రామన్న, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మధు శేఖర్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ లు మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వం హాయంలో పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్ 2022 నవంబర్ 28న విడుదల చేశారు. 2023లో జనవరి 22న ప్రిలిమ్స్ పరీక్షకు 4,592 మంది హాజరయ్యారు అయితే ప్రిలిమ్స్ పరీక్షలో 95208 మంది అర్హత సాధించారు. 2024 డిసెంబర్ 1 నుండి 85 వరకు ఈవెంట్స్ జరిగాయి. మెయిన్ ఎక్సమ్ నిర్వహించడానికి ఇంతవరకు ప్రభుత్వం నుండి ఎటువంటి సమాధానం లేదు. అయితే యువగలం పాదయాత్ర సందరరేగా నారా లోకేష్ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు తప్ప, ఇంతవరకు కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు అవుతున్న నిరుద్యోగులు గురించి ఆలోచించే పరిస్థితి ఈ కూటమి ప్రభుత్వానికి లేదని వారు అన్నారు.అయితే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యర్థులను రెడ్ బుక్ లో తన రాసుకునేటువంటి మాత్రమే అమలు చేస్తున్నారు తప్ప,నిరుద్యోగులకు ఇచ్చినటువంటి హామీలను విస్మరించారని వారన్నారు. దాదాపుగా ఆరు సంవత్సరాల నుంచి నిరుద్యోగులు ఎదురుచూస్తున్న అభ్యర్థులు ఒకవైపు కోచింగ్ సెంటర్లో వేలకు వేలకు ఫీజులు కడుతూ ఇబ్బంది పడుతూ ఉంటే ఈ ప్రభుత్వం మెయిన్ ఎగ్జామ్స్ నిర్వహించడానికి నిరుద్యోగులను ఎందుకు ఇబ్బందికి గురిచేస్తుందో మరి అర్థం కావడం లేదని అన్నారు. కానిస్టేబుల్ ఎగ్జామ్ కోసం ఎదురు చూస్తూ అభ్యర్థుల నిరాశ చెందుతుంటే ఈ ప్రభుత్వానికి పట్టదాని వారన్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి నిరుద్యోగులకు ఇచ్చినటువంటి హామీలని తక్షణమే అమలు చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులను సమీకరించి చలో విజయవాడ కార్యక్రమానికి పిలిపి ఇవ్వడానికైనా మేము సిద్ధంగా ఉన్నామని వారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు 50 మంది పాల్గొన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ విషు? చరణ్ కి డివైఎఫ్ఐ నాయకులు మరియు పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు కలిసి వినతి పత్రం ఇచ్చారు.

# విద్యార్థులకు ఆప్టిట్యూడ్, రీజనింగ్, వెర్బల్ చాలా ముఖ్యము



## -డాక్టర్ ఎంవీ సుబ్రమణ్యం

**నంద్యాల ప్రతినిధి. మార్చి 18 . పల్లె వెలుగు :**నంద్యాల జిల్లా నేరవాడ సమీపంలోని శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాలలో క్యాంపస్ రెడీనెస్ ప్రోగ్రామ్: క్వాంట్, రీజనింగ్ అండ్ కమ్యూనికేషన్ స్కిల్స్ అనే అంశంపై కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ సుబ్రమణ్యం, డీన్ కెరీర్ డెవలప్ మెంట్ సెల్ జే డేవిడ్ సుకీర్తికుమార్, రిసోర్స్ పర్సన్లు జోజిబాబు, అనిల్ పాల్గొన్నారు.ఈ సందరరేగా డాక్టర్ ఎంవీ సుబ్రమణ్యం విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి పోటీ పరీక్షలో ఉద్యోగం పొందడానికి ఆప్టిట్యూడ్, రీజనింగ్, వెర్బల్ చాలా ముఖ్యమన్నారు.రోజుకు కొంత సమయం కేటాయించి ఆప్టిట్యూడ్, రీజనింగ్, వెర్బల్ సబ్జెక్టులను సిద్ధం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కెరీర్ డెవలప్ మెంట్ సెల్ డీన్ శ్రీ జె. డేవిడ్ సుకీర్తి కుమార్, ఉద్యోగం పొందడానికి కమ్యూనికేషన్ నైపుణ్యాల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు.రిసోర్స్ పర్సన్ జోజి బాబు, నేటి విద్యార్థులకు ఎమ్ఎన్సీ కంపెనీలో ఉద్యోగం పొందడానికి



అవసరమైన కమ్యూనికేషన్ మరియు ఆప్టిట్యూడ్ నైపుణ్యాల గురించి ప్రసంగించారు.ఆయన శిక్షణలో కవర్ చేయబోతున్న కొన్ని ముఖ్యమైన విషయాల గురించి కూడా చెప్పారు.ఈ కార్యక్రమంలో విభాగ హెచ్ వోడీలు, కెరీర్ డెవలప్ మెంట్ సెల్ ఇన్ చార్జిలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# వట్లూరులోని హౌసింగ్ కాలనీని సందర్శించిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి..



**అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాల కోసం అదనపు ఆర్థిక సహాయం..**
**ఎస్సీలు, బీసీలకు రూ.50 వేలు ,ఎస్టీలకు రూ.75 వేలు, పివిటిజి లకు లక్ష రూపాయలు..**
**ఏప్రిల్ 2025 లోగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారికి అదనపు ఆర్థిక లబ్ధి..**

**ఏలూరు/పెదపాడు, చీఫ్ బ్యూరో మార్చి, 18: పల్లె వెలుగు** పెదపాడు మండలం వట్లూరులోని హౌసింగ్ కాలనీని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా హౌసింగ్ కాలనీలో జరుగుతున్న గ ృహ నిర్మాణాలను ఆశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ గ ృహనిర్మాణం పూర్తికి యూనిట్ విలువ రూ.1.80 లక్షలకు అదనంగా ఎస్సీ, బీసీల గ ృహనిర్మాణానికి అధనంగా రూ.50 వేలు, ఎస్టీల గ ృహనిర్మాణానికి రూ.75 వేలు, పివిటిజి(ఆదివాసి గిరిజనులకు) లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తోందని తెలిపారు. అయితే వీటి నిర్మాణాలను ఏప్రిల్ 2025 లోగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణం పూర్తి చేసుకొనే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని బి.సి., ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని గ ృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు.పీఎంఏవై 1.0 లో ఇల్లు మంజూరై. ఇంకనూ వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు యూనిట్ విలువకు అదనంగా ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. జిల్లాలో దాదాపు 49,436 వేల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీల గ ృహాలు వివిధ దశలలో నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. బి.సి. లు 27,150, ఎస్సీలు 18,452, ఎస్టీలు 3,293, పివిటిజిలు(ఆదివాసి గిరిజనులు) 541 మంది, లబ్దిదారులు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఈ మేరకు లబ్ధిదారులు ఇల్లు పూర్తి చేసుకోవడానికి గ ృహ నిర్మాణ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు ఎమెనిటీస్, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు ఈ విషయాన్ని విస్త ృతంగా లబ్ధిదారులకు అవగాహనపరచి త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయంతో క ృషి చేయాలన్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవడంలో నిధుల మంజూరు కొరకు మధ్యవర్తులు, ఇతరుల మోసపూరిత మాటలు నమ్మరాదని, ఏమైన సమస్యలు ఉన్న యెడల సంబంధిత మండల గ ృహ నిర్మాణ కార్యాలయం, ఎంపిడివో, మున్సిపల్ కమీషనర్లను సంప్రధించాలన్నారు. కావున లబ్దిదారులు అందరు ప్రభుత్వం



అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక లబ్ది సదవకాశాన్ని వినియోగించుకొని తమ సొంత ఇంటికలసాకారం చేసుకోవాలన్నారు. హౌసింగ్ కాలనీవాసులు అంతర్గత రహదారులు నిర్మించాలని జిల్లా కలెక్టర్ వారికి విన్నవించగా సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సదరు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఏలూరు ఆర్డిఓ అచ్యుత్ అంబరీష్, జిల్లా గ ృహనిర్మాణశాఖ అధికారి జి సత్యనారాయణ, డిఈ రమకాంత్, ఎంపిడిఓ అమిలుజామా, వర్క్ఇన్స్పెక్టర్ కె. ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి ఎం శ్రీనివాస్, విఆర్ఓ లు రాంబాబు, శ్రీను, దుర్గారావు తదితరులు ఉన్నారు.



# జిల్లా ప్రజల మనోభావాలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం

## వైయస్సార్ కడప జిల్లాగా పేరు మార్పును హర్షిస్తున్న జిల్లా ప్రజలు

**కడప చీఫ్ బ్యూరో మార్చి 18 పల్లె వెలుగు** వైయస్సార్ జిల్లా పేరు ను వైయస్సార్ కడప జిల్లా గా పేరు మార్చడం పట్ల జిల్లా ప్రజలు హర్షిస్తున్నారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి బి హరి ప్రసాద్ అన్నారు మంగళవారం హరి టవర్స్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా ప్రజల మనోభాలను అర్థం చేసుకొని మంత్రివర్గ సమావేశంలో వైయస్సార్ జిల్లా పేరును వైయస్సార్ కడప జిల్లాగా మారుస్తూ తీసుకుని నిర?యం జిల్లా ప్రజలందరూ హర్షం చేస్తున్నారని గత ప్రభుత్వం ఎంతో చరిత్ర



కలిగిన కడప జిల్లాను వైఎస్ఆర్ జిల్లా గా పేరు మార్చిందని అప్పటినుండి ఎన్నో ఆందోళన చేసామని ఇప్పుడు పేరు మరుస్తూ ప్రభుత్వం నిర?యం తీసుకుందని అందుకు జిల్లా ప్రజల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కూటమి ప్రభుత్వానికి క ృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు కడపకు ఎంతో చరిత్ర ఉందని తిరుమల తొలి గడప కడప అని అంటారని కడప మత సామరస్యానికి ప్రతీక అని అలాంటి కడప పేరును గత ప్రభుత్వం తీసివేసిందని వ్యక్తుల పేర్లు జిల్లాలకు పెట్టడం ప్రజలు వ్యతిరేకించాలని అన్నారు జిల్లాలో కడప దేవుని కడప కడప పెద్ద దర్గా కడప మరియాపురం చర్చి రాష్ట్రంలోనే పేరుపొందినవని అన్నారు కడప జిల్లాలో ఎంతోమంది ప్రముఖులు మేధావులు స్వాతంత్ర సమరయోధులు జన్మించారని అలాంటి కడప జిల్లా పేరును మార్పు చేయడం పట్ల ఆనాడు అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించార నీ కానీ అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని చరిత్ర కలిగిన జిల్లాలకు వ్యక్తుల పేర్లు పెట్టడం సమంజసం కాదని ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జిల్లా పేరును కడప జిల్లా గా మార్చాలని కోరడంతో ప్రభుత్వం నిర?యం తీసుకుందని అన్నారు ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు నాగరాజు గంధం ప్రసాద్ పాల్గొన్నారు

# ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోండి.

## -ఎంపీడీవో మహబూబ్ దౌల

**మహానంది,మార్చి 19 పల్లె వెలుగు :-** మహానంది మండలం గ్రామాల్లోని ఆధార్ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మహబూబ్ దౌల తెలిపారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఈనెల 19,20 తేదీలలో మహానంది గ్రామ సచివాలయం, మహానంది 21 బుక్కాపురం సచివాలయం ,తిమ్మాపురం 22 వ తేదీ సచివాలయం , గాజులపల్లెలో 25,26,27,28 తేదీలలో సీఎస్సీ ఆధార్ సెంటర్ లలో ఆధార్ స్పెషల్ డ్రైవ్ క్యాంప్ నిర్వహిస్తారన్నారు.అప్పుడే పుట్టిన పిల్లలనుండి 6 సంవత్సరాల లోపు చిన్న పిల్లల కొత్త ఆధార్ నమోదు చేసుకోవాలన్నారు.2011 నుండి 2016 వరకు మంజూరు చేసిన ఆధార్ కార్డులకు ఎలాంటి ఆధారాలు లేకుండానే ఆధార్ కార్డులు మంజూరు చేశారని అన్నారు.ఈ కారణంగా ఆధార్ కార్డులను అప్డేట్ చేసుకోవాలని, లేని పక్షంలో ఆధార్ కార్డులు రద్దు అవుతాన్నారు.8 రోజులపాటు ఆయా గ్రామాల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తారని,ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# ఇంట్లో దొంగలు స్వైర విహారం



**చిత్తూరు జిల్లా, బ్యూరోపల్లె వెలుగు మార్చి 18 :** కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలంలోని శెట్టిపల్లి గ్రామం - బందార్లపల్లి గ్రామ మార్గంలో వ్యవసాయ పొలాల వద్ద ఉన్న ఆటో నాగరాజు ఇంట్లో దొంగలు అందిన కాడికి దోచుకెళ్లారు. మార్చి రెండవ తేదీన నాగరాజు కుమార్తెకు వివాహం జరిగింది. ఇంట్లోని బంగారు, వెండి ఆభరణాలతో పాటు వధువుకు చెల్లింపుల ద్వారా వచ్చిన రూ. 3.25 లక్షల నగదును సైతం దొంగలు ఎత్తుకెళ్లారు. బాధితుడు నాగరాజు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# హౌసింగ్ ఇంటి స్థలం కోసం దరఖాస్తులు ఆహ్వానం.

## కమిషనర్ ఎన్.మౌర్య.



**తిరుపతి చీఫ్ బ్యూరో మార్చి 18 పల్లె వెలుగు** తిరుపతి నగరంలో ఇంత వరకు ఎటువంటి హౌసింగ్ స్కీమ్ లో లబ్ధిపొందని అర్హులైన లబ్ధిదారుల నుండి ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం కింద దరఖా సు _లు ఆహ్వానిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిష నర్ ఎన్.మౌర్య మంగళవారం ఒక ప్రకట నలో తెలిపారు. అర్హులైన వారు ఈ నెల 31 వ తేదీలోపు దగ్గరలో ఉన్న వార్డ్ సచి వాల యంలో దరఖాస్తు చేసుకోవాలని తెలి పారు. ఇంతవరకు ఏటువంటి హౌసింగ్ స్కీమ్స్ లో అంటే,టిట్కోహౌసింగ్,నవరత్నా లు హౌసింగ్, దామినేడు, పాడిపేట, బాలాజీ డైరీ, తనపల్లి, విక ృతమాల,తో పాటు ప్రభుత్వ సబ్సిడీ ద్వారా సొంతంగా ఇల్లు నిర్మించికున్న లబ్ధిదారులు కాకుండా, మిగతా వారు అర్హులని తెలిపారు. తిరుపతి నగరంలో అర్హులైన లబ్ధిదారుల నుండి డిమాండ్ సర్వే ద్వారా దరఖా స్తులు ఆహ్వాని స్తున్నామని తెలిపారు, లబ్ధిదారులు మీ దగ్గరలో ఉన్న సంబంధిత వార్డు సచివా లయం లో అమెనిటి సెక్రెటరిని కలసి, లబ్ధిదారుల భార్య, భర్త ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, కులం సర్టిఫికెట్, 3 లక్షల లోపు ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్, తదితర పత్రాలనుసమర్పించి దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ ఆప్రకటనలో తెలిపారు.

# ఒకే ఈతలో 4 మేక పిల్లలకు జన్మనిచ్చిన మేక.



**బేతంచెర్ల మార్చి 18పల్లె వెలుగు.** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం అంబాపురం గ్రామం లో గుమ్మ నాగేష్ కు చెందిన ఒక మే కఒకే ఈతలో నాలుగు మేక పిల్లలకు జన్మనిచ్చింది. సహజంగా మేకలు ఒక ఈతలో ఒకటి లేదా రెండు, లేదంటే,అరుదుగా మూడు పిల్లలకు జన్మనివ్వడం జరుగుతుంది, కానీ విచిత్రంగా ఈ మేక నాలుగు పిల్లలకు జన్మనిచ్చింది. నాలుగు పిల్లలు కూడా ఆరోగ్యంగానే ఉన్నాయి వీటిలో రెండు మగవి, రెండు ఆడ పిల్లలు ఉన్నాయి. వీటిని చూసిన ప్రజలు ఆచ్చర్యం వ్యక్తం చేస్తు, మేకలు 4 పిల్లలలు జన్మించడం ఎప్పుడూ చూడలేదు. కానీ ఈసారి ఈ మేక నాలుగు పిల్లలకు జన్మనివ్వడం సంతోషంగా ఉందని, మేక యజమాని గుమ్మ నాగేష్ మరియు రైతులు, గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లాలో గంజాయి సాగు, మత్తు పదార్థాల సరఫరా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టే విధంగా పటిష'మైన చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు..**జిల్లాలో గంజాయి సాగు, మత్తు పదార్థాల సరఫరా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టే విధంగా పటిష'మైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నార్కోటిక్స్ కో ఆర్డినేషన్ (%చీజూ=ఐ%) సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు.. ముఖ్యంగా యూనివర్సిటీలు, మెడికల్ కళాశాలలు, ఇతర కళాశాలల్లో మత్తు పదార్థాల వినియోగం లేకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఇలాంటివి ఏవైనా జరుగుతుంటే దాచి పెట్టవద్దని, విద్యార్థుల భవిష్యత్తు కు సంబంధించిన అంశమని, వెంటనే పోలీస్ కు సమాచారం అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ప్రతి పాఠశాల, కళాశాలల్లో మత్తు పదార్థాల వినియోగం వల్ల జరిగే అనర్థాలు, టోల్ ఫ్రీ నంబర్ వివరాలతో శాశ్వతంగా ఉండే విధంగా హోర్డింగ్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ డీఈవో ను ఆదేశించారు...పొలాల్లో గంజాయి సాగు గురించి వ్యవసాయ శాఖ అధికారులతో పాటు వీఆర్వో ల ద్వారా సమాచారం తీసుకుని పోలీసు శాఖకు అందించాలని ఆదోని సబ్ కలెక్టర్, ఆర్డీవో లను ఆదేశించారు..ఎక్సైజ్, అటవీ శాఖల అధికారులు కూడా గంజాయి సాగు, మత్తు పదార్థాల వినియోగం పట్ల నిఘా ఉంచాలని ప్రాంతాల్లో కూడా గంజాయి సాగుపై నిఘా ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుండి మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి పాఠశాలల్లో వ్యాస రచన, వక్త ృత్వ పోటీలు, ర్యాలీలు, ప్రతిజ్ఞ ల ద్వారా విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని డీఈవో ను ఆదేశించారు.. ఇందుకు సంబంధించి కార్యాచరణ ప్రణాళికను కూడా రూపొందించుకోవాలని ఎస్పీ డిఈఓ కు సూచించారు. మిరప పంట మధ్యలో గంజాయి సాగు చేసే అవకాశం ఉన్నందున వ్యవసాయ శాఖ వారు రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు గంజాయి సాగు చట్టపరంగా నేరం అనే విషయం పూర్తిగా అర్థమయ్యేలా వివరించాలని ఎస్పీ జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి సూచించారు. కర్నూలు నగరంలో ఉన్న వార్డు సెక్రటేరియట్ లు వచ్చే ఫిర్యాదులను పోలీస్ శాఖకు అందించేలా అడ్మిన్ సెక్రటరీకి తగిన ఆదేశాలు జారీ చేయాలని ఎస్పీ అడిషనల్ మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. బస్సులు, రైళ్ళ ద్వారా వీటి రవాణాను పూర్తిగా అరికట్టేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సంబంధిత అధికారులను ఆదేశించారు.. ఈ అంశంపై డ్రైవర్లు, కండక్టర్లకు అవగాహన కల్పించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. మత్తు పదార్థాల వినియోగానికి పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ పి పేర్కొన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ పాల్, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, అదనపు మున్సిపల్ కమీషనర్ ఆర్జీవి క ృష?, ఎక్సైజ్ సూపరిన్టెండెంట్ సుధీర్ కుమార్, పాల్గొన్నారు.



# రహదారుల్లో ప్రమాదాలు జరగకుండా పటిష‘మైన చర్యలు తీసుకోవాలి



## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు..** రహదారుల్లో ప్రమాదాలు జరగకుండా పటిష‘మైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు..

మంగళవారం కలెక్టరేట్ మినీ కానారేన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం, వాహనాలను ఓవర్ టేక్ చేయడం, హెల్మెట్ ధరించకపోవడం వంటి కారణాలతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, రహదారి నియమాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని, వాహన దారులు హెల్మెట్ ధరించేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముందుగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల్లో తప్పనిసరిగా హెల్మెట్ వాడేలా "నో హెల్మెట్ - నో ఎంట్రీ" అనే బ్యానర్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఎల్లమ్మ తల్లి గుడి దగ్గర బ్రిడ్జి వర్క్ పూర్తి చేశారని, బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు కు సంబంధించి నేషనల్ హైవే అధికారులతో సమీక్ష నిర్వహించుకుని త్వరితగతిన భూసేకరణను పూర్తి చేయాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను ఆదేశించారు... అదే విధంగా వచ్చే సమావేశం నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎన్హెచ్ అధికారులను ఆదేశించారు...కిడ్స్ వరల్డ్ నుండి రాజ్ విహార్ సర్కిల్ వరకు ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను వచ్చే సమావేశం నాటికి సమర్పించాలని కలెక్టర్ కర్నూలు నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ ను ఆదేశించారు.. పెద్దపాడు నుండి హైదరాబాద్ ఎన్హెచ్ కు లింక్ చేస్తూ ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటుకు సంబంధించి ఎన్హెచ్, ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖల అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి నివేదిక అందచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల కర్నూలు నగరంలో ట్రాఫిక్ రద్దీ చాలా తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు.. బళ్లారి చౌరస్తా వద్ద ఉన్న ఆంజనేయ స్వామి గుడి దగ్గర ఫ్రీ లెఫ్ట్ కు సంబంధించి, బస్ స్టాండ్ నుండి బెంగళూర్ రోడ్ కు వెళ్ళ వాహనాల కోసం ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ప్రభుత్వ సర్వజన వైద్యశాల బయట ట్రాఫిక్ రద్దీ తగ్గించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ను ఆదేశించారు.. నగరంలో 156 సీసీ కెమెరా లకు గాను 135 కెమెరా లను ఇన్స్టాల్ చేశారని, మరో 21 సీసీ కెమెరా లకు సంబంధించిన లొకేషన్ లలో కూడా ఏర్పాటు చేసే విధంగా



చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ అదనపు కమిషనర్ ను ఆదేశించారు...హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించి నష్ట పరిహారం మంజూరు పెండింగ్ లో లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిటీసి, కర్నూలు ఆర్డీవో ను ఆదేశించారు.. ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ప్రజలు హెల్మెట్ ను ఉపయోగించేలా అవగాహన కల్పించడంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో, పెట్రోల్ షాపు లలో నో హెల్మెట్ - నో ఎంట్రీ అని బ్యానర్ లను ఏర్పాటు చేయాలన్నారు..గ్రామాల నుండి హైవే కి కనెక్ట్ అయ్యే అప్రోచ్ రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్ లు ఎక్కడ ఏర్పాటు చేయాలనే వివరాలు ఇచ్చామని, ఆ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, డిటిసి శాంతకుమారి, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఏవో సింధు సుబ్రమణ్యం, నేషనల్ హైవే పిడి లు, తదితరులు పాల్గొన్నారు..

# మెగా రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయండి డివైఎఫ్ఐ

**పల్లె వెలుగు మార్చి 18** న ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల వర్ధంతిని పురస్కరించుకొని ఈనెల 21న శుక్రవారం నాడు జమ్మలమడుగు లోని ప్రభుత్వ ఆసుపత్రి నందు మెగా రక్తదానం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు మంగళవారం రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను జమ్మల మడుగు ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ రఫిక్ పాషా గారు కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందరరేగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంటు రఫిక్ పాషా గారు మాట్లాడుతూ %ణ్ఖీ×% వారు ప్రముఖుల జయంతులు,వర్ధంతులను పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు.ప్రతి ఒక్కరూ ఇటువంటి మంచి కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి వీరణాల.శివకుమార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయస్సులోనే ఉరికంబాన్ని ముద్దాడిన వీరులు భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ లు అన్నారు. వీరి త్యాగాల స్పూర్తితో యువత బాటలు వేయాలని కోరారు. అందులో భాగంగా త్యాగధనుల వర్ధంతిలా సందరరేగా శుక్రవారం నాడు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని యువత ప్రస్తుత ధరలో రక్తమందట ఎంతోమంది ప్రాణాపాయ స్థితిలో ప్రాణాల పోగొట్టుకున్నారు అన్నారు. అటువంటి వాళ్లకు రక్త దానం చేయడం వల్ల ఎంతోమందికి ప్రాణదాతలుగా నిలిచే అవకాశం ఉందన్నారు. కావున మెగా రక్తదాన




శిబిరంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్ సురేంద్ర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సురేంద్ర డివైఎఫ్ఐ నాయకులు జగన్ రాఘవేంద్ర పాల్గొన్నారు.

# గీతాశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ, పీజీ కళాశాలపై చర్యలు తీసుకోవాలని




## విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన

**ప్రొద్దుటూరు పల్లె వెలుగు మార్చి 18** ప్రొద్దుటూరు పట్టణంలోని శ్రీక ృష? గీతాశ్రమం నందు నకిలీ అగ్రిమెంట్లతో 99 సంవత్సరాలకు గంగాధర గిరి స్వామి సంతకం తో తప్పుడు రిజిస్టర్ పొంది యూనివర్సిటీ అధికారులను జిల్లా అధికారులను కళాశాలల ఆర్జెడి కార్యాలయ సిబ్బందిని మోసపూరితంగా బురిడీ కొట్టించి ఈరోజు అటానమస్ కాలేజీ గా న్యాక్ గుర్తింపుతో విద్యార్థులను అధిక ఫీజులతో ఇబ్బందులు గురించడం జరుగుతోంది ఈ విషయం పైన విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక తాసిల్దార్ కార్యాలయం నందు అక్రమ కాలేజీ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి యువజన ప్రజాసంఘాల నాయకులు గడ్డం నరసింహులు మాదిగ,జగదీష్,జయరాజ్, బయన్న,ప్రతాప్ రెడ్డిలు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ హోదాలో హరి నారాయణ గారు అనేక విధాలుగా ఆశ్రమ ఆస్తులను తన సొంత ఆస్తులుగా భావిస్తూ బాడిగ బిల్డింగ్ అయితే తన సొంత బిల్డింగ్ గా భావించుకొని ఏ అధికార పార్టీ ఉంటే ఆ అధికార పార్టీతో పొత్తు పెట్టుకుని మంత్రుల పేర్లు ఎమ్మెల్యేల పేర్లతో ప్రజాసంఘాలను విద్యార్థి యువజన సంఘాలను పై సంఘటనపై అడుగుతే విద్యార్థుల పట్ల న్యాయం చేయాలని సంఘాలుగా అడుగుతే వారిపై పోలీసు అధికారులకు ఫిర్యాదు చేస్తామని జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని భయభ్రాంతులకు గురిచేస్తూ బెదిరింపులకు పాల్పడడం జరుగుతోంది దొంగ అగ్రిమెంట్లతో ఎటువంటి నిబంధనలు పాటించకుండా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ఈయనపై రాష్ట్ర జిల్లా యూనివర్సిటీ అధికారులు గానీ జిల్లా పోలీస్ అధికారులు గానీ ఉన్నత విద్యాశాఖ అధికారులు కానీ చర్యలు తీసుకోలేదని బాడుగ యూజీసీ నామ్స్ ప్రకారము బాడుగ బిల్డింగులకు న్యాక్ గుర్తింపు గానీ అటానమస్ కాలేజీ గాని పర్మిషన్ ఇవ్వరు అలాంటిది గత ప్రభుత్వం హయాంలో వైవియు యూనివర్సిటీ పాలకమండలి సభ్యునిగా కొనసాగుతూ అతని హోదాలో తప్పుడు సర్టిఫికెట్లతో గుర్తింపు తెచ్చుకోవడం జరిగింది యు జి సి ఢిల్లీ అధికారులు ప్రొద్దుటూరుకు ఆ కళాశాల న్యాక్ సంబంధించి ఎంక్వయిరీ వస్తే మీడియా వారు పోయి అడుగుతే వారిని బైటికి గెంటేసిన సంఘటనలు కూడా చాలా ఉన్నాయి అలాగే ఫీజు రియంబర్స్మెంట్ కుంభకోణంలో ఈయన పాత్ర దండిగా ఉందని సబ్ రిజిస్టర్ కార్యాలయం ప్రొద్దుటూరు వారిని బురిడీ కొట్టించి నకిలీ పత్రాలను స ృష్టించిన సంఘటన ప్రొద్దుటూరు టూ టౌన్ పట్టణంలో లోని పోలీస్ స్టేషన్ నందు సబ్ రిజిస్టర్ కేసు నమోదు చేసిన ఘటనలు తప్పుడు పత్రాలు స ృష్టించిన సంఘటనల గురించి ఇప్పటికీ కేసు వాయిదాలకు తిరగడం జరుగుతా ఉంది అలాగే విద్యార్థుల కు ఒక ఫీజుతో అడ్మిషన్ చేసుకొని మరొక ఫీజులను రాబట్టడం జరుగుతోంది అలాగే విద్యార్థులు ఫీజు కట్టలేని పక్షంలో వారి సర్టిఫికెట్లను ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం జరుగుతా ఉంది కావున రెవెన్యూ అధికారులు ఇవి గమనించి తక్షణమే ఆ కళాశాలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులను మోసం చేస్తున్నందుకు ప్రభుత్వాన్ని తప్పుడు దారి పట్టించినందుకు తక్షణమే కరస్పాండెంట్ ను అరెస్టు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని అతని భారీ నుండి విద్యార్థులను కాపాడాలని విద్యార్థి యువజన ప్రయాసంఘాలుగా ఈ ప్రభుత్వాన్ని కొరాత ఉన్నాం లేనిపక్షంలో పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్త ఉద్యమాలకు పిలుపునిస్తామని తెలియజేశారు

# సైబర్ నేర దారియాప్తులో సాంకేతిక నేపుణ్య మే ముఖ్యం జిల్లా ఎస్పీ జగదీష్



**అనంతపురం అర్బన్ మార్చి 18 పల్లె వెలుగు** సైబర్ నేరాల దర్యాప్తులో సాంకేతిక నైపుణ్యమే కీలకమని జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్ కానారేన్స్ హాల్లో జిల్లాలోని పోలీస్ అధికారులకు సైబర్, ఇతర నేరాలలో టెక్నికల్ ఇన్వెస్టిగేషన్ పై వర్క్ షాప్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి వచ్చిన సైబర్ ఎక్స్పర్ట్ రామాంజనేయ చేత సైబర్ నియరాలపై పాటించవలసిన మెలకులపై అవగాహన కల్పించారు. కేసు చేదనలో ప్రతి అంశాన్ని కీలకంగా తీసుకోవాలన్నారు.

**రేపు తెలంగాణ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న మల్లు భట్టి విక్రమార్క**

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క రేపు అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఉదయం 11.14 గంటలకు శాసనసభలో భట్టి విక్రమార్క, శాసనమండలిలో మంత్రి శ్రీధర్ బాబు బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.

# పార్కు స్థలాల్లో హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

## నగరపాలక సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్

**కర్నూలు పల్లె వెలుగు** నగరంలో కమిషనర్ ఆదేశాల మేరకు పార్కు స్థలాలకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు నగరపాలక సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్ వెల్లడించారు. మంగళవారం నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీలో యల్.పి. నెంబర్ 116/89 నందు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు సిటి ప్లానర్ తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. పార్కు స్థలాలను ఎవరైనా అన్యాక్రాంతం చేయాలని చూస్తే, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.




# పూజారపల్లి చంద్రప్ప మ ృతి పార్టీకి తీరని లోటు: తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి

**మడకశిర/గుడిబండ పల్లె వెలుగు మార్చి 18:** మడకశిర నియోజకవర్గం గుడిబండ మండల పరిధిలోని సోమవారం రోజు సాయంకాలం 5 గంటల సమయంలో పూజారిపల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చంద్రప్ప చింత చెట్టు ఎక్కి చింతపండు పీకుతుండగా అకస్మాత్తుగా కాలుజారి కిందపడి చనిపోయారు. విషయం తెలుసుకున్న టిడిపిరాష్ట్ర కార్యదర్శి మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ మూర్తి అక్కడికి చేరుకొని నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాల అండగా ఉంటామని ధైర్యం చెప్పడం జరిగింది. వారి వెంట డాక్టర్ సెల్ క ృష?మూర్తి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# తిమ్మాపురం ఏపీ మోడల్ స్కూల్లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం



**మహానంది మార్చి 18 పల్లె వెలుగు:-** మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల అయినట్లు ప్రిన్సిపల్ కే.లక్ష్మణరావు తెలిపారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఎంపీసీ,బైపీసీ,ఎంఈసీ,సీఈసీ గ్రూపులకు ప్రతి గ్రూపునకు 40 సీట్ల చొప్పున రూల్ ఆఫ్ రిజర్వేషన్,పదవ తరగతి మార్కుల మెరిట్ ఆధారంగా ప్రవేశాలు కల్పించనున్నట్లు తెలిపారు.ఈనెల 18 నుంచి మే 22 వరకు ఓసి,బీసీ మరియు ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు రూ.200, ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు రూ.150 లు చెల్లించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ప్రవేశం పొందిన వారికి రెండు సంవత్సరాల ఇంటర్ విద్యతోపాటు,వ ృత్తి విద్యను కూడా పూర్తి ఉచితంగా పొందవచ్చని తెలిపారు.మరిన్ని వివరాల కొరకు 9492406058 మరియు 9502429106 నెంబర్లను సంప్రదించవచ్చు అన్నారు.

# భవనాసి నదిపై బ్రిడ్జి నిర్మించాలి-సిపిఎం




**పాములపాడు మార్చి 18 పల్లె వెలుగు** ప్రజా చైతన్య యాత్ర లో భాగంగా సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు మండల పరిధిలోని ఇస్కాల గ్రామంలో ఎస్సీ కాలనీ బీసీ కాలనీలో సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది ప్రధానంగా కంబాలపల్లె భవనాసి నందుల దగ్గర బ్రిడ్జి ఏర్పాటు చేయాలని ఎస్సీ కాలనీ నుంచి హైస్కూల్ వరకు సిసి రోడ్డు వేయాలని వారి ద ృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డి సోమన్న మండల కమిటీ సభ్యులు టి వెంకటేశ్వరావు ఏసేపు ఎం సురేష్ జయరాజు రంగస్వామి గ్రామస్తులు మేకల దుబ్బన్న తదితరులు పాల్గొన్నారు ఈ సమస్యలపై రానున్నటువంటి రోజుల్లో సిపిఎం పార్టీ అనేక పోరాటాలు చేయడం జరుగుతుంది ఈ పోరాటాలకు గ్రామస్తులు కలిసి వచ్చి ఆ సమస్యల పరిష్కారం కొరకు పాటుపడతారని కోరడమైనది

# బాల సంజీవిని పౌష్టికాహారం కిట్లు బాలికలకు,గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పంపిణీ చేసిన సర్పంచ్



**పాములపాడు, మార్చి 18 పల్లె వెలుగు-** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో ఉన్న అన్ని అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు,బాలికలకు ప్రభుత్వం పంపిణీ చేసిన బాల సంజీవిని పౌష్టికాహార కిట్లను గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందరరేగా వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల సంజీవిని పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఇందులో భాగంగానే ఈరోజు అన్ని అంగన్వాడి కేంద్రాల పరిధిలోని గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, బాలికలకు ఎండు ద్రాక్ష, గట్టాల చిక్కీలు, బెల్లం, ఖర్జూరపండ్లు, బియ్యం, గుడ్లు, అటుకులు, రాగి పిండి, నూనె, జొన్నపిండి, వంటి పదార్థాలతో కూడిన సంపూర? పోషక కిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే ఈ మంచి ప్రోటీన్లతో కూడిన పదార్థాలను ఎప్పటికప్పుడు తిని మంచి ఆరోగ్యంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ అన్ని రకాల పోషక పదార్థాలను తిన్నప్పుడే మనిషికి రోగనిరోధశక్తి పెరిగి ఎటువంటి రోగాలు వచ్చిన కూడా తట్టుకునే శక్తి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వేంపెంట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అంగన్వాడి కేంద్రాల వర్కర్లు నాగమణి బాయి, భాగ్యలక్ష్మి, పద్మావతమ్మ, రహమత్ బి, వెంకటేశ్వరమ్మ, తదితర వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

# బేతంచెర్ల మండలం లోని గ్రామాల్లో పొలం పిలుస్తోంది.



**బేతంచెర్ల మార్చి 18(పల్లె వెలుగు )** బేతంచెర్ల మండల పరిధిలో ఉన్న గొరుమానుకొండ మరియు కొలుముల పల్లె గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగిందని బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్ కుమార్ మంగళవారం ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రైతులకు వ్యవసాయ శాఖ లో జరుగుతున్న కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది.ప్రతి రైతు కూడా విశిష్ట సంఖ్య పొందాలి అని చెప్పడం జరిగింది. గ్రామం లో వేసే ప్రధాన పంటలైన కంది మరియు పత్తి గురించి వివరించడం జరిగింది మరియు ఈ వేసవి లో చేపట్ట వలసిన వ్యవసాయ పనుల గురించి వివరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎఈవోలు మధు మరియు మహమ్మద్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సురేష్ మరియు ఎంపీఈవో తైశీన్ బేగంతదితరులు పాల్గొన్నారు.



# ఏపీ బిజెపి యువ మోర్చ రథ సారథి మిట్ట వంశీ అన్నకు పుట్టిన రోజు శుభాకాంక్షలు



## కొట్టె మల్లికార్జున కాపు యువ నేత , బిజెపి యువ మోర్చ నాయకులు

**కర్నూలు పల్లె వెలుగు**... ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో అతి తక్కువ వయసులో బిజెపి యువ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా మరియు యువ మోర్చ అధ్యక్షులుగా ఎన్నిక అయి చరిత్ర సృష్టించిన మిట్ట వంశీ అన్నకు బిజెపి యువ మోర్చ నాయకులు, పూర్వ సివిల్స్ విద్యార్థి మరియు కాపు యువ నేత కొట్టె మల్లికార్జున పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియచేసారు. బిజెపి యువ మోర్చ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో భారత ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి వర్యులు అమిత్ షా, ఏపీ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి , వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సత్యకుమార్ అన్న మరియు యువ మోర్చ రథ సారథి మిట్ట వంశీ అన్న నేతృత్వంలో ప్రజా సంక్షేమం కోసం, ప్రజా సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తున్నాం అని మీడియాకు తెలిపారు.అదే విధంగా ఎంతో మంది యువతకు,బిజెపి యువ మోర్చనాయకులకు ఆదర్శనీయం అయిన మిట్ట వంశీ అన్న నేతృత్వంలో బిజెపి యువ మోర్చ నాయకులుగా ప్రజా సంక్షేమం కోసం కృషి చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నాను. గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం హయాంలో యువ మోర్చ రథ సారథి మిట్ట వంశీ అన్న నేతృత్వంలో విద్యా , ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం , హిందూ దేవుళ్ళ ఆలయాలపై జరిగిన దాడులపై ఎన్నో ఉద్యమాలు చేశామని పేర్కొన్నారు. ముఖ్యంగా 2024ఎన్నికల ముందు మోడీ జీ పిలుపు మేరకు వన్ నేషన్ వన్ ఎలక్షన్ కు మద్దతు తెలుపుతూ నా మొదటి ఓటు నరేంద్ర మోడీజీ మరియు నా మొదటి ఓటు భారతదేశం అభివృద్ధి కోసం అనే కార్యక్రమంను మిట్ట వంశీ అన్న నేతృత్వంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా



మరియు నంద్యాల జిల్లా మరియు డోన్ అసెంబ్లీలో విజయవంతంగా పూర్తి చేసి మూడవ సారి కేంద్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడానికి మోడీ జీ మూడవ సారి ప్రధాని అవ్వడానికి యువత అంత మూకుమ్మడిగా కృషి చేశారని మీడియాతో తెలిపారు. ప్రస్తుతం కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పేద, మధ్య తరగతి ప్రజలకు అందరికీ అందేవిధంగా మిట్ట వంశీ అన్న నేతృత్వంలో యువ మోర్చ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు అందరం కృషి చేస్తామని బిజెపి యువ మోర్చ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో పేర్కొనడం జరిగింది.

# అభివృద్ధి నిరోధకులు తెలుగు ప్రజల ద్రోహులు జగన్, కెసిఆర్.

## మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి.

**నందికొట్కూరు మార్చి 18( పల్లె వెలుగు )** ప్రజల సంక్షేమం పట్టకుండా, రాష్ట్రాల అభివృద్ధిని దిగదార్చి తెలుగు ప్రజల ద్రోహులుగా నిలిచింది ముఖ్యమంత్రు లలో ఎవరైనా ఉన్నారు అంటే అది ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ లు మాత్రమే నని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి విమర్శించారు. మంగళవారం పట్టణంలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తన స్వగృహంలో బండ ఆత్మకూరు మండలం కొత్తపల్లి మండలాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు ప్రభుత్వం నుండి మంజూరు అయిన చెక్కులను బాధితులకు అందజేశారు. అనంతరం తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలపై పాత్రికేయుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్,జగన్ లకు సంక్షేమం అభివృద్ధి పై చిత్తశుద్ధి లేకపోవడమే నేడు తెలుగు రాష్ట్రాలు అప్పుల రాష్ట్రాలుగా మారిన దుస్థితి ఏర్పడిందని ఆరోపించారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణను అన్ని రకాలుగా అభివృద్ధి పరిచిన సమర్థుడు చంద్రబాబు నాయుడు అని దేశంలోని ప్రజలందరికి తెలుసునన్నారు. రాష్ట్ర విడిపోయాక బాగుపడింది ప్రజలు కాదని మాజీ ముఖ్యమంత్రిలు జగన్మోహన్ రెడ్డి కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నేడు ఏపీలో కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుంటే ఓర్వలేని వైసీపీ నాయకులు జీరి?ంచుకోలేక



ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరి కాదని హెచ్చరించారు. అభివృద్ధి మాంత్రికుడు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పరితపించే ప్రజా నాయకుడు సీఎం నారా చంద్రబాబునాయుడు పై ప్రజలకు విశ్వాసం నమ్మకం పెరిగి అధికారం కట్టబెట్టడంతో ఆ క్రమంలోనే ప్రజలను దోపిడీకి గురిచేసిన వంచకులుగా ఉన్న వైసీపీ నాయకులు జగన్మోహన్ రెడ్డిని ప్రతిపక్ష హోదా లేకుండా ఓటుతో బుద్ధి చెప్పిన వారి తీరు లో ఎలాంటి విచారకరమన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు సాగుతున్న తీరు ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కి నిదర్శనం అన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. కెసిఆర్ జగన్ ఇద్దరు దొందు దొందేనని రెండు తెలుగు రాష్ట్రాలను సర్వనాశనం చేయడమేనని అలాంటి వారిని ప్రజలు ఎన్నటికీ క్షమించారని వారి తీరు మార్చుకోవాలని హితవు పలికారు. అనంతరం రాష్ట్రంలో అమలవుతున్న సీఎం సహాయ నిధి పథకం బడుగు బలహీన వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సిపిస్తుల కోసం అందుతున్న గొప్ప వరం లాంటిదని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగేశ్వరరావు సుధాకర్ రెడ్డి, గూడూరు రవికుమార్ రెడ్డి, లక్ష్మాపురం సురేష్ రెడ్డి, శేఖర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో 24 గంటలు మూడులైన్ల విద్యుత్ సరఫర



**కొత్తపల్లి:( పల్లె వెలుగు )** గ్రామాలలో 24 గంటల పాటు మూడులైన్ల విద్యుత్ సరఫర చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్ శాఖ నంద్యాల జిల్లా ఎస్ఈ సుధాకర్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని గోకవరం విద్యుత్ సబ్ స్టేషన్ నందు 3 పేస్ చార్జింగ్ యూనిట్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల్లో 9 గంటల 3పేస్ విద్యుత్ సరఫరాను 24 గంటలు అందించేందుకు కృషి చేస్తున్నాయన్నారు. అందులో భాగంగానే ఆర్డీఎస్ఎస్ స్కీం క్రింద గోకవరం 33బై11 కేవీ సబ్బే స్టేషన్ నుంచి గోకవరం గ్రామానికి 24 గంటలు 3 పేస్ సప్లై 11 కేవీ గోకవరం ఫీడర్ ద్వారా టెక్నికల్ చార్జింగ్ యూనిట్ను ప్రారంభించామన్నారు. ఇదే స్కీం ద్వారా నంద్యాల జిల్లాలో 249 పీడర్లకు దశల వారిగా 24 గంటలు 3 పేస్ విద్యుత్ సరఫరా ఇవ్వనున్నామన్నారు. గ్రామ ప్రజలకు త్రాగునీరు, కొత్తపరిశ్రమలు రావాడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా విద్యుత్ శాఖ ఈఈ శ్రీనివాసులు, ఆత్మకూరు ఈఈ జయశంకర్, ఆత్మకూరు, నంద్యాల డీఈఈలు రామసుబ్రమణ్యం, రంగస్వామి, ఆత్మకూరు, నంద్యాల ఏఈలు అబ్దుల్ అబీద్, క్రిష?మూర్తి, విద్యుత్ శాఖ సిబ్బంది. పాల్గొన్నారు.



## నేడు లక్ష్మి నరసింహస్వామి మరియు భూతప్పసేవ జాత్రా మహోత్సవం

### జనసేన నాయకుల ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం




**మడకశిర/రొళ్ల పల్లె వెలుగు మార్చి 18:** మడకశిర నియోజకవర్గం రొల్ల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి మరియు భూతప్ప సేవ జాతర మహోత్సవంలో భాగంగా జనసేన పార్టీ తరపున, మడకశిర నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త టి రంగస్వామి మరియు తోటి జనసేన నాయకుల ఆధ్వర్యంలో డొక్క సీతమ్మ అన్నదాన కార్యక్రమాన్ని ఉదయం 8.00 గంటలకు రోళ్ళ మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ దగ్గర నిర్వహిస్తున్నామని, కావున మడకశిర నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు టౌన్ అధ్యక్షులు ఐటి వింగ్ నాయకులు జిల్లా కార్యదర్శులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

## శ్రీహరి సంకీర్తన కళాకారులను సన్మానించిన ప్రధాన అర్చకులు క్రీడాంబి వేణుగోపాలన్

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 18 పల్లె వెలుగు** సుప్రసిద్ధ శ్రీ అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల అనంతరం జరిగే తెప్పోత్సవం కార్యక్రమానికి విజయనగరం జిల్లాకు చెందిన శ్రీహరి సంకీర్తన జూరి సంస్థకు చెందిన కళాకారులు అన్నమాచార్య కీర్తనలు చాలా చక్కగా గానం చేశారు అన్నమయ్య కీర్తనలనువిన్న భక్తులందరూ మంత్రముగ్ధులై అలరించారు. ఈ సందర్భంగా కళాకారుల గురువు వెంకట్రావును అహోబిలం దేవస్థానం ప్రధాన అర్చకులు కళాకారులను అభినందించి ప్రత్యేకంగా కళాకారుల గురువు వెంకట్రావును స్వామి వారి చిత్రపటం షీల్డ్‌తో శాలువలుతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గురువు వెంకట్రావు మాట్లాడుతూ విజయనగరం జిల్లా నుండి అహోబిలం లక్ష్మీ నరసింహ క్షేత్రానికి బ్రహ్మోత్సవాలకు ఇక్కడ అన్నమయ్య కీర్తనలను పాడి వినిపించడం లక్ష్మీనరసింహస్వామి కరుణాకటాక్షాల దీవెనలు మాకు ఉండడంతో ఇక్కడికి వచ్చి కీర్తనలను గానం చేయడంసంతోషాన్నిచ్చిందని అన్నారు. విజయనగరం జిల్లా వాసులమైన మాకు అహోబిల క్షేత్రం గురించి తెలియదని భాచాపురం చెందిన అన్యెం ఓబుల్ రెడ్డి పరిచయాలతో అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల గురించి తెలిపారని స్వామి వారి సన్నిధిలో కీర్తనలను పాడే అదృష్టం అలాగే లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు తదితరులు మంచి ప్రోత్సాహాన్ని ఇచ్చి తోడ్పాటు అందించారని అహోబిలం క్షేత్రం స్వామి వారిని దర్శించుకునే భాగ్యం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో అన్నెం ఓబుల రెడ్డి ప్రసాదు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా జ్యోతిబాపూలే ఆంధ్ర ప్రదేశ్ వెనకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాలలో అడ్మిషన్ తేదీ బుడగింపు

**మడకశిర పల్లె వెలుగు మార్చి 18:**మహాత్మా జ్యోతిబాపూలే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ 2025-2026 విద్య సంవత్సరం నకు గాను జూనియర్ ఇంటర్మీడియట్, ఐదవ తరగతి సవరణ ప్రకటన తేది 10.02.25 అడ్మిషన్ కొరకు ఇచ్చిన ప్రకటనలో దిగువ సవరణలు చేయడమైందని శ్రీ సత్యసాయి జిల్లా మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల కన్వీనర్ ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు. వారు మాట్లాడుతూ జూనియర్ ఇంటర్మీడియట్, ఐదవ తరగతి మరియు బ్యాక్ లాక్ అడ్మిషన్ల కొరకు దరఖాస్తు సమర్పించుటకు 25.03.26 వరకు పొడిగించడం జరిగిందన్నారు. అలానే జూనియర్ ఇంటర్మీడియట్ లో ప్రవేశ పరీక్ష 04-05-2026 కు మార్పు జరిగిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పూర్తి వివరాలకు ఆన్లైన్ నందు వెబ్సైట్ ద్వారా తెలుసుకోగలరని కన్వీనర్ ప్రిన్సిపాల్ రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ 2025-2026 విద్య సంవత్సరం నకు గాను జూనియర్ ఇంటర్మీడియట్, ఐదవ తరగతి సవరణ ప్రకటన తేది 10.02.25 అడ్మిషన్ కొరకు ఇచ్చిన ప్రకటనలో దిగువ సవరణలు చేయడమైనదని శ్రీ సత్యసాయి జిల్లా మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల కన్వీనర్ ప్రిన్సిపాల్ శ్రీమతి రమాదేవి గారు తెలిపారు.

1. జూనియర్ ఇంటర్మీడియట్ , ఐదవ తరగతి మరియు బ్యాక్ లాక్ అడ్మిషన్ల కొరకు దరఖాస్తు సమర్పించుటకు 25.03.25 వరకు పొడిగించడం అయినది
2. జూనియర్ ఇంటర్మీడియట్ లో ప్రవేశ పరీక్ష 4 .5. 2025 కు మార్పు జరిగిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పూర్తి వివరాలకు ఆన్లైన్ నందువెబ్సైట్ ద్వారా తెలుసుకోగలరని కన్వీనర్ ప్రిన్సిపాల్ గారు ఒక ప్రకటనలో తెలిపారు



## అమ్మవారికి వెండి త్రిశూలం బహూకరణ



**పల్లె వెలుగు గడివేముల** మండల కేంద్రమైన గడివేములలో వెలసిన శ్రీ మూల పెద్దమ్మ అమ్మవారికి రూ 70,000 విలువ చేసే వెండి త్రిశూలాన్ని గడివేముల కు చెందిన బండల దుకాణం యజమాని దేవమాడ ఎల్లనాగన్న,భూలక్ష్మీ దంపతులు బహుకరించినట్లు ఆలయ ఈవో రామలింగారెడ్డి తెలిపారు. మిడుతూరు మండలం పీరు సాహెబ్ పేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కీర్తిశేషులు దేవమడ లక్ష్మన్న కుమారుడైన ఎల్ల నాగన్న,భూలక్ష్మి దంపతులు అమ్మవారి కి రూ 70 వేల విలువచేసే వెండి త్రిశూలం బహుకరించి మొక్కు తీర్చుకున్న అనంతరం ఆలయ నూతన కమిటీ చైర్మన్ దేశం రమణారెడ్డి,నరేంద్ర రెడ్డిలు మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి రామలింగారెడ్డి ఆలయ సిబ్బంది రామ సుబ్బయ్యలు అమ్మవారికి వెండి త్రిశూలానికి బహుకరించిన బండల డిపో నాగన్న దంపతులకు శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో శ్రీ మూల పెద్దమ్మ ఆలయ కమిటీ చైర్మన్ దేశం రమణారెడ్డి,దేశం నరేంద్ర రెడ్డి,మిడుతూరు మండల మాజీ జడ్పిటిసి సభ్యులు దేవమడ జయమ్మ,టిడిపి బీసీ సంఘం నాయకులు దేవామడ జయరాముడు,పెద్ద నాగస్వామి మరియు కుటుంబ సభ్యుల తోపాటు ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## అధునాతన స్కానర్లు మంజూరు ఎంపీ.డీ.ఓ .సి.శివ మల్లేశ్వరప్ప.



**శిరివెళ్ల ( పల్లె వెలుగు ):** సిరివెళ్ల మండల పరిధిలోని ఆయా గ్రామ వార్డు సచివాలయ లకు అధునాతన టెక్నాలజీతో కూడిన స్కానర్లు మంజూరు అయినట్లు ఎంపీడీవో.సి. శివమల్లేశ్వరప్ప పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన పలు సర్వేలు పెన్షన్ల పంపిణీ వంటి కార్యక్రమాలు వేగవంతంగా నిర్వహించేందుకుగాను బోయలకుంట సచివాలయం కు కు 10 చెన్నూరుకు 10 గంగవరం కు 6 గుండంపాడు కు 7 గుంప్రమానుదిన్నే కు 10 జినేపల్లెకు 7 కోటపాడుకు 10 మహాదేవపురం కు 9 శిరివెళ్ల -1 కు 8 శిరివెళ్ల -2 కు 6 శిరివెళ్ల 3,7 శిరివెళ్ల -4,8 యర్రగుంట్ల -1 9 యార్రగుంట్ల-2 కు 10 గోవిందపల్లె -1 కు 10, గోవింద పల్లె సచివాలయం 2 కు 9 మొత్తం 136 ప్రభుత్వం నుండి మంజూరు కాగా ఆయా గ్రామ వార్డు సచివాలయ కార్యదర్శులకు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో సిసి మల్లేశ్వరప్ప పేర్కొన్నారు విధి నిర్వహణలో నిర్వహించే సర్వేలు,ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ఈ నూతన టెక్నాలజీ గల స్కానర్లు వేగవంతంగా పని చేయనున్నట్లు ఎంపిడిఒ తెలిపారు.

## శ్రీ మద్దులేటీ స్వామి దేవాలయంలో స్వాతి నక్షత్ర వేడుకలు.



**బేతంచెర్ల మార్చి 18( పల్లె వెలుగు ).** బేతంచెర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం గ్రామ పొలిమేరలలో కొలువై ఉన్న ప్రముఖ వైష?వ క్షేత్రం లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవమగు శ్రీ మద్దులేటీ స్వామి శ్రీ మాహాలక్ష్మమ్మ కొలువు దీరిన శ్రీ మద్దులేటీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో మంగళవారం స్వాతి నక్షత్ర వేడుకలలో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత మద్దులేటీ నరసింహ స్వామి వారికి ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో, ఆలయ సిబ్బందితో కలిసి సహస్ర దీపాలంకరణసేవా,పల్లకి సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఉపకమిషనర్ మరియు శ్రీ మద్దులేటీ దేవ స్థానం ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు తెలియ జేశారు



## జర్నలిస్ట్ శేఖర్ శర్మ గారి కుమారుడు కార్తీక్ వివాహా రిసిప్షన్ కు హాజరైన కె సి కెనాల్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి

**పల్లె వెలుగు వెలుగోడు :** నంద్యాల పట్టణంలో ఆర్కే ఫంక్షన్ హాల్ నందు జర్నలిస్ట్ శేఖర్ శర్మ గారి కుమారుడు కార్తీక్ వివాహా రిసిప్షన్ కు హాజరైన కె సి కెనాల్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి , సీనియర్ జర్నలిస్టు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘు రాముడు యాదవ్ , జర్నలిస్ట్ శీలం శేషు, రాజారెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



# దొర్వి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి రూ 1 లక్ష రూపాయల విరాళం

**రుద్రవరం ప్రతినిధి మార్చి 18 పల్లె వెలుగు**
మండల కేంద్రం రుద్రవరం నల్లమల అటవీ సమీపంలో కొన్ని వందల సంవత్సరాల క్రితం వెలసి భక్తులు కోరిన కోర్కెలు కొంగు బంగారమై తీర్చే, నిత్యం వైకుంఠ ద్వార దర్శనమిస్తున్న శ్రీ దొర్వి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి జిల్లా కేంద్రం నంద్యాల లోని శ్యామల ప్రైవేటు వైద్యశాల వైద్యాధికారులు బి ఎస్ శ్యామల మరియు డి.ఎస్ సంజీవ లు ఇరువురు కలిసి ఆలయ నిర్వాహకులు అయినటువంటి గాంతి బండల శ్రీను, ఓబులయ్య, ఈడిగ నరసింహులు, దస్తగిరి తదితరులకు తమ వంతు సహాయంగా రూ 1 లక్ష రూపాయలను మంగళవారం అందజేశారు. ఈ సందరరేగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి విరాళం అందించిన దాతలకు ఎల్లవేళలా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు మా వంతు సహాయ సహకారాలు ఉంటాయని వారు కొనియాడారు. అలాగే దాతలు ఎవరైనా ఉంటే ఆలయ అభివృద్ధికి సహకరించవలసినదిగా మనసూర్తిగా కోరుచున్నామన్నారు.



# కూలీలకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి



**అనంతపురం మార్చి 18 పల్లె వెలుగు** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పని చేసే కార్మికులకు బిల్లులను వెంటనే చెల్లించాలని సీ పీ ఎం నాయకులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామం లో ఉపాధి పనులు వారు పరిశీలించారు. కూలీలతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. 8 వారాలు గా పనిచేస్తున్న బిల్లులు అందడం లేదని కూలీలు వాబోతున్నారని ఆయన తెలిపారు.

# లెజిస్లేటర్స్ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు



**మడకశిర/అమరాపురం పల్లె వెలుగు మార్చి 18:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన ఏపీ లెజిస్లేటర్స్ స్పోర్ట్స్ మీట్ %--% 2025లో మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు శ్రీ ఎం.ఎస్.రాజు పాల్గొన్నారు. ఈ సందరరేగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం చాలా సంతోషదాయకం అని అన్నారు. గతంలో ఎన్టీఆర్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ క్రీడా సాంప్రదాయం నేడు కూటమి పాలనలో మరోసారి ప్రారంభం కావడం శుభపరిణామం అన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మూడు రోజుల పాటు ఇలాంటి కార్యక్రమాలు ఆటవిడుపుగా ఉంటాయని, మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయని తెలిపారు. లెజిస్లేటర్స్ స్పోర్ట్స్ మీట్ సందరరేగా సహచర శాసనసభ్యులతో కలిసి సరదాగా గడిపారు, వారితో ఫోటోలు దిగారు.

# బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం



**శ్రీశైలం మార్చి 18 పల్లె వెలుగు** )లోకకల్యాణం కోసం దేవస్థానం సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆఛ్చాదేన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం, బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

# ఘనంగా ప్రారంభమైన ఏపీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ స్పోర్ట్స్ మీట్



**విజయవాడ చీఫ్ బ్యూరో మార్చి 18 పల్లె వెలుగు** విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏపీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ స్పోర్ట్స్ మీట్ - 2025 మంగళవారం సందడిగా ప్రారంభమైంది. ఈ స్పోర్ట్స్ మీట్ ను అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు క్రీడా జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అంతకుముందు స్పోర్ట్స్ మీట్ ప్రారంభం సందరరేగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు, మంత్రులు సవిత, అనిత తదితరులు బెలూన్లు విడిచిపెట్టారు. ఈ స్పోర్ట్స్ మీట్ లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా, క్రీడా సూర్తి చాటుతూ...ఒకరిని మరొకరు అభినందించుకున్నారు.రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత నేతృత్వంలోని వాలీబాల్ టీమ్...మంత్రి అనిత టీమ్ పై విజయం సాధించింది. లి పురుష ఎమ్మెల్యేలతో జరిగిన టగ్ ఆఫ్ వార్ లో మంత్రి సవిత ప్రాతినిధ్యం వహించిన మహిళల జట్టు విజయం సాధించింది మహిళల టగ్ ఆఫ్ వార్ లో మంత్రి సవిత టీమ్ పై మంత్రి అనిత టీమ్ విజయబావుటా ఎగురవేసింది. క్రికెట్ లో మంత్రి అచ్చెన్నాయుడు టీమ్ పై మంత్రి నాదెండ్ల మనోహర్ టీమ్ గెలుపొందింది. మంత్రి సంధ్యారాణి ఎమ్మెల్యేలు భూమా అఖిలప్రియ బండారు శ్రావణి గౌరు చరిత ఇతర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు

# నందీశ్వరస్వామికి విశేషపూజ



**శ్రీశైలం మార్చి 18పల్లె వెలుగు** లోక కల్యాణం కోసం దేవస్థానం (18.03.2025) ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, పలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువరో?దకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను సందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.



# అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ

**శ్రీశైలం మార్చి 18 పల్లె వెలుగు** చైత్రమాసంలో పౌర?మి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారం రోజున ( ఏ రోజుముందుగా వస్తే ఆ రోజు) శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం. ఈ సంవత్సరం ఏప్రిల్ 15న ఈ కుంభోత్సవం నిర్వహించబడుతుంది. అమ్మవారికి సాత్త్వికబలి నిర్వహించేందుకు (కొబ్బరికాయలు, గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితి. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం. కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం అనగా (18.03.2025) అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు,కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.



# టంగుటూరు గ్రామంలోకి భారీ వాహనాలకు ప్రవేశం లేదు

## పెద్దమ్మ జాతరలో భారీ వాహనాల మళ్లింపు

**బనగానపల్లె మార్చి 18 పల్లె వెలుగు** బనగానపల్లె మండల పరిధిలోని టంగుటూరు గ్రామం నందు 19వ తేదీ నుండి జరగనున్న పెద్దమ్మ జాతర సందరరేగా వాహనాల రద్దీ ఏర్పడకుండా గ్రామలోకి భారీ వాహనాల ను మళ్లింపు చేసినట్లు నందివర్గం ఎస్ఐ తెలిపారు. ఈ వాహనాల మళ్లింపు కార్యక్రమం 19 ఉదయం 06:00 నుండి సాయంత్రం 06:00 గంటల వరకు ట్రాఫిక్ డైవర్షన్ చేస్తున్నట్లు చెప్పారు భారీ వాహనములు అనగా (లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్లు) బనగానపల్లె వైపు నుండి నంద్యాలకు టంగుటూరు గ్రామం మీదుగా కాకుండా పాణ్యం వైపు నుండి వెళ్ళవలెను, అదే విధంగా నంద్యాల నుండి బనగానపల్లెకు టంగుటూరు మీదుగా కాకుండా పాణ్యం వైపు నుండి వెళ్ళవలెని ఆయన పేర్కొన్నారు

# కోడిపందాలు స్టావారాలపై పోలీసులు దాడులు..



**మద్రిపాడు మార్చి 18 పల్లె వెలుగు** మద్రిపాడుమండల పరిధిలోని ఖాదర్పూర్ అలియాస్ బొంతమారుపల్లి గ్రామ సమీపంలో కోడిపందాలు స్టావారాలపై పోలీసులు దాడులు మంగళవారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ దాడులలో ఒకరిని అదుపులోకి తీసుకోగా 3 పందెం కోళ్ళ మరియు 300 రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ కాసుల శ్రీనివాసరావు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పల్లెల్లో ఎవరైనా కోడిపందాలు నిర్వహించినా చట్టవిరుద్ధ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వారికి చట్టపరంగా శిక్ష విధించబడునని తెలిపారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సుంకులమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే



**బనగానపల్లె మార్చి 18 పల్లె వెలుగు** బనగానపల్లె మండలం కటికవాని కుంట గ్రామం లో నూతనంగా ప్రతిష్టించిన సుంకులమ్మ అమ్మవారిని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు విగ్రహ ప్రతిష‘ నిర్వహించి 21 రోజుల కార్యక్రమం సందరరేగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కటికవాని కుంట గ్రామ వైఎస్ఆర్ పార్టీ నాయకులు మల్లేశ్వర్ రెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జంగా గురువా రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి.



**రుద్రవరం ప్రతినిధి మార్చి 18 పల్లె వెలుగు:** చిన్న కంబలూరు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు జంగా గురువారెడ్డి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి అక్కడికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ భూమా కుటుంబం, టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా మీకు, మీ కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈయన వెంట టిడిపి నాయకులు జంగా వెంకటేశ్వర రెడ్డి, జంగా రాజశేఖర్ రెడ్డి, ఎడవలి శ్రీనివాసులు యాదవ్ తదితరులు ఉన్నారు.

# సర్వేలను త్వరగా పూర్తి చేయాలి. ఎంపీడీవో..

**పల్లె వెలుగు వెలుగోడు :** మండలంలోని మోత్కూరు గ్రామ సచివాలయం వెలుగోడు సచివాలయం 1 నీ ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి సందర్శించారు. సచివాలయం రిజిస్టర్ లను తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ పిజిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్, వర్క్ ఫ్రం హెూం సర్వే, పి4 సర్వే, ఇతర సర్వేలను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని తెలిపారు.







## ఉగాది ఏర్పాట్ల పరిశీలన

**శ్రీశైలం మార్చి 18 పల్లె వెలుగు** మార్చి 27 నుండి 31 వరకు ఉగాది మహోత్సవాలు నిర్వహింపబడనున్నాయి. భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ మహోత్సవాలకు వివిధ విస్తృత ఏర్పాట్లు చేయబడుతున్నాయి. ఉత్సవ ఏర్పాట్లలో భాగంగా సాయంత్రం కార్యనిర్వహణాధికారివారు సంబంధిత అధికారులతో కలిసి క్యూలైన్లు, పాతాళగంగ తదితర ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందరరేగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ అధికసంఖ్యలో కరా?టక, మహారాష్ట్రాల నుంచి భక్తులు క్షేత్రానికి చేరుకోవడం జరుగుతోందన్నారు. కావున అన్ని విభాగాల వారు సమన్వయముతో విధులు నిర్వహిస్తూ భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పించాలన్నారు. ముఖ్యంగా క్యూలైన్ల నిర్వహణ ప్రణాళికబద్ధంగా ఉండాలన్నారు. జరగకుండా అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎటువంటి తొక్కిసలాటలు ఈ విషయమై పోలీస్ శాఖ వారి పూర్తి సహాయ సహకారాలు పొందాలన్నారు. క్యూలైన్లలో నిరంతరం మంచినీరు, అల్పాహారాలను, బిస్కెట్లను అందజేస్తుండాలన్నారు. రద్దీ సమయాలలో క్యూలైన్లలో తొక్కిసలాట లేకుండా ఉండేందుకు గాను తగిన స్థాయిలో సెక్యూరిటి సిబ్బందిని, శివసేవకులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ విషయంలో ఇప్పటికే సిద్ధం చేయబడిన ప్రణాళికను అనుసరించి క్యూలైన్లనునిర్వహించాలన్నారు. క్యూ కాంప్లెక్స్లోని మంచినీటి కుళాయిలు, వాష్ బేసిన్లు అన్ని కూడా వినియోగానికి అందుబాటులో వుండే విధముగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధముగా క్యూకాంప్లెక్స్లో ని అన్ని శౌచాలయాలలో శుభ్రత నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరచాలన్నారు. అన్ని శౌచాలయాలలో కూడా నిరంతరం నీటి సరఫరా ఉండే విధముగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. క్యూకాంప్లెక్స్లోనూ మరియు ఆర్జితసేవా కౌంటర్ల వద్ద ఏర్పాటు చేయబడిన ఫ్యాన్లు సక్రమంగా పనిచేసేవిధంగా ఎలక్ట్రికల్ విభాగపు సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తుండాలన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ ఆలయ ప్రసారవ్యవస్థ ద్వారా కన్నడభాషలో కూడా ఎప్పటికప్పుడు భక్తులకు ఆయా సూచనలు, సలహాలను తెలియజేస్తుండాలన్నారు.





# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను వేగంగా పరిష్కరించాలి..

### అట్రాసిటీ కేసుల పురోగతిపై డివిజన్ల వారీగా సమీక్షించిన కలెక్టర్ కె. వెట్రిసెల్వి.. సమావేశంలో పాల్గొన్నజెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, వివిధ శాఖల అధికారులు..




**ఏలూరు, చీఫ్ బ్యూరో మార్చి, 18 పల్లె వెలుగు** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లాస్థాయి విజిలెన్స్, మోనిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, కమిటీ సభ్యులు జి.మోహన్ రావు, టి. రాజేష్ బాబు, ఎల్. ప్రవల్లిక, మట్టారాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో భాధితులకు సత్వర న్యాయం చేసేందుకు కేసుల ధర్యాప్తు పూర్తిచేసి నిర్దేశించిన సమయంలోపు చార్జిషీటు ధాఖలు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అట్రాసిటీ కేసుల పురోగతిపై డివిజన్ల వారీగా కలెక్టర్ సమీక్షించారు. దర్యాప్తులో పూర్తి ఆధారాలు సేకరించి సకాలంలో ఛార్జిషీటు ఫైల్ చేయాలన్నారు. రానున్న సమావేశం నాటికి నిర్ధేశించిన సమయం లోపు ఛార్జిషీటు ధాఖలు చేయని ఏఒక్కకేసు పెండింగ్ లో ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి మూడు నెలలకు తప్పనిసరిగా ఒకసారి జిల్లాస్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సమావేశం నిర్వహించాలన్నారు. గిరిజన ప్రాంతంలోని పాఠశాలల్లో విద్యార్ధులకు ఆట సామాగ్రి అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విషయంలో జిల్లా యంత్రాంగం పటిష్టంగా పనిచేయడం మూలంగా కేసులుకూడా తగ్గుముఖం పట్టాయని పలువురు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో పలు రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందని సదరు పనులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో గత ఏడాది ఆగస్టు నుంచి ఈఏడాది ఫిబ్రవరి మాసం వరకు 41 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయన్నారు. 41 కేసులకు సంబంధించి రూ. 25.50 లక్షలు పరిహారం మంజూరు చేయడం జరిగిందన్నారు. మరో రూ. 13.25 లక్షలు పరిహారం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమావేశంలో నూజివీడు సబ్ కలెక్టర్ బి. స్మరణ్ రాజ్, అడిషనల్ ఎస్పీ ఎన్. సూర్యచంద్రరావు, ఐటిడిఏ పివో కె. రాములు నాయక్, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, సోషల్ వెల్ఫేర్ జెడి జయప్రకాష్, డి ఆర్ డి ఎ పిడిఆర్.విజయరాజు,ఆర్డీవోలుఅచ్యుత్ అంబరీష్,ఎం.వి. రమణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# నాటు సారా తయారిని విడి ప్రశాంత వాతావరణంలో జీవించండి..





### నంద్యాల జిల్లా ఎక్సైజ్ ఎస్ఐ బ్రహ్మయ్య.

**గడివేముల పల్లె వెలుగు** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం గడివేముల మండల పరిధిలోని ఎల్కే తండ గ్రామంలో నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్.రవి కుమార్ గారి ఆదేశాల మేరకు నవోదయం 2.0 కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎస్సై బ్రహ్మయ్య గ్రామ పెద్దలు మరియు విఆర్వో సమక్షంలో నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ నాటు సారా సేవించడం వల్ల అనారోగ్య సమస్యలతో పాటు,కుటుంబ జీవితాలు నాశనం అవుతాయని,గ్రామంలోని ప్రజలు ఎవరు నాటు సారా సేవించడం కానీ,తయారు చేయడం కానీ ప్రోత్సహించవద్దని,గ్రామంలో అసాంఘిక కార్యక్రమమైన నాటు సారా విక్రయించిన, తయారు చేస్తున్నారన్న సమాచారం తెలిసిన వెంటనే నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారులకు తెలియజేయాలని,నాటు సారా విక్రయిస్తూ పట్టుబడిన వారికి కఠిన శిక్షలు ఉంటాయిని,సారాయి,డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు సంబంధీచిన ఏ సమాచారమైన టోల్ ఫ్రీ నెంబర్ 14405 కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. అనంతరం నవోదయం 2.0 కార్యక్రమంలో బాగంగా నాటు సారాయి విక్రయిస్తూ పట్టుబడిన 5 మంది ముద్దాయిలని గడివేముల తహసిల్దార్ వెంకటరమణ ముందు హాజరు పరిచి బైండోవర్ కేసులు నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎస్ఐ బ్రహ్మయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పంట మార్పిడి పద్ధతిని రైతులు అలవాటు చేసుకోవాలి

**- వేసవిలో దిక్కులు లోతుగా చేయించాలి**

**- మండల వ్యవసాయ అధికారి కే మహేష్**



**కొత్తపల్లి: పల్లె వెలుగు** ప్రతి సంవత్సరం ఒకే పంట వేయకుండా పంట మార్పిడి పద్ధతి ని రైతుల అలవాటు చేసుకోవాలని, వేసవికాలంలో లోతైన తొక్కులు చేయడం వల్ల అధిక దిగుబడి ఉంటుందని మండల వ్యవసాయ అధికారి కె మహేష్ అన్నారు మంగళవారం మండలంలోని గుమ్మడాపురం మరియు శివపురం గ్రామాల నందు పొలంపిస్తుంది కార్యక్రమన్ని గుమడాపురం గ్రామ సర్పంచ్ విజయకుమార్ అధ్యక్షత వహించడం జరిగింది. కార్యక్రమమునకు సహాయ వ్యవసాయ సంచాలకులు ఆత్మకూర్ శ్రీ బి ఆంజనేయ హాజరై, రైతులు వేసవికాలం నందు లోతు దుక్కులు చేసుకోవడం వల్ల పడిన వర్షం నీటిని భూమిలోకి ఇంకెలా చేసుకోవాలని, అలాగే లోతు దుక్కుల వల్ల భూమి గుల్లబారుతుందని, భూమిలో నిద్ర వస్తలో ఉన్న కీటకాలు ఎండవేడిమికి నశిస్తాయిని నివారించుకోవచ్చని సూచించారు అలాగే రైతులు తప్పనిసరిగా ప్రకృతి వ్యవసాయం అవలంబించాలని, ప్రకృతి వ్యవసాయం ద్వారానే ఆహారం కలుషితం కాకుండా ఉంటుందని అన్నారు పొలంలో పంటలేని సమయంలో మట్టి పరీక్షలు చేయించుకొని, రాబోయే పంటకు సరైన మోతాదులో ఎరువులు వాడుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఉపసర్పంచ్ శ్రీనివాసులు గ్రామ నాయకులు మరియు రైతుల పాల్గొన్నారు.

### మన మిత్ర వాట్సాప్ పౌర సేవలను సద్వినియోగం చేసుకోండి: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం: చీఫ్ బ్యూరో మార్చి 18, పల్లె వెలుగు** రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో తీసుకొచ్చిన మనమిత్ర వాట్సాప్ పౌర సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. రాష్ట్ర ప్రజలకు వివిధ సర్వీసులను వారి ఇంటి వద్దనే వాట్సప్ ద్వారా అందజేసేందుకు ప్రభుత్వం సంకల్పించిందన్నారు. దీనిలో భాగంగా మనమిత్ర వాట్సాప్ నెంబర్ 95523-00009 తో తొలి విడతలో 161 సేవలను అందుబాటులోనికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. తదుపరి దశలో 360 సేవలకు విస్తరించే దిశగా చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రధానంగా విద్యా సేవలలో ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం, ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలు హాల్ టికెట్స్, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు హాల్ టికెట్స్ డౌన్లోడ్, దేవాలయ బుకింగ్ సేవలలో దేవాలయాల్లో దర్శనాలు, గదులు బుకింగ్ తో పాటు దానాలకు సంబంధించిన సేవలు, ఫిర్యాదుల పరిష్కారణ సేవలలో ఫిర్యాదు స్థితి, ఫిర్యాదు అభిప్రాయం వివరాలు తెలుసుకునే అవకాశం, ఏపీఎస్ఆర్టీసీ సేవలలో బస్సు టికెట్స్ బుకింగ్ చేయడం, రద్దు చేయడం, ఎనర్జీ సేవలలో కరెంట్ బిల్లు చెల్లింపు, కొత్త కనెక్షన్ సర్వీసులు చేయుటకు, పురపాలక సేవలలో ట్రేడ్ లైసెన్స్ ల జారీ, ఆస్తి పన్ను, కుళాయి చార్జీలు, తదితర పురపాలక సేవలు, రెవెన్యూ సేవలలో నీటి పన్ను, వ్యవసాయ ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, ఓ బి సి ధ్రువీకరణ పత్రం, ఆర్థికంగా బలహీన వర్గ ధ్రువీకరణ పత్రం, ఆదాయము లేని ధ్రువీకరణ పత్రం, టైటిల్ డీడ్, పాస్ బుక్ ముద్రణ, టైటిల్ డిడ్ కమ్ పాసుబుక్ ధ్రువీకరణ పత్రము, వివాహ ధ్రువీకరణ పత్రము, ఆర్ ఓ ఆర్ వన్ బి, ఆదాయ ధ్రువీకరణ పత్రము మళ్లీ జారీ, ఇంటిగ్రేటెడ్ దృవీకరణ పత్రం మళ్లీ జారీ, కంప్యూటరైజ్డ్ అడంగల్ పొందే అవకాశం, ఆరోగ్య సేవలలో ఎన్టీఆర్ వైద్య సేవా కార్డు అప్డేట్, పోలీస్ శాఖ సేవలలో మిస్సింగ్ డాక్యుమెంట్లు, ఫిర్యాదులు సేవలు, తదితర సేవలను ఈ వాట్సఅప్ నెంబర్ ద్వారా పొందవచ్చునని తెలిపారు. గోడ పత్రికలను జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోను, బహిరంగ ప్రదేశాల్లోనూ ప్రదర్శించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వాట్సాప్ ద్వారా అందించే ప్రభుత్వ సేవలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన చేసుకుంటే సమయము, డబ్బు కూడా ఆదా అవ్వడమే కాకుండా, సులభంగా ఇంటి వద్దే నుండే చరవాణి ద్వారా సేవలు పొందవచ్చునని జిల్లా కలెక్టర్ అన్నారు.

# జిడిపి 15 పర్సెంట్ పెరిగేలా చూడాలి

### జిల్లాలోని అన్ని శాఖలు వారి లక్ష్యాలను అధిగమించాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా.

**కర్నూలు, పల్లె వెలుగు...**జిల్లాలోని అన్ని శాఖల అధికారులు లక్ష్యాలను అధిగమించి జిడిపి 15 పర్సెంట్ పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కానారేన్స్ హాలు లో వివిధ శాఖల అభివృద్ధి, ప్రగతి నివేదికల గురించి కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అధికారులు వారి వారి శాఖలలో ఏ విధమైన చర్యలు తీసుకుంటే ప్రభుత్వ ఆదాయం పెరుగుతుందనే విధంగా నివేదికలు తయారు చేయాలని వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ, గనుల శాఖ, విద్యుత్ శాఖ ఫిషరీస్ డిపార్ట్మెంట్, అటవీశాఖ, పరిశ్రమల శాఖలతో సమీక్ష నిర్వహించారు, వ్యవసాయ శాఖలో గతంలో రైతులు ఏ పంటలు వేశారు వేశారు వాడికి ఎంత ఆదాయం వచ్చినది తెలుసుకొని ఆ పంటల కంటే ఎక్కువ ఆదాయం వచ్చే పంటను వేయవచ్చా అనే విషయాన్ని, జిల్లాలో ఎన్ని ఎకరాలకు నీటిని అందిస్తున్నాం, ఇంకా నీటి సోర్సెస్ కల్పించగలమా అనే విషయాలపై దృష్టి పెట్టి పంటల ద్వారా ఆదాయం పెరిగే విధంగా చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు, ఇదే విధంగా అన్ని శాఖల వారు ప్రభుత్వానికి ఆదాయాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకొని ఇచ్చిన టార్గెట్లను అధిగమించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు, ప్రభుత్వ ఆదేశాల మేరకు మన జిల్లాలో కూడా జిడిపి 15 పెరిగేలా చూడాలని, అధికారులు ఆదేశించారు, వీటికి సంబంధించిన ప్రగతి నివేదికలను రేపటి లోపల సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సిపిఓ హిమ ప్రభాకర రాజ్, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, అటవీశాఖ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



### అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ

దేశ రాజధాని న్యూఢిల్లీ మరోసారి అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది. అధిక కాలుష్య నగరాల్లో దక్షిణాది నగరాలైన బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ కూడా ఉన్నాయి. 2024-25 శీతాకాలంలో ఢిల్లీలో సగటు పీఎం 2.5 స్థాయి క్యూబిక్ మీటర్కు 715 మైక్రోగ్రాములుగా రికార్డయింది. ఇతర మెట్రో నగరాలతో పోలిస్తే ఇది చాలా ఎక్కువ. అయితే, ఢిల్లీలో గాలి నాణ్యత గత ఏడాదితో పోలిస్తే మాత్రం మెరుగ్గా ఉంది. గత ఏడాది ఇదే శీతకాలం సమయంలో పీఎం 2.5 స్థాయి క్యూబిక్ మీటర్కు 189 మైక్రోగ్రాములుగా రికార్డయింది. ఢిల్లీ తర్వాత పశ్చిమ బెంగాల్లోని కోల్కతా దేశంలో రెండో అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది. 2024-25 శీతాకాలంలో పీఎం 2.5 సగటు స్థాయి క్యూబిక్ మీటర్కు 65 మైక్రోగ్రాములుగా నమోదైంది.

# మహానందిలో విషాదం





**కూలీ పనికి వచ్చి కానరాని లోకాలకు వెళ్లిపోయారు**

**శిథిలాలు పడి ఇద్దరు కూలీలు మృతి**

**ప్రమాద ఘటనపై ఎమ్మెల్యే బుడ్డా విచారం...**

**మహానంది, మార్చి 18 పల్లె వెలుగు–** మహానంది దేవస్థానంలో ఉన్న నాగనంది సదనం ఆవరణంలో వసతి సముదాయాలు కూలుస్తున్న సమయంలో విషాదం చోటుచేసుకుంది.సుమారు 50 వసతి గృహాలు సముదాయం కోసం ప్రస్తుతం ఉన్న వసతి గృహాలను తొలగిస్తున్న విషయం తెలిసిందే.ఈ క్రమంలో కూల్చివేత పనులు చేస్తుండగా శిథిలాలు పడి నంద్యాల మండలం పెద్దకొట్టాలకు చెందిన వెంకటరాముడు (58)అక్కడక్కడే మృతిచెందగా,గాయపడిన వెంకటేశ్వర్లు (55 )నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు.మృతుల్లో రామునికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉండగా, వెంకటేశ్వర్లుకు భార్య మరణించగా ముగ్గురు కుమారులు ఉన్నట్లు తెలుస్తుంది. వీరందరిదీ రెక్కాడితే పూట గడవని పరిస్థితి.మృతుల కుటుంబాలను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.విషయం తెలుసుకున్న ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి,ఏఈఓ మధు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఆసుపత్రి దగ్గరికి వెళ్లి మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసు పత్రికి తరలించారు.

**మహానందిలో కూలీల మృతి ఘటనపై ఎమ్మెల్యే బుడ్డా విచారం**

మహానంది క్షేత్రంలోని నాగనంది సదనం ఆవరణంలో నూతన వసతి గృహాల నిర్మాణం కోసం పాత వసతి గృహాలను కులుస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు శిథిలాలు పడి ఇద్దరు కూలీలు మృతి చెందిన ఘటనపై స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలను ఆలయ ఈవోను అడిగి తెలుసుకున్నారు. ఇరు వురు కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. టిడిపి నాయకుడు ,కేసి కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నురు రామలింగారెడ్డి ఘటన స్థలానికి చేరుకొని మృతుల కుటుం బాలను పరామర్శించారు.వారి కుటుంబాలకు అండగా ఉంటామని,అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.



## రేపు మంత్రి లోకేష్ చేతులమీదుగా అశోక్ లేలాండ్ ప్లాంటు ప్రారంభం

### తొలివిడతలో 600మందికి, మలివిడతలో 1200 మందికి ఉద్యోగాలు



**అమరావతి చీఫ్ బ్యూరో మార్చి 18 పల్లె వెలుగు** భారత ఆటోమొబైల్ రంగంలో 2వ అతిపెద్ద వాహన తయారీ సంస్థ అశోక్ లేలాండ్ ప్లాంటును విజయవాడ సమీపంలోని మల్లవల్లి మోడల్ ఇండస్ట్రియల్ పార్కులో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం సాయంత్రం 5 గంటలకు ప్రారంభించనున్నారు. హిందూజా గ్రూప్ అనుబంధ సంస్థ అయిన అశోక్ లేలాండ్ ప్రపంచంలో బస్సుల ఉత్పత్తిలో 4వస్థానం, ట్రక్కుల ఉత్పత్తిలో 13వస్థానంలో ఉంది. ఇటీవల భారతదేశంలో 34వ ఉత్తమ బ్రాండ్‌గా ర్యాంక్ పొందింది. 75సంవత్సరాల చరిత్ర కలిగిన అశోక్ లేలాండ్ 50దేశాలకు తమ వాహనాలను ఎగుమతి చేస్తోంది. విజయవాడ బెల్ట్‌లో ప్రారంభం కానున్న మొట్టమొదటి ఆటోమొబైల్ ప్లాంటు ఇది. ఇందులో ఫేజ్ -1 లో 600 మందికి, ఫేజ్ -2 లో 1200 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. మల్లవల్లి పారిశ్రామికవాడలోని 75ఎకరాల్లో విస్తరించిన ఈ ప్లాంటులో అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలతో అశోక్ లేలాండ్ బ్రాండ్ వాహనాలను తయారు చేస్తారు. ఈ ప్లాంట్ లో 7 మీటర్ల నుండి 13.5 మీటర్ల వరకు బస్ మోడళ్ల బస్సులను ఉత్పత్తి చేస్తారు. ఇది ఎలక్ట్రిక్ వాహనాల కోసం బాడీ బిల్డింగ్‌ను కూడా చేపడుతుంది. ఈ ప్లాంటు ఫేజ్-1లో, 2లలో సంవత్సరానికి 2400 బస్సుల ఉత్పత్తి సామర్థంతో పనిచేస్తుంది.

## హౌసింగ్ ఇంటి స్థలం కోసం దరఖాస్తులు ఆహ్వానం.

### కమిషనర్ ఎన్.మౌర్య.



**తిరుపతి చీఫ్ బ్యూరో మార్చి 18 పల్లె వెలుగు** తిరుపతి నగరంలో ఇంత వరకు ఎటువంటి హౌసింగ్ స్కీమ్ లో లబ్ధిపొందని అర్హులైన లబ్ధిదారుల నుండి ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం కింద దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు ఈ నెల 31 వ తేదీలోపు దగ్గరలో ఉన్న వార్డ్ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇంతవరకు ఏటువంటి హౌసింగ్ స్కీమ్స్ లో అంటే, టిట్కో హౌసింగ్, నవరత్నాలు హౌసింగ్, దామినేడు, పాడిపేట, బాలాజీ డైరీ, తనపల్లి, వికృతమాల,తో పాటు ప్రభుత్వ సబ్సిడీ ద్వారా సొంతంగా ఇల్లు నిర్మించికున్న లబ్ధిదారులు కాకుండా, మిగతా వారు అర్హులని తెలిపారు. తిరుపతి నగరంలో అర్హులైన లబ్ధిదారుల నుండి డిమాండ్ సర్వే ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు, లబ్ధిదారులు మీ దగ్గరలో ఉన్న సంబంధిత వార్డు సచివాలయం లో అమెనిటి సెక్రెటరిని కలసి, లబ్ధిదారుల భార్య, భర్త ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, కులం సర్టిఫికెట్, 3 లక్షల లోపు ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్, తదితర పత్రాలను సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## మద్దతు ధరతో రైతుల నుండి శెనగ, మినుముల కొనుగోలు



**కడప, చీప్ బ్యూరో మార్చి 18 పల్లె వెలుగు** జిల్లాలో పండించిన శెనగ, మినుములను రైతుల నుండి మద్దతు ధరతో రాష్ట్ర ప్రభుత్వం ఏపి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతోందని.. జిల్లా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జేసీ అదితి సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నాఫెడ్/ఎన్సిసిఎఫ్ వారి అధ్వర్యంలో ఏపి మార్క్ఫెడ్ వైఎస్ఆర్ జిల్లాలో శెనగ మరియు మినుములు పండించిన మరియు %వ-ఛతీశీజా% చేయించుకున్నరైతుల నుండి ప్రభుత్వం శెనగ ఒక క్వింటాల్ %=o%.5650/- మినుములు ఒక క్వింటాల్ %=o%.7400/- మద్దతు ధర పై కొనుగోలు చేయటుకు అనుమతి ఇచ్చిందన్నారు. కావున 11.03.2025నుండి శెనగలు మరియు మినుములు %జపీూౄా% నందు రిజిస్ట్రేషన్ అనుమతులు ఇవ్వడం జరిగినదని, రైతులు ఇంకా ఎవరైనా తమ పేర్లను నమోదు చేయించుకొననియెడల, రైతు సేవ కేంద్రంలో పేర్లను నమోదు చేయించుకోవలసిందిగా తెలియచేస్తున్నామన్నారు జిల్లాలో 8 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగినది 19.03.2025 వతేదీ నుండి కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కానుందన్నారు. కావున రైతు సోదరులు తమ పంటను ఇంటి దగ్గరే శుభ్రం చేసుకొని కొనుగోలు కేంద్రాలకు తేవలసిందిగా కోరదమైనదని.. ఆమె తెలిపారు. కేవలం %వ-ఛతీశీజా% నందు నమోదు నమోదు చేసుకొన్న రైతుల నుండి మాత్రమే కొనుగోలు చేస్తాము మరియు తేమశాతం 12% లోపల ఉండెలా చూసుకోవాలన్నారు. రైతులు వారి పంటను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలి ఈ అవకాశమును జిల్లాలో శెనగ, మినుములు పంట పండించిన ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నామన్నారు. మరిన్ని వివరాలకు ఎం. పరిమళజ్యోతి, జిల్లా అధికారి ఏపీ మార్క్ ఫెడ్ కార్యాలయంలో గానీ, కంట్రోల్ రూమ్ 7095621491కు కాల్ చేసి సంప్రదించవచ్చని కేసి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సీఎంను డిప్యూటీ సీఎం ను కలిసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 18 పల్లె వెలుగు** అసెంబ్లీ సమావేశాల అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ని మంగళవారం మహిళా శాసన సభ్యులతో కలిసి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందరరేగా ఆళ్లగడ్డ నియోజకవర్గ సమస్యల గురించి మరియు అభివృద్ధి గురించి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడారు అనంతరం మహిళా శాసన సభ్యులందరూ కలిసి ఫోటో దిగారు

## పల్లీలతో సూపర్ బెనిఫిట్స్..



పల్లీలు గుండెకు చాలా మేలు చేస్తాయి. కొలెస్ట్రాల్ను తగ్గించి రక్తంలో కణుతులను నివారిస్తాయి. పల్లీలలో కేలరీలు, కొవ్వు ఎక్కువున్నా వీటితో బరువు పెరగరు.

వీటిలో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి./ కాపర్, మాంగనీస్, ఫాస్పరస్, మెగ్నీషియం, విటమిన్ ఈ అధికం. పల్లీలు ఎక్కువగా తినే మహిళల్లో షుగర్ టైప్-2 వచ్చే ఛాన్స్ తక్కువ. పల్లీలు కండరాల వాపును తగ్గిస్తాయి.

## అహోబిలంలో ఘనంగా స్వాతి నక్షత్ర వేడుకలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 18పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో మంగళవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందరరేగా విశేష పూజలు నిర్వహించారు ఉత్సవమూర్తులు శ్రీ ప్రహల్లాద వరద స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లకు ఆలయ ప్రధాన అర్చకులు కీడాంబి వేణుగోపాల అభిషేకం సుదర్శన హెూమం పూరా?హుతి భక్తులు విశేషంగా పాల్గొన్నారు



## నాగవనపల్లిలో నీటి కొరతకు చెక్



**అమరాపురంపల్లె వెలుగు మార్చి 18:** మండల పరిధిలోని నాగవనపల్లి గ్రామంలో నీటి కొరత ఉందని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు కు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు తెలుపగానే తక్షణమే స్పందించిన బోరుని త్రవ్వించాలని అధికారంగా అధికారులు ఆదేశాలు ఇవ్వడంతో, మంగళవారం సాయంత్రం 6 గంటలకు 100 అడుగులు బోరు తోవగానే నీరు సమృద్ధిగా లభించిందని గ్రామస్తులు తెలిపారు. అలాగే అమరాపురం తేదేపా మండల టీడీపీ అధ్యక్షులు గణేష్ మరియు మాజీ ఎంపీపీ కృష?మూర్తి లకు గ్రామస్తులు ధ్యవాదములు తెలిపారు.

## సింగిల్ విండో పథకం ద్వారా 41 పరిశ్రమలకు అనుమతులు

**13 పరిశ్రమలకు 1. 68 కోట్ల ప్రోత్సాహకాలు**

**జిల్లాలోని వివిధ పరిశ్రమల ఉత్పత్తులకు డిజిటల్ మార్కెటింగ్ సౌకర్యాలు పెరిగేలా చర్యలు**

**భద్రతా నిబంధనలు పాటించని పరిశ్రమలపై కేసులు నమోదు చేయండి: అధికారులకు కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశం**

**ఏలూరు, చీప్ బ్యూరో మార్చి , 18 పల్లె వెలుగు :** జిల్లాలో 41 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో మంగళవారం జిల్లా పారిశ్రామిక, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ మరియు జిల్లా పారిశ్రామిక భద్రతా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధ్యక్షతన జరిగింది. ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని, ప్రభుత్వ ప్రాధాన్యతను ననుసరించి పరిశ్రమల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకున్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తల దరఖాస్తులను పరిశీలించి నిబంధనల మేరకు ఉన్న దరఖాస్తులకు సింగిల్ విండో పథకం ద్వారా నిర్దేశించిన సమయంలోగా అనుమతులు మంజూరు చేస్తున్నామన్నారు. పరిశ్రమల అభివృద్ధి పాలసీని అనుసరించి 13 పరిశ్రమలకు 1. 68 కోట్ల రూపాయలను ప్రోత్సాహకాలుగా మంజూరు చేసినట్లు చెప్పారు. జిల్లాలో వివిధ పరిశ్రమల ఉత్పత్తులకు ఆన్లైన్ ద్వారా డిజిటల్ మార్కెటింగ్ మరింత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భద్రతా నిబంధనలు పాటించని పరిశ్రమల యజమానులపై కేసులు నమోదు చేయండి: అధికారులకు కలెక్టర్ ఆదేశం జిల్లాలో భద్రతా నిబంధనలను పాటించని పరిశ్రమలపై కేసులు నమోదు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు భద్రత ప్రధానమన్నారు. జిల్లాలో గత రెండు నెలల్లో పరిశ్రమలలో ప్రమాదాల కారణంగా మరణాలు సంభవించడంతోపాటు, కొంతమంది కార్మికులు గాయాలపాల య్యారన్నారు. పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు భద్రత ప్రధానమని, జిల్లాలో అటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జిల్లాలోని పరిశ్రమాలన్నింటిలోనూ భద్రతా పరమైన అంశాలను పరిశీలించి, నిబంధనలు పాటించని పరిశ్రమల యజమానులకు షోకాజ్ నోటీసులు జారీచేసి, కేసులు నమోదు చేయాలనీ ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్, జిల్లా అగ్నిమాపక శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని పరిశ్రమలలోనూ ప్రమాద సమయంలో అత్యవసర పరిస్థితులలో తీసుకోవలసిన చర్యలు గురించి 'మాక్ డ్రిల్' ప్రతీ సంవత్సరం నిర్వహించేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. అత్యవసర సమయంలో బయటకు వచ్చే రక్షణ దారులపై కార్మికులకు పరిశ్రమలలో భద్రతా చర్యలను అధికారులతో పాటు ట్రేడ్ యూనియన్ వారు కూడా ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, డిఆర్డిఏ పీడీ ఆర్. విజయరాజు, హార్టికల్చర్ డిడి రామ్మోహన్,ఎల్డిఎమ్ నీలాద్రి, కార్మిక శాఖ ఉప కమీషనర్ పి . శ్రీనివాస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ వెంకటేశ్వరరావు, ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ శ్రీనివాసరావు, , వివిధ శాఖల అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.



# చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మార్పీఎస్

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 18** ఎస్సీ వర్గీకరణ అమలు కు ఏర్పాటైన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా ఏక సభ్య కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికను సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేత ృత్వంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదిస్తూ నిర?యం తీసుకోవడం పట్ల కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహల్లి మహదేవ్ మాదిగ ల ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణం నందు ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.నాడు నేడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందక ృష? మాదిగ గారి నాయకత్వంలో జరిగిన ఉద్యమానికి అండగా నిలబడడమే కాకుండా ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన ఘనత చంద్రబాబుకు దక్కిందన్నారు. మంత్రిమండలిలో ఆమోదించిన వర్గీకరణ నివేదికను తక్షణమే అసెంబ్లీలో చర్చకు తీసుకువచ్చి, జాతీయఎస్సీ కమిషన్ అభిప్రాయానికి పంపి వెంటనే ఆర్డినెన్స్ తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ లో వర్గీకరణను అమలు చేసి ఎస్సీ 59 ఉప కులాలకు విద్యా, ఉద్యోగ అవకాశాలు కల్పించి సామాజిక న్యాయం చేయాలని కోరారు. చంద్రబాబుకు క ృష? మాదిగ నాయకత్వంలో మాదిగలు రుణపడి ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు హాలహర్వి యోబు మాదిగ, బూదూరు ప్రకాశం మాదిగ, ఎమ్మిగనూరు సాల్మన్ మాదిగ, బనవాసి దేవేంద్రప్ప మాదిగ, గుడికల్ ఏసుదాసు మాదిగ, ఎమ్మిగనూరు నతానీయేలు మాదిగ, మూగతి గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు దేవపాల్ మాదిగ, నరసప్ప మాదిగ, చిన్న భీమన్న మాదిగ, ఆరెకంటి జయరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## మాకు పని ఒత్తిడి తగ్గించాలని ఎంపీడీవోకి పంచాయతీ అధికారులు వినతి



కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలం లో వివిధ గ్రామాల్లో పంచాయతీ సెక్రెటరీలు పనిచేస్తున్న కనకవీడు , నాగలదిన్నె నందవరం, సోమల గూడూర్, గురుజాల, ముగతి, చేస్తున్న పంచాయతీ కార్యదర్సులకు పని ఒత్తిడి తగ్గించాల్సిందిగా ఎంపీడీవో నీ పుల్లయ్య కోరడమైనది ఒక వైపు పంచాయతీ పరిపాలన మరియు ఒక వైపు సచివాలయం పనులు సర్వే లు మరియు మీటింగ్ లు వలన కార్యదర్సులు తీవ్ర పని ఒత్తిడి కి గురి అవుతున్నారు సెలవు రోజుల్లో కూడా సర్వే ల పేరుతొ కుటుంబం తో %ాజవతీజఱవష% చేస్తున్నారు దీని వలన అనారోగ్యం, మానసికంగా ఆవేదనకు గురవుతున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నవ్వన్న , రామారావు, రెడ్డి ,ప్రసాద్, వీరేష్ ,సోమశేఖర్, మహిళా పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ తొలి అడుగు చంద్రబాబుదే, ,



## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మాదిగలు,,,

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 18** షెడ్యూల్డ్ కులాల ఉమ్మడి రిజర్వేషన్లలో ఏబిసిడి వర్గీకరణను అమలు చేసి ఎస్సీ 59 ఉప కులాలకు సామాజిక న్యాయం పాటించిన ఘనత,తొలి అడుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు దేనని ఎమ్మిగనూరు టిడిపి నాయకులు "కదిరికోట ఆదెన్న"పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలుకు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికను రాష్ట్ర మంత్రివర్గం సోమవారం ఆమోదించడంతో మంగళవారం పట్టణంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం దగ్గర మహనీయులు డా.బి.ఆర్.అంబేద్కర్,డా.బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటాలతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నా రా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న ఆధ్వర్యంలో మాదిగలు పాలాభిషేకం చేశారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంచుకొని బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ- దళితులకు సమాదరణ అనే నినాదంతో చంద్రబాబు నాయుడు 2000-2004 మధ్యకాలంలో నాలుగేళ్లు వర్గీకరణ అమలు చేసి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు నష్టపోయిన మాదిగలకు ఇతర ఉప కులాలకు లబ్ధి చేకూర్చి 24,500 ఉద్యోగాలు అందిపుచ్చుకునేలా అవకాశం కల్పించారని ఈ సందరరేగా గుర్తు చేశారు. మంద క ృష? మాదిగ నేత ృత్వంలో చేపట్టిన 30 ఏళ్ళ మాదిగల ఉద్యమాన్ని ఆదరించి ఎస్సీ వర్గీకరణకు మొట్టమొదట మద్దతు ఇచ్చింది కూడా చంద్రబాబేనని,చంద్రబాబుకు మాదిగలు జీవితాంతం రుణపడి ఉంటారని తెలిపారు. ఎస్సీలను మూడు గ్రూపులుగా విభజించి (గ్రూప్-1 (రెల్లి కులస్తులు) 1 శాతం, గ్రూప్ -2 (మాదిగ, ఉప కులాలు) 6.5 శాతం, గ్రూప్-3 (మాల, ఉప కులాలు) 7.5 శాతంగా నిర?యించడంతో ఎస్సీ 59 ఉపకులాలకు ఇది సువరా?ధ్యాయం అని సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. దళితులైన జీఎంసీ బాలయోగి గారిని లోకసభ స్పీకర్ గా, ప్రతిభా భారతిని శాసనసభ స్పీకర్ గా చేసిన ఘనత కూడా చంద్రబాబుకే దక్కిందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయడానికి రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకోవడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని, కె. తిమ్మాపురం మార్కు,యస్.సాల్మన్, వన్నెల మోష, జాలవాడి ఏసన్న, జగతాప్ జయపాల్, ఆటో చిన్న,టి.ఈరన్న, సురేష్, కె. సుధాకర్,జె.బాబు,యం. శాంతిరాజు,మారెప్ప తదితరులు పాల్గొన్నారు.

## తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్న పంచాయతీ కార్యదర్శులు

### కక్కలేక మింగలేక స్థితిలో కార్యదర్శుల పరిస్థితి దయనీయం




**అమరాపురం పల్లె వెలుగు మార్చి 18:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపథకాలను ప్రజలకు చేరువేర్చే పనిలో ముఖ్యపాత్ర పోషిస్తున్న పంచాయతీ కార్యదర్శుల పనితీరు రోజురోజుకు పని ఒత్తిడికి గురి అవుతున్నట్లు కక్కలేక మింగలేక వారికి వారే శిక్షించుకొంటూ పని ఒత్తిడికి గురి అవుతున్న సంగతి ఎవరు చెప్పినా చెప్పకపోయినా నూటికి నూరు శాతం వాస్తవంగా కనబడుతోంది. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం 2024 సార్వత్రిక ఎన్నికల తర్వాత నుండి కొత్త నిబంధనలతో అధికార పార్టీ నాయకులకు అండగా వారి కనుసైగల్లో పనిచేయాలి అనే ఆదేశాలు కూడిన నిబంధనలు ఉంటాయనేది అందులో అతిశయోక్తి లేదు. అయితే గత ప్రభుత్వం సర్పంచులు ఉన్న పంచాయతీలలో అయితే వారి మాట వినాలో వీరి మాట వినాలో అనే తర్జన బర్జనలో ముందుకు సాగుతూ అందరినీ సమానత్వంతో కూడిన పాలన అందించేందుకు వారు పడే కష్టాలు అన్ని ఇన్ని కాదు ఏదిఏమైనాప్పటికీ ఈ సమస్య రాబోవు రోజుల్లో అధికారికంగా పంచాయతీ కార్యదర్శులు పని ఒత్తిడి తగ్గించండి అంటూ రోడ్డు మీదకు వచ్చే పరిస్థితి దగ్గరలోనే ఉంది అని పిస్తుంది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు ఈ సమస్య పై పరిష్కరించే మార్గా న తీసుకెళ్లాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. ప్రజాసేవలో ముఖ్యపాత్ర పోషిస్తున్న పంచాయతీ కార్య దర్శుల కష్టాలు తెలుసుకున్న ఓ పాత్రికేయున్నయ ఈ కథనాన్ని పంచాయతీ కార్యదర్శులకు అంకితం.

## సాగు నీటి కోసం నంద్యాల జిల్లా రైతులతో కలిసి ఆందోళన చేపట్టనున్న టీడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి..



**ఆళ్లగడ్డ ప్రతినిధి :-మార్చి 18పల్లె వెలుగు** ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిధిలోని కేసీ కెనాల్ ఆయకట్టు రైతులకు రేపటి లోగ నీరు అందకపోతే రైతులతో కలిసి ఆందోళన చేపడతామని అధికారులకు అల్టిమేటం జారీ చేసిన భూమా విఖ్యాత్ రెడ్డి.. కేసీ కెనాల్ అధికారులు,రైతులకు నీటి సమస్యను పరిష్కరించేలా చూడాలని, లేకపోతే కెసి కెనాల్ కాల్వ పైన రైతులతో కలిసి ధర్నా చేయాల్సి వస్తుందని హెచ్చరించిన టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి .

## 14 వ వార్డు సరస్వతి నగర్ వార్డు పర్యటన నిర్వహించిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల ప్రతినిధి:- మార్చి 18 పల్లె వెలుగు** నంద్యాల స్థానిక 14 వ వార్డు సరస్వతి నగర్ లో వార్డు పర్యటన నిర్వహించిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ . అనంతరం వార్డు మొత్తం పర్యటించి ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందరరేగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ, గత వైఎస్ఆర్సిపి పాలకుల నిర్లక్ష్యం వల్ల నంద్యాల సర్వ నాశనం అయిందని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా అభివ ృద్ధి పనులు లేకపోవడంతో నంద్యాల అభివ ృద్ధి కుంటుపడిందని ఎక్కడ చూసిన రోడ్ల సమస్య , కాలువల సమస్య , నీటి సమస్య , కరెంటు సమస్యల లాంటివి ఎక్కువగా ఉన్నాయన్నారు . మమ్మల్ని నమ్మి టిడిపి పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించి అధికారాన్ని అప్పజెప్పిన ప్రజలకు కచ్చితంగా వారి సమస్యల పరిష్కరిస్తామని త్వరలోనే రోడ్లు , డ్రైనేజీలు , నీటి సమస్య కచ్చితంగా పరిష్కరిస్తామన్నారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

### ఎస్సీ కాలనీలో మురికి కాలువలు నిర్మించాలి.... సిపిఎం



**నంద్యాల జిల్లా ప్రతినిధి :-మార్చి19పల్లె వెలుగు** ప్రజా చైతన్య యాత్రలో భాగంగా నంద్యాల మండలం కానాల గ్రామంలో .సోమవారం ఉపాధి పనులను వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులతో తో కలిసి పర్యటించడం జరిగింది.ఈ సందరరేగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెన్న బాల వెంకట్ మండల నాయకులు యూసుఫ్ లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలో భాగంగా కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లో ఉపాధి నిధులను తగ్గించడం జరిగిందని వారు ఆరోపించారు, వేసవి కాలంలో ఇస్తున్న సమ్మర్ అలవెన్స్ ను రద్దు చేయడం, గడ్డపార, మంచినీటికి, గంపకిస్తున్న వేతనాలను ఇవ్వకుండా నిలిపివేశారని, పనుల దగ్గర ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడం మూలంగా ఉపాధి కూలీలు వడదెబ్బకు మ ృత్యువాత పడుతున్నారని వారు ఆరోపించారు, పనిచేస్తున్న ఉపాధి కూలీలకు గడ్డపార ,గంప ,సలిక పనిముట్లు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు, పనిచేసిన ఉపాధి కూలీలకు వారం రోజుల్లో వేతనాలు చెల్లించాలని చట్టంలో ఉన్న నెలల తరబడి వేతనాలు చెల్లించకుండా ఉపాధి కూలీలను కడుపులు మారుస్తున్నారని వారు ఆరోపించారు, ఉపాధి పనుల దగ్గర గాయాలైన వారికి ప్రాథమిక చికిత్స కోసం గతంలో మెడికల్ కిట్టు ఇచ్చే వారిని నేడు ఇవ్వకుండా రద్దు చేశారని వారు ఆరోపించారు, వ్యవసాయ రంగంలో పని దినాలు తగ్గిపోయి వలసలు వెళుతున్నారని వలసలు నివారించేందుకు ఉపాధి హామీ చట్టం ద్వారా వంద రోజుల నుండి 200 రోజులకు పని దినాలు పెంచాలని, రోజురోజుకు పెరిగిపోతున్న నిత్యవసర సరుకుల ధరలు, విద్యుత్ ఛార్జీలు, గ్యాస్ ధరలు పెరిగాయని వాటికి అనుగుణంగా ఉపాధి కూలీల వేతనాలను రోజుకు 500 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, ఉపాధి మేటులకు పారితోషికం ఐదు రూపాయలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు, సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12వ తేదీన విజయవాడలో మహాధర్నను జయప్రదం చేసేందుకు ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు, అలాగే కానాల గ్రామంలో ఎస్సీ కాలనీలో సిమెంట్ రోడ్డు వేశారు కానీ సైడ్ కాలువ లేక మురుగునీరు రోడ్డుపైనే ప్రవహిస్తుందని వెంటనే సైడ్ కాలువలు నిర్మించాలని అలాగే వాటర్ ట్యాంకులు శుభ్రం చేయాలని స్కూల్ దగ్గర స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ వద్దు.... దళిత సంఘాల నాయకులు డిమాండ్.



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు మార్చి 18** నేడు సాయంత్రం 5:30 గంటల సమయంలో ప్రొద్దుటూరు పట్టణం పాత బస్టాండ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి పూలమాలలు వేసి ఎస్సీ వర్గీకరణ వద్దు అని నినాదాలు రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం మరియు దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పట్టణంలోని పాత బస్టాండు అంబేద్కర్ విగ్రహం దగ్గర శాంతియుత నిరసన కార్యక్రమం జరిగినది. అనంతరం రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం జాతీయ అధ్యక్షులు రామోజీ ఇమ్మానియేల్ మాట్లాడుతూ ఢిల్లీ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం చేయడం ఎస్సీ దళిత బిడ్డలను విడదీయడం చాలా బాధాకరమని ఆయన వ్యక్తపరి చారు.అంతేకాకుండా ఈ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం బిల్లును ఆమోదించిన దానిని మేము ప్రజా సంఘాలు అందరం కలిసి వ్యతిరేకిస్తున్నాం ఏం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు జాతీయ అధ్యక్షులు రామోజీ ఇమ్మానియేల్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మురళీ ప్రసాద్, రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షులు ఆకుమల్ల ప్రణయ్ కుమార్, రాష్ట్ర సమన్వయకర్త మేకల ఓబులేసు, అరుణ్ కుమార్, సంగటి పుల్లయ్య, సాత్రి లక్ష్మయ్య, చంద్రబాబు, మోహన్, నాగ రాజు, నారాయణ రామారావు, మరియు దళిత ప్రజాసంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి. ఎస్ఐ కేశవ

**కొత్తపల్లి పల్లె వెలుగు** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్ఐ ఎం. కేశవ సూచించారు. మంగళవారం రాత్రి దుద్యాల గ్రామంలో గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలు, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, ఆన్లైన్ గేమ్లు, లోన్స్ మోసాలనుంచి జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎవరైనా ఫోన్లు చేసి మీకు లోన్ మంజూరు అయింది, గేమ్స్ ద్వారా డబ్బులు గెలుచుకున్నారు అని మోసం చేసేందుకు యత్నిస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలన్నారు. అదేవిధంగా 100, 112, 1930 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. అలాగే సైబర్ క్రైమ్పై కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.





## ఎమ్మెల్యే గండ్ర సత్తన్న జర్నలిస్టు శంకర్ కుటుంబాన్ని ఆదుకోవాలి : ముంజల బిక్షపతి గౌడ్

**ములుగు జిల్లా బ్యూరో మార్చి 18 పల్లె వెలుగు**

బుద్ధారం గ్రామానికి చెంది%జ%5 సీనియర్ జర్నలిస్ట్ ములుగు జిల్లా స్టాపర్ శంకర్ ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం ఈరోజు అందివ్వడం జరిగినది హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ అల్లం అప్పయ్య సహకారంతో ఇవ్వడం జరిగినది ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ తెలిపారు మంగళవారం బుద్ధారం గ్రామంలో శంకర్ కుటుంబానికి ముంజల బిక్షపతి గౌడ్ 50 కేజీల బియ్యం సహాయం చేయడం జరిగింది అనంతరం ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ శంకర్ జర్నలిస్టుగా ప్రభుత్వానికి ప్రజలకు రథసారథిగా ప్రజా సమస్యలపై పనిచేసినరని ప్రజల పక్షాన వార్తలు రాసేవారు అని బిక్షపతి అన్నారు నిస్వార్థంగా నీతి నిజాయితీగా జర్నలిస్టుగా పనిచేసినరని ప్రజల పక్షాన పని చేసినారని ముంజల అన్నారు ప్రభుత్వం స్పందించి తొగరి శంకర్ కుటుంబాన్ని ఆదుకోవాలని ముంజరక్షపతి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు బుద్ధారంలో పుట్టిన స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ కూడా నిరుపేద కుటుంబానికి అన్ని విధాల ఆదుకోవాలని ముంజల బిక్షపతి గౌడ్ ఎమ్మెల్యే గారిని కోరారు చాలా బీద కుటుంబం తో శంకరన్నకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని చాలా బీదవారు అని ముంజల అన్నారు గండ్ర సత్యనారాయణ ఎమ్మెల్యే గారి సొంత గ్రామం తప్పకుండా ఆదుకోవాలని ముంజల అన్నారు జర్నలిస్టు శంకర్ మరణం ములుగు జిల్లాకు తీరని లోటని ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు ఈ బీద కుటుంబం గురించి హనుమకొండ



డిఎంహెచ్ఓకు విషయం తెలుపగా వెంటనే స్పందించి 50 కేజీల బియ్యం ఇవ్వడం చాలా గర్వించదగ్గ విషయమని ముంజల అన్నారు హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ అల్లం అప్పయ్య గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన ముంజల బిక్షపతి గౌడ్ ఆయన వెంట ఉన్నవారు ములుగు జిల్లా సాధన సమితి ప్రధాన కార్యదర్శి నూనె శ్రీనివాస్ మొగిలి ఉన్నారు

# విద్యార్థి అభివృద్ధి ఉపాధ్యాయుని విజయానికి సంకేతం:ఎంఈఓ యాదగిరి.








**విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి: హెచ్.ఎం రాజు**

**పాఠశాల అవసరాలను అధికారుల ద ృష్టికి తీసుకెళ్తాం: ఆర్ టి ఎ బోర్డు సభ్యులు రావుల మురళీ.**

**ఘనంగా కేసముద్రం(స్టే) ఉన్నత పాఠశాల వార్షికోత్సవం.**

**10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు.**

కేసముద్రం, మార్చి 18 పల్లె వెలుగు : కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు, పిఎంశ్రీ పథకానికి ఎంపికై సంవత్సరం పూర్తి చేసుకున్నందుకు వార్షికోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రాజు అధ్యక్షతన నిర్వహించారు. వీడ్కోలు సమావేశంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ప్రధానోపాధ్యాయులు బి.రాజు భాగంగా మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులు తమ పిల్లలుగా భావించి వారికి విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నత స్థానంలో నిలపడం కోసం నిరంతరం క ృషి చేస్తున్నారని, దాన్ని విద్యార్థులు సక్రమంగా ఉపయోగించుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం జరిగిన పాఠశాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి కాలేరు యాదగిరి, ప్రాంతీయ రవాణా సంస్థ సభ్యులు రావుల మురళీ, తాళ్ళపూసపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య, పాఠశాలకు, విద్యార్థులకు పలు సందరాల్లో దాతగా వ్యవహరించిన పోలేపాక నాగరాజు లు హాజరయ్యారు. ఎంఈఓ మాట్లాడుతూ కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాల ప్రైమ్ మినిస్టర్స్ స్కూల్ ఫర్ రైసింగ్ ఇండియాకి ఎంపికైన పాఠశాల కాబట్టి పాఠశాలలో వార్షికోత్సవం నిర్వహిస్తున్నామని, ఇది ప్రతి విద్యార్థికి గుర్తించుకునే విషయమన్నారు

. విద్యార్థులు పాఠశాలలో ఉన్న వనరులను సక్రమంగా ఉపయోగించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని, విద్యార్థి అభివ ృద్ధి ఉపాధ్యాయుని విజయానికి సంకేతమన్నారు. పాఠశాలకు కావలసిన మరుగుదొడ్లు, మూత్రశాలల ఏర్పాటును అధికారుల ద ృష్టికి తీసుకెళ్లి తప్పనిసరిగా వాటిని పాఠశాలలో నిర్మించే ఏర్పాట్లు చేస్తామని ప్రాంతీయ రవాణా సంస్థ సభ్యులు రావుల మురళి తెలిపారు. ఈ సందరరేగా విద్యార్థులు రకరకాల సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత దూషణలు కాదు అభివృద్ధిపై వివరణ ఇవ్వండి



ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 18పల్లె వెలుగు మంగళవారం రోజున ఈరోజు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఎండి ఖాజా పాష గారి అధ్యక్షతన పత్రికా మరియు మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గడదాసు. సునీల్ కుమార్ గారు మరియు మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య గారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడినారు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచి ప్రజా క్షేత్రం నుండి పారిపోయి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతంపై ముస కన్నీరు కార్చిన సీతక్క కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆమె కూడా మంత్రి అయినారు కానీ వారు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నో అంశాలపై ప్రశ్నించారు. వాటిని పట్టించుకోని పరిష్కరించాలని ఈ ప్రాంతాన్ని అభివ ృద్ధి చేయాలని లేకుంటే ప్రజా క్షేత్రంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం కష్టం అవుతుందని తేదీ 15.03.2025 నాడు పత్రిక సమావేశం పెట్టి ఈ నియోజకవర్గంలో జరుగుతున్న అవక తవకలపై మా జిల్లా పార్టీ అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మీ నరసింహ రావు పత్రికా సమావేశంలో నిలదీయడం జరిగింది. దానిని జీరి?ంచుకోలేని కాంగ్రెస్ నాయకులు దుమ్మడికాయలు దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టు లక్ష్మణ్ బాబు పై వ్యక్తి గతంగా దూషణలు చేయడం సరికాదని వారు ఖండించినారు. బీఆర్ఎస్ పార్టీ 9/2 సంవత్సరాల అధికార కాలంలో ఎంత అభివ ృద్ధి జరిగింది. ఎన్నో అంశాలపై ఈ ప్రాంతం ఎంత ఎదిగింది అనే దానిమీద వారు చెప్పారు బీఆర్ఎస్ పార్టీ కాలంలో టూరిజం ఎంత డెవలపుమెంట్ అయింది ఎన్ని రోడ్లు వచ్చినయో ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి రోడ్డు సౌకర్యం మరియు మండలాల నుండి మండలాల వరకు డబల్ రోడ్లు ప్రతి గ్రామంలో రోడ్లు నీటి సౌకర్యం 24 గంటల కరెంటు రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించారని14 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనల ప్రజలకు ఒరిగింది ఏమి లేదని వారు విమర్శించారు. కాంగ్రెస్ వాళ్లు నైతిక విలువలు మరిచి వ్యక్తిగత దూషణలు చేస్తే మేము కూడా అంతకంటే రెట్టింపు స్థాయిలో దూషణలు చేస్తామని మీరు భరించలేరని మీరు ఎన్ని నటన కార్యక్రమాలు చేసి ఎన్ని నాటకాలు ఆడి మీరు ఏ స్టేజికి నుంచి ఏ స్టేజ్ కి వచ్చారో తెలంగాణ ప్రజలందరికీ తెలుసునని

**ఇప్పటికైనా మీరు పద్ధతులు మార్చుకోకుంటే**

**ప్రజా అగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు.** ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి,తాడూరి రఘు, పి ఎ సి ఎస్ చైర్మన్ కూనూర్ అశోక్ గౌడ్ ,మాదరి రామయ్య, దన్నపునేని కిరణ్, దొడ్డ క ృష?, కుమ్మరి చంద్రబాబు, ఈసం రామ్మూర్తి,జాడి భోజరావు,సప్పిడి రామ్ నరసయ్య, ఎండి వాలీ బాబా,కావేరి చిన్నిక ృష?,దేవులపల్లి సమ్మయ్య,కాళ్ల రామక ృష?, గ్యారే ఆనందు,మాధరి రాంబాబు,ఆతుకూరి రాంబాబు,బట్టు రమేష్, చాపెల్లి చంద్రమౌళి, వావిలాల ముత్తయ్య,నాగసాగర్, ఎండి ఖలీల్,కొండగుర్ల తిరుపతి,బాసాని శేఖర్, దేపాక శ్రీరాములు, నారా ప్రశాంత్,ఆకునూరి యశ్వంతు,నునావత్ భరత్,వావిలాల కిషోర్, భాష శరత్,కటుకూరి రాకేష్ రాము,రంజిత్,వంశీ,తాళ్ల పెల్లి మోహన్,పాలకుర్తి విజయ్, బట్టు కొమురయ్య, ఉప్పల బాలక ృష?,హరిరాజు,అంతటి సతీష్,సోదారి రమేష్, జూపాక నవీన్,వావిలాల రామ్ నర్సయ్య బూర వెంకన్న తదితరులు పాల్గొనడం జరిగింది

# ఏస్సీ వర్గీకరణను తప్పులతడకగా చేయకండి :తుడుం దెబ్బ



ములుగు జిల్లా బ్యూరో : మార్చి 18 పల్లె వెలుగు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక. తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింత క ృష?ఆదివాసి గోవిందరావుపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎలగందుల మొగిలి మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షా ఉద్యమకారులకు పూలమాల వేసి ఉద్దేశించి ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింత క ృష?ఆదివాసి. మాట్లాడుతూ... షెడ్యూల్ కులాల వర్గీకరణ కు షమీమ్ అక్తర్ కమిషన్ రిపోర్టు లో కొన్ని కులాలకు తప్పుడు గ్రూపులో చేర్చడం మూలంగా షెడ్యూల్ కులాలలోని చిన్న కులాలకు అన్యాయం జరుగు ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సందరరేలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందక ృష? మాదిగ గారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ అనుముల రేవంత్ రెడ్డి గారిని కలిసి వర్గీకరణ క్యాబినెట్ ఆమోద రిపోర్టు కొన్ని కులాలకు గ్రూపులు కేటాయింపు తప్పుడు తడకగా ఉందని వెంటనే సరి చేసి షెడ్యూల్ కులాలలోని 59 కులాలకు వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారం సమాన పంపిణీ చేయాల్సిందిగా క ృష? మాదిగ గారు విజ్ఞప్తి చేసినప్పటికీ విజ్ఞప్తి చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూలు కులాల వర్గీకరణ రిపోర్టును సరిజేయకుండా మళ్లీ అదే రిపోర్టుకు చట్ట బద్ధత కల్పించే కుట్రలను కాంగ్రెస్ పార్టీ చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు అదే క్రమంలో వచ్చే నెలలో జరగబోవు తుడుం దెబ్బ బహిరంగ సభను షెడ్యూల్ తెగలలోని వర్గీకరణకు కమిషన్ ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ నీ డిమాండ్ చేస్తూ బహిరంగ సభను వేలాదిగా ప్రజలు ఈ ప్రాంతంలోని మాదిగలు దళితులు, ఆదివాసీలు, మహజనులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. గోవిందరావుపేట మండల కేంద్రం దీక్ష కు విచ్చేసి మద్దతు ప్రకటించిన ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్ ఎమ్మార్పీఎస్ జాతీయ నేత, దళిత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేషనల్ ఫిలాసఫీ అవార్డు గ్రహీత నెమలి నర్సయ్యమాదిగ, ముస్లిం మైనారిటీ జమాతే గోవిందరావుపేట మండల నాయకులు మహమ్మద్ దాదాభాయ్, మహమ్మద్ షారుఖ్, భారత రాష్ట్ర సమితి గోవిందరావుపేట మండల అధ్యక్షులు లాకావత్ నరసింహ నాయక్, మంగలి హక్కుల పోరాట సమితి ములుగు జిల్లా నాయకులు దేవరకొండ ఏడుకొండలు మహాజన్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఇరుగుపైడి మాదిగ ఎమ్మార్పీఎస్ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రమేష్ మాదిగ మాదిగ కళామండలి గోవిందరావుపేట మండల అధ్యక్షులు జన్ను సాంబయ్య మాదిగ గోవిందరావుపేట గ్రామ భూత్ అధ్యక్షులు కేశపాక కార్తీక్ మాదిగ తాటికాయల యాదగిరిమాదిగ, గుండె కొమురయ్య మాదిగ ఎర్ల నాగరాజ్ మాదిగ, బండ్ల జాన్ మాదిగ బొడ్డు శంకర్ మాదిగ, కొత్తపల్లి నరేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహణ.




కేసముద్రం, మార్చి 18పల్లె వెలుగు కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని దీన్ దయాల్ నగర్ కాలనీ ఎస్ఆర్ స్కూల్ దగ్గర సంపూర? సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించినట్లు సంపూర? సురక్ష కేంద్రం మేనేజర్ బి.రమేష్ తెలిపారు. ఈ క్యాంపులో మొత్తం 148 మందికి అన్ని రకాల రక్త పరీక్షలు, షుగర్, బీపీతో పాటు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంపుకు ముఖ్య అతిధిగా జిల్లా హెచ్ఐవి/ఎయిడ్స్, టీబీ, లేప్రసీ కంట్రోల్ ప్రోగ్రాం ఆఫీసర్ విజయ్ కుమార్ హాజరై మాట్లాడుతూ దాదాపు 148 మందిని ఒపీ చూసామని, గ్రామీణ ప్రాంతాలలో పేదవారి వద్దకే వచ్చి హెల్త్ క్యాంపు పరీక్షలు నిర్వహించటం మూలంగా వారి ఆరోగ్య స్థితి తెలుస్తుందన్నారు. ప్రజలు ఆరోగ్య పరమైన, మానసిక పరమైన కౌన్సిలింగ్, సుఖ లైంగిక సమస్యల పరిష్కారం కోసం సంపూర? సురక్ష కేంద్రమును సంప్రదించాలని కోరారు. సంపూర? సురక్ష కేంద్రం కరపత్రాలను ఈ సందరరేగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.శ్రవణ్, డా.శ్రీకాంత్, ఎఎన్ఎం సుప్రజ, ఆశా వర్కర్ పూలమ్మ, ఎస్ఎస్ కె ఓ ఆర్ డబ్ల్యూ మానస, సర్వోదయ యూత్ ఆర్గనైజషన్ రమాదేవి, సరోజ, చిట్టమ్మ, విజయ, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు. హెల్త్ క్యాంపు నిర్వహించడం పట్ల ప్రజలు హార్షం వ్యక్తం చేశారు.

# ఎయిడ్స్ వ్యాధి పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి




**- సీడీపీవో ప్రేమలత.**

ములుగు జిల్లా బ్యూరో: పల్లె వెలుగు మార్చి 18:

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో నెహ్రూ యువ కేంద్ర వరంగల్ సౌజన్యంతో కస్తూరిబాయి మహిళామండలి ఆధ్వర్యంలో ఏటూరునాగారం డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో యువతకు లైంగిక వ్యాధులపై అవగాహన సమావేశం జరిగింది. మొదటగా అతిధులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డా. బి . రేణుక అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏటూరునాగారం ప్రాజెక్టు %జణూూ% శ్రీమతి %జ్రూ% ప్రేమలత గారు మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజం లో యువత విలువలతో కూడిన జీవితాన్ని పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రేమ, వ్యామోహం మాటున యువత చెడు దారిలో పయనించకుండా నిగ్రహశక్తిని పెంపొందించుకొని జీవితంలో స్థిరపడిన తర్వాతనే వివాహం చేసుకొని జీవిత భాగస్వామితో మాత్రమే ఆనందంగా జీవించాలని, లేకుంటే అపరిచితులతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎయిడ్స్ వ్యాధికి గురయ్యే ప్రమాదం పొంచి ఉందని హితవుపలికారు. భారతదేశ భవిష్యత్తు యువత పైనే ఉందని, యువత శారీరక సుఖాల కోసం పెడత్రోవ పట్టకుండా, లైంగిక విషయాల పట్ల అవగాహన పెంచుకొని, సన్మార్గంలో ప్రయాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం విశిష్ట అతిధిగా విచ్చేసిన నెహ్రూ యువ కేంద్ర వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల గారు మాట్లాడుతూ శారీరకంగా మానసికంగా ద ృఢంగా ఉండి, ఆరోగ్యవంతమైన సమాజం కోసం యువత క ృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దిశ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ గారు రిసోర్స్ పర్సన్ గా శ్రీమతి కె. జ్యోతి హాజరై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా హెచ్ఐవి / ఎయిడ్స్ వ్యాప్తి మార్గాలు, దాని నివారణ కొరకు పాటించాల్సిన జాగ్రత్తలు వివరించారు. అదేవిధంగా హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల పట్ల సమాజం చులకన భావంతో చూడకుండా వారికి ఆత్మీయతను పంచాలని పిలుపునిచ్చారు. మరో రిసోర్స్ పర్సన్ డా. ఆకులపెల్లి మధు గారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న యువతకు వివిధ అంశాల పైన అవగాహన కల్పించారు. వివిధ సంఘాల నుండి విచ్చేసిన బాధ్యులకు, కార్యక్రమంలో పాల్గొన్న యువతకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి కొమరగిరి సామ్రాజ్యం, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రోగ్రాం డా. సిహెచ్ వెంకటయ్య, ఐ టి డి ఏ నుండి స్పోర్ట్స్ ఆఫీసర్ శ్యామలత, అడ్వకేట్ బానోత్ మహేందర్, జిల్లా బాలల పరిరక్షణ విభాగము నుండి, ప్రొటెక్షన్ ఆఫీసర్, ఎన్ .హరిక ృష?, ఓ ఆర్ డబ్ల్యు ) బి. రాజు, ఐ సి టి సి కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, డిగ్రీ కళాశాల అధ్యాపకుల బ ృందం పాల్గోన్నారు . అనంతరం వివిధ యువజన సంఘాల నుండి విచ్చేసిన బాధ్యులకు, కార్యక్రమంలో పాల్గొన్న యువతకు సర్టిఫికెట్లు అందజేశారు.

# భూ రిజిస్ట్రేషన్ పత్రాలు పోయాయని పోలీసులకు ఫిర్యాదు.

కేసముద్రం, మార్చి 18పల్లె వెలుగుభూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న ఒరిజినల్ డాక్యుమెంట్ పోయిందని మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో బాధితుడి తరుపువారు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ మండలం రంగశాయిపేటకు చెందిన పసులేటి మహేష్ స్వంత పనిమీద కేసముద్రం స్టేషన్ కిష్టాపురానికి వచ్చి తిరిగి హైదరాబాద్ వెళ్ళడానికి రైల్వే స్టేషన్ కు వెళుతుండగా తన వద్ద ఉన్న భూమి పత్రాలు మార్గమధ్యలో పోయాయని, ఫరూఖ్ నగర్ సబ్ రిజిస్ట్రార్ పరిధిలో కొన్న భూమిని 2024 మే 4న డాక్యుమెంట్ నం. 6019/2024 తో రిజిస్ట్రేషన్ చేసుకున్న ఒరిజినల్ పత్రాలను ఒక కవర్ లో ఉంచగా అవి మార్గ మధ్యలో పడి పోయాయని తెలిపారు. వాటి గురించి ఎంత వెదికినా, ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం లేక ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.

# కోహ్లీ అసంత ృప్తితో వెనక్కి తగ్గిన బీసీసీఐ!

భారత క్రికెట్ నియంత్రణ బోర్డు (బీసీసీఐ) ఆస్ట్రేలియా పర్యటనలో టెస్ట్ సిరీస్ ఓటమి తర్వాత ప్రవేశపెట్టిన 'ఫ్యామిలీ రూల్ ' పై పునరాలోచన చేసే అవకాశం ఉంది. ఆటగాళ్ళు విదేశీ పర్యటనలలో ఎక్కువ కాలం తమ కుటుంబ సభ్యులతో ఉండాలనుకుంటే అనుమతి కోసం దరఖాస్తు చేసుకునేలా రూల్స్ ను సవరించనున్నట్టు తెలుస్తోంది. విదేశీ పర్యటనలలో కుటుంబ సభ్యులు ఆటగాళ్లతో గడపడానికి బీసీసీఐ ఇటీవల 10 సూత్రాల మార్గదర్శకాన్ని విధించింది, ఇది కుటుంబ సభ్యులు ఆటగాళ్లతో గడపడానికి నిర్దేశించిన సమయాన్ని పరిమితం చేసింది. 45 రోజుల కంటే తక్కువ నిడివి ఉండే టూర్లలో అయితే కుటుంబ సభ్యులకు వారం రోజులే అనుమతి ఉంటుంది. 45 రోజుల కంటే ఎక్కువ నిడివి ఉండే టూర్లలో 14 రోజుల వరకే కుటుంబ సభ్యులకు అనుమతి ఉంటుంది.

# విద్యార్థులు చదువుకోవడానికి భయపడనవసరం లేదు.


**ఇష్టంతో కష్టపడి చదవాలి.**

**ప్రతి ఒక్కరికి విద్యార్థి దశ కీలకం.**

**మంచి ఫలితాలు సాధించాలి.**

**విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి.**

**కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా అమలు చేయాలి.**



**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ములుగు జిల్లా బ్యూరో : మార్చి 18 పల్లె వెలుగు

విద్యార్థిని విద్యార్థులు చదువుకోవడానికి భయపడవద్దని, ఇష్టంతో కష్టపడి చదవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం ఏటూరు నాగారం మండలం ఆకుల వారి ఘనపురం లోని ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గ ృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థులకు అందిస్తున్న భోజనశాల, వంటగదిని, సరుకుల స్టోరేజీ గదిని తనిఖీ చేశారు. సరుకులను వాటి బ్రాండ్ ను, నాణ్యతను, గడువు తేదీని పరిశీలించారు. వంట గదిలో శుభ్రత పాటించాలని, పరిశుభ్రత, నాణ్యతతో భోజనం తయారు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. నిర్దేశించిన కంపెనీలకు చెందిన స్టాక్ ను మాత్రమే వినియోగించాలని తెలిపారు. భోజనం రుచి, నాణ్యతను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఏ సమయానికి ఏయే ఆహారం ఇస్తున్నారని విద్యార్థులను అడిగారు. కామన్ డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు అన్ని రకాల పోషకాహారంతో కూడిన ఆహారాన్ని అందజేస్తున్నారని తెలిపారు. వివిధ రకాల విటమిన్ల, ప్రోటీన్లతో



కూడిన ఈ ఆహారాన్ని కచ్చితంగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి సుఖ జీవితం పొందాలంటే విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, ప్రతిరోజు నాలుగైదు గంటలు చదువుపై శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రతి విద్యార్థి సమయాన్ని వ ృధా చేయకుండా విద్యను అభ్యసించాలని, తెలియని విషయాలను ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకోవాలని అన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించడానికి నూతన విద్యా బోధన విద్యార్థులకు బోధించాలని ఉపాధ్యాయులకు తెలిపారు.

చదువులో రాణిస్తామో రాణించమనే భయాన్ని తొలగించుకొని, ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులు కన్న కలలను విద్యలో రాణించి నిజం చేయాలని అన్నారు

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com